


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 272 | ఆదివారం 11 - 10 -2026 | పేజీలు : 12 | వెల-3




# ఢిల్లీలో హై టెన్షన్..

## మమతా, కేజ్రీవాల్ సహా పలువురు మాజీ సీఎంల అరెస్ట్



- ఢిల్లీలో నిరసనల ఉద్రిక్తత.. మమతా, కేజ్రీవాల్ అరెస్ట్
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ విపక్షాల డిమాండ్
- అనుమతి లేదంటూ నేతలను అదుపులోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు
- కేరళ మాజీ సీఎం పినరయి విజయన్‌తో పాటు పలువురు ఎంపీల నిర్బంధం

2లో

రాజధాని ఢిల్లీలో నేడు తీవ్ర ఉద్రిక్తతచోటుచేసుకుంది. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసనల్లో పాల్గొన్న పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు, కేరళ మాజీ సీఎం పినరయివిజయన్‌సహా పలువురువిపక్ష నేతలను కూడా నిర్బంధించి డిటెన్షన్ సెంటర్‌కు తరలించారు. ఎన్నికల కమిషన్, ఎన్నికల ప్రక్రియలకు సంబంధించిన ఆరోపణలపై విపక్షాలు తలపెట్టిన ఆందోళనల్లో పాల్గొనేందుకు మమతా బెనర్జీ

## ‘ప్రభుత్వానికి భయం పట్టుకుంది’..



2లో

# బీసీ రిజర్వేషన్లు ఖరారు

## మళ్లీ తెరపైకి మిశ్రా కమిషన్ నివేదిక



### రాష్ట్రంలో 50.42 శాతం బీసీలు..

### జనాభా గణాంకాలపై సమీక్ష

2లో

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై దృష్టి సారించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన శనివారం సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై కీలక చర్చ జరిగింది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో రిజర్వేషన్ల అంశాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై మంత్రివర్గం సమీక్షించింది. ఈ క్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని కమిషన్ నివేదిక కూడా చర్చకు

## విజయవాడలో టెన్షన్..

### షర్మిలను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు



- ‘చలో రాజ్‌భవన్’ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకే ఈ చర్యలు
- సీఈసీ రాజీనామా కోరుతూ ఇండియా కూటమి నిరసన
- కార్యక్రమానికి అనుమతి లేదని స్పష్టం చేసిన పోలీసులు

# హైదరాబాద్ హైస్పీడ్ రైల్..

## భూసేకరణపై కేంద్రం కీలక ప్రకటన



- భూసేకరణకు రాష్ట్రాలకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని వెల్లడి
- ప్రస్తుతం జరుగుతున్న భూసేకరణ చట్టవిరుద్ధమని స్పష్టీకరణ
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి భేటీ అనంతరం ప్రకటన
- ప్రస్తుతం కేవలం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని వెల్లడి

2లో

# అఖిలేశ్ రెడీనా?

## అయోధ్య నుంచి పోటీకి యోగి బహిరంగ సవాల్!





- అయోధ్య నుంచి పోటీకి సిద్ధమన్న యోగి
- అఖిలేశ్‌తో నేరుగా పోటీకి సవాల్
- సమాజ్‌వాదీ పార్టీపై యోగి తీవ్ర విమర్శలు
- రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై అభ్యంతరం
- ఎన్డీయేకు 80 శాతం సీట్లు వస్తాయని ధీమా

2లో

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అయోధ్య నుంచి పోటీ చేయాలన్న సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సవాల్‌ను ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వీకరించారు. అయితే ఒక షరతు విధించారు. అఖిలేశ్ కూడా అయోధ్య నుంచి బరిలోకి దిగాలని ప్రతి సవాల్ విసిరారు.

## ‘ఓట్ల దొంగతనం’పై రాష్ట్రపతి ఆధారం అడిగారా?..

### రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఫైర్!



- రాష్ట్రపతితో భేటీపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ఎన్డీఏ ఆగ్రహం
- రాష్ట్రపతితో సంభాషణను బయటపెట్టడంపై బీజేపీ తీవ్ర అభ్యంతరం
- సాక్ష్యాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారని విపక్షాలపై విమర్శలు
- సర్ ప్రక్రియపై ‘ఇండియా’ కూటమి ఆందోళన

2లో

## వేలంలో ప్రధాని మోదీ జ్ఞాపికలు..

### జాబితాలో ఏపీకి చెందిన 18 బహుమతులు

ప్రధాని నరేంద్ర మోదీ వివిధ పర్యటనల సందర్భంగా అందుకున్న బహుమతులు, జ్ఞాపికలను కేంద్ర ప్రభుత్వం మరోసారి వేలానికి ఉంచింది. ఈసారి వేలంలో ఏపీకి చెందిన 18 ప్రత్యేక బహుమతులు కూడా



# నవంబర్ 19 నుంచి ‘ఇందిరమ్మ బీమా’ ప్రారంభం!

### - రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి రూ.5 లక్షల బీమా.. - ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పథకం అమలు.

తెలంగాణలోని పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ‘ఇందిరమ్మ బీమా’ పథకాన్ని అమలు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. నవంబర్ 19న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించనున్నట్లు తెలిపారు.

ఖమ్మంలో నిర్వహించిన ఖమ్మంనల్లగొండవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధత కార్యక్రమంలో పాల్గొన్న భట్టి విక్రమార్క ఈ మేరకు వివరించారు. ఇందిరమ్మ బీమా అమలులో కులం, మతం, ఆదాయం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోబోమని, తెలంగాణలో పుట్టడమే అర్హత అని ఆయన పేర్కొన్నట్లు తెలిపారు.రాష్ట్రంలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని భట్టి విక్రమార్క వివరించారు. పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ఇందిరమ్మ బీమా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

మరోవైపు, రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## పూల బతుకమ్మల సందడి.. వేడుకల్లో సినీ నటి అవంతిక ప్రత్యేక ఆకర్షణ

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ ఉత్సవాలు మణికొండలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రకృతిని, పూలను ఆరాధించే ఈ అందమైన వేడుకలో మహిళలు, యువతులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చారు.

మొదటి రోజు వేడుకల్లో భాగంగా శనివారం సాయంత్రం స్థానిక పంచవటి కాలనీ పార్కులో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో తరలివచ్చిన మహిళలు, యువతులు, చిన్నారులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, వేడుకకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. పాటలు, సందడి, పూల పరిమళాల మధ్య పార్కు అంతా పండుగ కళతో కళకళలాడింది.

ఈ వేడుకకు ప్రముఖ సినీ నటి అవంతిక హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె పాల్గొనడంతో ఉత్సవాలకు మరింత సందడి చేకూరింది.

## ‘ఓట్ల దొంగతనం’పై రాష్ట్రపతి ఆధారం అడిగారా?..

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ‘జాతీయ ప్రజాస్వామ్య కూటమి‘ (ఎన్డీఏ) తీవ్రంగా స్పందించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో జరిగిన భేటీ వివరాలను రాహుల్ గాంధీ వెల్లడించిన తీరుపై ఎన్డీఏ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ చేసిన వ్యాఖ్యల వాస్తవికతను వారు ప్రశ్నించారు. శుక్రవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నేతృత్వంలోని ‘ఇండియా‘ కూటమి ప్రతినిధి బృందం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అయిన విషయం తెలిసిందే. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ నియామకంలో అవకతవకలు జరిగాయని, భారత ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ వారు రాష్ట్రపతికి ఒక వినతిపత్రం సమర్పించారు. భేటీ అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ‘ఓట్ల దొంగతనం‘ (ఓట్ చోరీ) ఆరోపణలకు సంబంధించి ఆధారాలు సమర్పించాలని రాష్ట్రపతి తమను కోరినట్లు తెలిపారు. ఈ వ్యాఖ్యలపై ఎన్డీఏ మండిపడింది.బీజేపీ ఎంపీ రాజీవ్ ప్రతాప్ రూడీ మాట్లాడుతూ, దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తితో జరిగిన సంభాషణ వివరాలను బహిరంగంగా వెల్లడించడం ఎంతవరకు సబబు? అని ప్రశ్నించారు. “రాష్ట్రపతితో ఏం చర్చించారో బయటపెట్టడం రాజ్యాంగ పదవి గౌరవానికి సంబంధించిన ఆందోళనలను రేకెత్తిస్తుంది. రాహుల్ గాంధీ చెబుతున్నవి అబద్ధం కూడా కావచ్చు. ప్రతిపక్ష నేతగా రాష్ట్రపతిని కలిసే హక్కు ఆయనకు ఉంది, కానీ ఆమె ఏం చెప్పారో వ్యాఖ్యానించే హక్కు లేదు“ అని రూడీ అన్నారు.బిహార్ బీజేపీ అధ్యక్షుడు సంజయ్ సరౌగి కూడా విపక్షాల ఆరోపణలను తప్పుబట్టారు. “రాష్ట్రపతిని కలవడం రాజ్యాంగ హక్కే, కానీ మీరు ఏమైనా సాక్ష్యాలు సమర్పించారా? ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణ (ూ×=) ప్రక్రియపై ఎలాంటి ఆధారాలు చూపలేదు. ఈ ప్రక్రియకు 150 రోజులు పడుతుంది. అభ్యంతరాల కోసం నెల రోజుల సమయం ఇస్తారు. దేశవ్యాప్తంగా 20 లక్షల పేర్లను తొలగించారు“ అని ఆయన ప్రక్రియను వివరించారు.జేడీయూ జాతీయ అధికార ప్రతినిధి రాజీవ్ రంజన్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో అభిప్రాయాలు చెప్పే స్వేచ్ఛ ప్రతి పార్టీకి ఉంటుందని, అయితే విపక్షాలు తమ రాజకీయ వైఖరి, ప్రజలతో ఉన్న సంబంధంపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఈ ప్రతినిధి బృందంలో తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ, జమ్మూకశ్మీర్ మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా, ఎన్సీపీ-ఎస్పీ ఎంపీ సుప్రియా సూలే, సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ, ఆర్జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల కమిషన్, ఎన్నికల జాబితాల సవరణ, ఎన్నికల ప్రక్రియలో అవకతవకలపై విపక్షాలు కొన్ని రోజులుగా నిరసన తెలుపుతున్న నేపథ్యంలో ఈ భేటీ జరిగింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## అఖిలేశ్ రెడీనా?

ఇద్దరి మధ్య నేరుగా పోటీ జరగాలని అన్నారు. శనివారం బలరాంపూర్‌లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న యోగి ఈ వ్యాఖ్యలు చేశారు. అఖిలేశ్ యాదవ్‌పై యోగి తీవ్ర విమర్శలు చేశారు. సమాజ్‌వాదీ పార్టీకి కుటుంబం గురించి తప్ప మరో ఆలోచన లేదని ఎద్దేవా చేశారు. ఇటీవల ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ ఇద్దరు అభ్యర్థులను బరిలోకి దింపిందని చెప్పారు. వారిలో అఖిలేశ్ బాబాయి రామ్ గోపాల్ యాదవ్ ఒకరని, మరో సీటును పారిశ్రామికవేత్త ధన్‌రాజ్ పరిమల్ నత్వానీకి కేటాయించారని విమర్శించారు. వెనుకబడిన వర్గాలు, దళితులు, బ్రాహ్మణులు సహా ఇతర వర్గాలకు అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు.సమాజ్‌వాదీ పార్టీ చెప్పే ‘పీడీఏ’కు కుటుంబ అభివృద్ధి సంస్థ, రాష్ట్రాన్ని ముంచే కూటమి అని కొత్త అర్థాలు చెబుతూ యోగి విమర్శలు గుప్పించారు. గతంలో సమాజ్‌వాదీ పార్టీ పాలనలో యువతకు ఉద్యోగాలు రాలేదని, రైతులు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు.అయోధ్యలో గతంలో రోజుకు మూడు, నాలుగు గంటలే విద్యుత్ సరఫరా ఉండేదని, పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉండేవని యోగి అన్నారు. ఇప్పుడు ఆ నగరం రామరాజ్యానికి ఉదాహరణగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 80 శాతం సీట్లు ఎన్డీయే గెలుస్తుందని యోగి ధీమా వ్యక్తం చేశారు. మిగిలిన సీట్లు ఇతర పార్టీలకు వెళ్లినా బలరాంపూర్ అభివృద్ధి ఆగదని చెప్పారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై జరుగుతున్న నిరసనలను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు హద్దులు దాటి వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.

## హైదరాబాద్ హైస్పీడ్ రైల్.. భూసేకరణపై కేంద్రం కీలక ప్రకటన

హైదరాబాద్ కేంద్రంగా నిర్మించ తలపెట్టిన మూడు హైస్పీడ్ రైల్ కారిడార్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి ప్రస్తుతం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని, భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి ప్రతిపాదనలు పంపలేదని స్పష్టం చేసింది. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో ఎవరైనా భూసేకరణకు పాల్పడితే అది చట్టవిరుద్ధం అవుతుందని స్పష్టం చేసింది.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి శనివారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-పుణె హైస్పీడ్ రైల్ కారిడార్ల పురోగతిపై చర్చించారు. సమావేశం అనంతరం ఈ వివరాలను కిషన్ రెడ్డి ‘ఎక్స్‘ (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు.“రైల్వే మంత్రి స్పష్టం చేసిన దాని ప్రకారం.. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి భూసేకరణ అభ్యర్థనలు పంపలేదు. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో జరుగుతున్న ఏ భూసేకరణ అయినా చట్టవిరుద్ధం“ అని కిషన్ రెడ్డి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రాజెక్టుల అలైన్‌మెంట్ ఖరారైన తర్వాతే ఆ వివరాలను రాష్ట్ర ప్రభుత్వాలతో, రైతులతో పంచుకోవడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో రైల్ కారిడార్లతో పాటు ఇతర ప్రాజెక్టుల కోసం భూసేకరణ ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో కేంద్రం చేసిన ఈ ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ భూసేకరణ ప్రయత్నాలను కొందరు రైతులు వ్యతిరేకిస్తున్న తరుణంలో ఈ స్పష్టత రావడం గమనార్హం.మరోవైపు కిషన్ రెడ్డితో జరిగిన సమావేశంపై దక్షిణ మధ్య రైల్వే కూడా స్పందించింది. హైదరాబాద్‌ను మూడు ప్రధాన నగరాలతో అనుసంధానించే హైస్పీడ్ రైల్ కనెక్టివిటీకి సంబంధించిన ప్రతిపాదిత అలైన్‌మెంట్‌పై ఇరువురు మంత్రుల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరిగాయని సోషల్ మీడియాలో పేర్కొంది. ఇదిలా ఉండగా, భారతీయ రైల్వేలు 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను జూలై వరకు బడ్జెట్ కేటాయింపుల్లో రూ. 1.14 లక్షల కోట్లకు పైగా మూలధన వ్యయం చేసినట్లు ప్రభుత్వం గతంలో వెల్లడించింది. అలాగే, దేశీయ పరిజ్ఞానంతో రూపొందించిన ‘కవచ్‘ ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ (ఏటీపీ) వ్యవస్థను 2,633 రూట్ కిలోమీటర్ల మేర ఏర్పాటు చేసినట్లు రైల్వే మంత్రి లోక్‌సభలో తెలిపారు.

## సౌదీపై మరోసారి దాడి.. రియాద్ ఎయిర్‌పోర్ట్ మూసివేత

సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లోని కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై మరోసారి దాడి జరిగింది. శనివారం జరిగిన ఈ దాడితో అధికారులు ఎయిర్‌పోర్ట్‌ను ఖాళీ చేయించి, విమాన రాకపోకలను నిలిపివేశారు. రెండు రోజుల క్రితం జరిగిన దాడిలో పైలట్‌తో సహా ముగ్గురు సౌదీ పౌరులు మరణించిన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. విమానాశ్రయానికి విమానాల రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయని ఇద్దరు ప్రాంతీయ అధికారులు మీడియాకు తెలిపారు. రాజధానిలో కనీసం రెండు భారీ పేలుళ్లు వినిపించాయని రియాద్ నివాసి అహ్మద్ సయ్యద్ ఏపీ వార్తా సంస్థకు చెప్పారు. ప్రయాణికులు తమ విమాన సర్వీసుల సమాచారం కోసం ఎయిర్‌లైన్స్‌ను సంప్రదించాలని విమానాశ్రయ అధికారులు సూచించారు. పొరుగున ఉన్న యెమెన్‌లో ఇరాన్ మద్దతున్న హౌతీ తిరుగుబాటుదారులపై సౌదీ నేతృత్వంలోని సంకీర్ణం భారీ సైనిక చర్య ప్రారంభించినప్పటి నుంచి ఈ విమానాశ్రయంపై పలుమార్లు దాడులు జరిగాయి. బుధవారం జరిగిన దాడికి తామే బాధ్యులమని హౌతీలు ప్రకటించారు. ఆ దాడిలో ఒక సూడాన్ జాతీయుడు మరణించాడు. అయితే శనివారం నాటి దాడిపై హౌతీల నుంచి తక్షణ ప్రకటన ఏదీ రాలేదు. యెమెన్‌లో సౌదీ మద్దతున్న ప్రభుత్వ బలగాలకు, హౌతీలకు మధ్య పోరాటం తీవ్రమైంది. ఎర్ర సముద్రం వెంట హౌతీలు పట్టు సాధించడంతో, కీలకమైన నౌకాయాన మార్గాలపై నిఘా పెంచారు. రియాద్ ఎయిర్‌పోర్ట్‌పై దాడుల గురించి శుక్రవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, “ఇది మంచిది కాదు. నేను సంతోషంగా లేను“ అని వ్యాఖ్యానించారు.

## వేలంలో ప్రధాని మోదీ జ్ఞాపికలు..

ఉండటం విశేషం. ఈ వేలం ద్వారా సమీకరించిన నిధులను గంగానది ప్రక్షాళన కోసం చేపట్టిన ప్రతిష్ఠాత్మక ‘నమామి గంగే‘ కార్యక్రమానికి విరాళంగా ఇవ్వనున్నారు. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఈ ఈ-వేలం ప్రక్రియను నిర్వహిస్తోంది. ప్రధాని మోదీ తన ఏపీ పర్యటనల సమయంలో పలువురు ప్రముఖులు, సంస్థల నుంచి ఎన్నో కానుకలు స్వీకరించారు. వాటిలో 18 బహుమతులను ప్రస్తుతం వేలంలో ఉంచారు. వీటిలో ప్రధాని ఫొటోతో రూపొందించిన ప్రత్యేకమైన కలంకారీ వస్త్రం, శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రం అందించిన జ్ఞాపిక, గ్రామీణ జీవనశైలిని ప్రతిబింబించే కళాఖండం, తెలుగు సంస్కృతికి ప్రతీకగా నిలిచే కొండపల్లి ఎద్దులబండి బొమ్మ వంటివి ఉన్నాయి. ఈ బహుమతులను దక్కించుకోవాలనుకునే వారు ఆన్‌లైన్‌లో బిడ్లు దాఖలు చేయవచ్చు.ఇది పీఎం మెమెంటోస్ 8వ విడత వేలం కాగా, ప్రజల నుంచి వస్తున్న స్పందన దృష్ట్యా గడువును అక్టోబరు 31 వరకు పొడిగించారు. ఈ వేలంలో దేశవిదేశాల నుంచి అందిన సుమారు 30 రకాల జ్ఞాపికలు ఉన్నాయి. వీటిలో కొన్నింటికి భారీ ధర పలుకుతోంది. తెలంగాణకు చెందిన కాకతీయ కళాతోరణం వెండి నమూనా ప్రాథమిక ధరను రూ.10 లక్షలుగా నిర్ణయించారు. అలాగే, జగన్నాథ పరివార రథం ప్రతిమ బేస్ ప్రైస్ రూ.21 లక్షలు కాగా, కర్ణాటకకు చెందిన శ్రీరాముడి వెండి విగ్రహానికి రూ.13.50 లక్షల ప్రాథమిక ధర ఉంది. వీటితో పాటు వివిధ ఆలయాలు, చారిత్రక ప్రదేశాల నమూనాలు, సంప్రదాయ చేతివృత్తుల కళారూపాలు, చిత్రాలు, పెయింటింగులు, విగ్రహాలు, శాలువాలు వంటి ఎన్నో అమూల్యమైన వస్తువులు ఈ వేలంలో అందుబాటులో ఉన్నాయి.  ఆసక్తి ఉన్నవారు ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ జూఎవవఎవత్‌శీం.స్ర్తశీజ.ఱఅ ద్వారా తమకు నచ్చిన వస్తువుపై బిడ్ వేసి దక్కించుకోవచ్చని సాంస్కృతిక శాఖ అధికారులు తెలిపారు.

## సుప్రీంకోర్టు సీరియస్‌గా ఉంటేనే!

ఏది నిజం? ఏది అబద్ధం! అని ఎవరు చెప్పాలి? ఎవరి మాటలు నమ్మాలి? ఇంత పెద్ద దేశంలో ఏది సత్యమో? ఏది అసత్యమో? చెప్పగలిగే వ్యవస్థే లేదా? ప్రజలలో విశ్వాసం నింపగలిగే వ్యవస్థ ఒక్కటి కూడా మిగలలేదా? ప్రభుత్వాలకు భయపడుతూనో లేక ప్రభుత్వాలను తిట్టుకుంటూనో బతికేయాలా? ఓటర్ల జాబితా నిశిత పరిశీలన పేరిట ఓట్ల చోరీ జరుగుతోందన్న ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం ఉందా? ఈ అంశంపై ప్రభుత్వంగానీ, ఎన్నికల కమిషన్‌గానీ ఎందుకు నోరు మెదపడం లేదు? ఆందోళనలతో దేశ రాజధాని అట్టుడుకుతున్నప్పటికీ న్యాయ వ్యవస్థ సైతం ఎందుకు మౌనంగా ఉంటోంది? ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాథమిక హక్కు అయిన ఓటును చోరీ చేస్తున్నారని ఆరోపిస్తున్నప్పుడు అందులో నిజం ఉందో లేదో చెప్పాల్సిన బాధ్యత సంబంధిత వ్యవస్థలకు లేదా? దేశ ప్రజలను వేధిస్తున్న ప్రశ్నలు ఇవి! ఎస్ఐఆర్ విషయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు వివాదం ఎందుకు ఏర్పడింది? అన్న ప్రశ్నకు కూడా సమాధానం లభించడం లేదు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో అటు ప్రతిపక్ష పార్టీలు, ఇటు కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ఎన్నికల కమిషన్ బెల్లం కొట్టిన రాయిలా ఉండిపోవడం ఏమిటి? తాము ఆదేశాలు ఇవ్వకపోయినా ఫాం6లో మార్పులు చేశారని స్వయంగా సుప్రీంకోర్టు చెబుతున్నప్పటికీ... ఆ విషయమై దేశ ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌కు లేదా? దేశంలో ఓట్ చోరీ జరుగుతోందని ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ చాలా కాలంగా ఆరోపిస్తున్నారు. అయితే, ఎస్ఐఆర్ విషయంలో ఎన్నికల కమిషనర్ల మధ్య తీవ్ర విభేదాలు చోటుచేసుకున్నాయని ఒక ఆంగ్ల పత్రిక వార్త ప్రచురించే వరకు ఓటు చోరీ అంశాన్ని ప్రజలు సీరియస్‌గా తీసుకోలేదు. ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వాలు ఏర్పడుతూనే ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ ఎన్నిక సందర్భంగా ఈ ప్రక్రియపై చర్చ తీవ్రంగా వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సుప్రీంకోర్టును ఆశ్రయించి స్వయంగా కోర్టులో వాదించారు. అయితే ఓటర్లను అక్రమంగా తొలగిస్తున్నారన్న ఆధారాలు ఉంటే మళ్లీ తమను ఆశ్రయించవచ్చునని పేర్కొంటూ సుప్రీంకోర్టు ఆ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లో తొలగించిన ఓటర్లను ఎన్నికల తర్వాత మళ్లీ జోడించినట్టుగా వార్తలు వచ్చాయి. దీంతో ప్రతిపక్షాల ఆరోపణలకు బలం చేకూరినట్టయింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. ప్రతిపక్షాలతో కాక్రోచ్ జనతా పార్టీ కూడా స్వరం కలిపింది. ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా జ్ఞానేశ్ కుమార్ అనే ఒక్క వ్యక్తి అనుకుంటే 13 కోట్ల మంది ఓటర్లను జాబితాల నుంచి తొలగించగలరా? ఇంత పెద్ద దేశంలో, ఎన్నికల కమిషన్ అజమాయిషీలో లక్షలాది మంది ఉద్యోగులు పనిచేస్తారు. జ్ఞానేశ్ కుమార్ కోరుకున్నంత మాత్రాన వాళ్లందరూ తప్పుడు పనులు చేయడానికి సిద్ధపడతారా? సందట్లో సడేమియా అన్నట్టుగా 2024లో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో కూడా ఫలితాలు తారుమారు అయ్యాయని కొందరు ఆరోపించడం మొదలెట్టారు. ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ఎన్నికల ఫలితాలు ఉంటే ప్రజల్లో అశాంతి ఏర్పడదా? ‘దున్నపోతు ఈనింది అంటే దూడను కట్టేయమను’ అన్న చందంగా కొంత మంది స్వరం కలిపారు. ఆంధ్రప్రదేశ్ విషయమే తీసుకుందాం! ఆ రాష్ట్రంలో కూడా ఎన్నికల విధుల్లో లక్షలాది మంది ఉద్యోగులు పాల్గొన్నారు. వారిలో తెలుగుదేశం పార్టీ అభిమానులతో పాటు వైసీపీ అభిమానులు కూడా ఉంటారు కదా? ఉన్న ఓట్ల సంఖ్య కంటే అధికంగా ఓట్లు పోలైనట్టుగా రికార్డులు సృష్టించినా, ఈవీఎంలలో మార్పులు చేసినా వైసీపీ అభిమానులు ఊరుకుంటారా? ఎన్నికల సందర్భంగా రిగ్గింగ్ చేయడం, దొంగ ఓట్లు వేయడం మనకు తెలిసిందే. ఇప్పుడు సరికొత్త అంశాలు తెర మీదకు వస్తున్నాయి. పోలింగ్ కేంద్రాలలో మొత్తం ఓట్లు ఎన్ని? పోలైన ఓట్లు ఎన్ని? అన్నది సరిచూసుకొని ప్రిసైడింగ్ అధికారి సంతకం చేస్తారు. బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరిగినప్పుడు ఓట్ల రిగ్గింగ్ జరిగిన సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఈవీఎంల వాడకం మొదలయ్యాక రిగ్గింగ్ ఆరోపణలు తెరమరుగయ్యాయి. అయితే ఓడిన పార్టీలు ఫలితాలు వెలువడిన తర్వాత ఈవీఎంల గోల్‌మాల్ జరిగిందని కొద్ది రోజులు ఆరోపించి, ఆనక మౌనంగా ఉండిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎన్నికలు జరిగి రెండున్నరేళ్లు పూర్తవుతున్న వేళ ప్రజా తీర్పును తారుమారు చేశారన్న వాదనలు మొదలయ్యాయి. వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి సహా ఆయనకు మద్దతు ఇస్తున్న వారందరూ ఈ వాదనలను నమ్ముతున్నారు. జగన్‌రెడ్డి పాలనను ప్రజలు తిరస్కరించారన్న వాస్తవాన్ని అంగీకరించలేకపోతున్నారు. బటన్లు నొక్కడం ద్వారా జగన్‌రెడ్డి అద్భుతమైన పాలన అందించారని ఇలాంటి వారంతా బలంగా నమ్ముతున్నారు. ఈ క్రమంలో గత ఎన్నికల్లో జగన్‌రెడ్డి ఓడిపోలేదనేదాకా ప్రచారం చేస్తున్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి రాజకీయ పార్టీలు ఏవేవో చెబుతుంటాయి. నిజానికి వారు కూడా తమ వాదనలను సీరియస్‌గా తీసుకోరు. అయితే మేధావులు, తటస్థ వాదులమని చెప్పుకొనేవారు కూడా ఈవీఎంల గోల్‌మాల్ జరిగిందని మాట్లాడటం ఆశ్చర్యంగా ఉంది. 2019 ఎన్నికల తర్వాత ఓటమి నెపాన్ని ఈవీఎంలపై వేయడానికి చంద్రబాబు ప్రయత్నించినప్పుడు ఎగతాళి చేసినవాళ్లు కూడా ఇప్పుడు ఈవీఎంలను నిందించే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉంది. ‘ఎన్నికల్లో మేమే గెలిచాం లేదా ఫలానా వాళ్లు గెలిచారు. గెలిచినవాళ్లే పరాజితులు’ అని చెప్పుకోవడం వల్ల ఆత్మానందం లభిస్తే లభించవచ్చునుగానీ సామాన్య ప్రజలకు వ్యవస్థల పట్ల నమ్మకం పోతుందన్న వాస్తవాన్ని మేధావులుగా చలామణి అవుతున్న వాళ్లు ఆలోచించాలి కదా! జాతీయ స్థాయిలో ఓట్ చోరీ జరుగుతోందన్న ఆరోపణల విషయానికి వద్దాం! ఇందులో ఎంత నిజం ఉంది? ఎన్నికల కమిషనే ఈ అక్రమానికి పాల్పడుతోందా? లేక రాజకీయ పార్టీలు ఆ పని చేస్తున్నాయా? అన్నది తేలాల్సి ఉంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ పని చేయిస్తున్నారన్నది ప్రతిపక్షాల తాజా ఆరోపణ. ఓట్ల చోరీ ద్వారా భారతీయ జనతా పార్టీ వరుస విజయాలు సాధిస్తోందన్న ఆరోపణలే నిజమైతే 2024లో బీజేపీ సొంతంగా మెజారిటీ సీట్లు సాధించలేకపోవడం ఏమిటి? ఎన్నికల ప్రచారం సందర్భంగా చెప్పుకున్నట్టుగా సొంతంగా 400 సీట్లు గెలవడానికి ఎవరు అడ్డొస్తారు? ఇలాంటి సందేహాల నడుమ ప్రతిపక్షాల ఆరోపణల్లో పస లేదేమోనన్న సందేహం కలుగుతోంది. అయితే, ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా అక్రమ వలసదారులు, డూప్లికేట్ ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తారు. మన దేశంలో పలువురికి ఒకచోటికంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు ఉంటోంది. హైదరాబాద్ విషయమే తీసుకుందాం! తెలంగాణలోని పలు జిల్లాలకు చెందిన వారితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు కూడా హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వారిలో అత్యధికులకు తమ స్వస్థలాలతో పాటు హైదరాబాద్‌లో కూడా ఓటు హక్కు ఉంటోంది. ఎస్ఐఆర్ వల్ల ఇలాంటి వారి ఓట్లు తొలగిపోతాయి. జరగాల్సింది ఇదే! అయితే రాజకీయ పార్టీల కుయుక్తుల వల్ల ఓట్ల తొలగింపు జరుగుతున్నట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక వర్గం వారి ఓట్ల తొలగింపుపై భారతీయ జనతా పార్టీ దృష్టి పెట్టిందని ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ పాత్ర ఏమిటి? అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఒక్కరే దేశవ్యాప్తంగా ఓట్లు తొలగించలేరు కదా? లక్షలాది మంది బీఎల్‌ఓలు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొంటున్నప్పుడు వారిలో అన్ని వర్గాల వారూ ఉంటారు. వాళ్లందరూ బీజేపీకి అనుకూలంగా పనిచేశారని చెప్పలేం కదా? బీఎల్‌ఓల పనితీరులో లోపాలు ఉంటే ఉండవచ్చునుగానీ మొత్తం ప్రక్రియ అపసవ్యం అని చెప్పలేని పరిస్థితి. శుక్రవారం నాడు కొన్ని ఉప ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. అన్ని చోట్లా అధికార పార్టీయే గెలిచింది. తమిళనాడు విషయమే తీసుకుందాం! తాజా ఎన్నికల్లో అన్నాడీఎంకే తరఫున నెగ్గి ముఖ్యమంత్రి విజయ్ పార్టీలో చేరిన ఇద్దరు రాజీనామా చేయడంతో జరిగిన ఉప ఎన్నికల్లో అధికార పార్టీనే గెలిచింది. ఆ రెండు నియోజకవర్గాలూ అన్నాడీఎంకేకు బలమైన సీట్లు. కానీ ఈ రెండు చోట్లా డీఎంకే ద్వితీయ స్థానానికే పరిమితమైంది. కేంద్రంలో బీజేపీ పెద్దలు, డీఎంకే అధినేతకు మధ్య లోపాయికారీ అవగాహన ఉందని ప్రచారం ఉంది. అలాంటప్పుడు అక్కడ ఫలితాలు డీఎంకేకు అనుకూలంగా రావాలి కదా?

## బీసీ రిజర్వేషన్లు ఖరారు

వచ్చినట్లు సమాచారం. రాష్ట్రంలో బీసీల జనాభాకు సంబంధించిన గణాంకాలపై సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. మిశ్రా కమిషన్ నివేదిక ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ మొత్తం జనాభా 5.27 కోట్లు కాగా, అందులో 2.65 కోట్లకు పైగా బీసీలు ఉన్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో బీసీల వాటా 50.42 శాతంగా ఉన్నట్లు నివేదికలో వివరించినట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లో 48.84 శాతం, పట్టణ ప్రాంతాల్లో 54.36 శాతం బీసీ జనాభా ఉన్నట్లు అందులో ప్రస్తావించిన అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి న్యాయపరమైన అడ్డంకులు ఎదురయ్యాయి. రిజర్వేషన్లపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించడంతో ప్రభుత్వం తదుపరి చర్యలపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో బీసీ జనాభా, సామాజిక వెనుకబాటుతనం, స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం వంటి అంశాలకు సంబంధించిన సమాచారాన్ని పరిశీలించడం ప్రాధాన్యం సంతరించుకుంది. మిశ్రా కమిషన్ నివేదికలోని గణాంకాలు, రిజర్వేషన్లకు సంబంధించిన న్యాయపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తదుపరి నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. అయితే, బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలుపై తుది నిర్ణయం ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది.

## ఢిల్లీలో హై టెన్షన్..

ఢిల్లీకి వచ్చారు. సెంట్రల్ ఢిల్లీలోని సౌత్ అవెన్యూ సమీపంలో పోలీసులు ఆమెను అడ్డుకోవడంతో, సమీపంలోని బస్టాండ్‌లో బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో పోలీసులు ఆమెను, టీఎంసీ ఎంపీలు డెరెక్ ఓబ్రెయిన్, డోలా సేన్‌లను అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు ఇదే నిరసనలో పాల్గొనేందుకు తన నివాసం నుంచి బయటకు వస్తున్న అరవింద్ కేజ్రీవాల్‌ను పోలీసులు మార్గమధ్యంలోనే నిర్బంధించారు. కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, సీపీఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్ వంటి ఇతర నేతలను కూడా అరెస్ట్ చేశారు.జంతర్ మంతర్ వద్ద సీజేపీ ఈ నిరసనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు ఢిల్లీ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఢిల్లీకి చేరుకున్న సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కేను కూడా పోలీసులు నిర్బంధించారు. నగరంలో నిరసనలకు ఆంక్షలు అమలులో ఉన్నాయని, ఆందోళనకు ముందస్తు అనుమతి లేనందునే నేతలను అదుపులోకి తీసుకున్నట్టు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఓటర్ల జాబితా సవరణలతో పాటు ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతపై విపక్షాలు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఎన్నికల కమిషన్ జవాబుదారీగా ఉండాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టాయి. ఈ అరెస్టుల నేపథ్యంలో భవిష్యత్తులో తమ ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని విపక్ష నేతలు సూచిస్తున్నారు.

## ‘ప్రభుత్వానికి భయం పట్టుకుంది’..

### ఢిల్లీలో ఆంక్షలు విధించడంపై కాంగ్రెస్ అభ్యంతరం
### యువత నిరసన హక్కును అడ్డుకుంటున్నారని ఆరోపణ
### మోదీ, అమిత్ షాలపై ప్రియాంకా విమర్శలు
### ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలన్న జైరాం రమేశ్
### ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలని కాంగ్రెస్ డిమాండ్

ఢిల్లీలో నిరసన తెలిపేందుకు వచ్చిన యువతను అదుపులోకి తీసుకోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ వైఫల్యాలు బయటపడతాయనే భయంతోనే నిరసనలను అడ్డుకుంటున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్యలకు పాల్పడుతున్నవారు దేశద్రోహానికి పాల్పడుతున్నట్లేనని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో సీజేపీ చేపట్టిన ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ) వ్యతిరేక నిరసనపై పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ నేపథ్యంలో యువతను అదుపులోకి తీసుకోవడంపై ప్రియాంకా గాంధీ సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో స్పందించారు. గతంలో 254 మంది ఎంపీలను ఇబ్బందులకు గురిచేసి, అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నిరసనకారులపైనా అదే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.దేశ రాజధానిని దిగ్బంధించి, రైళ్లు, మెట్రో సేవలను అడ్డుకుని, ఇంటర్నెట్ సేవలను నిలిపివేసి, అడుగడుగునా తనిఖీలు చేపడుతున్నారని ప్రియాంక ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన నిరసన హక్కును వినియోగించుకుంటున్న యువతపై దాడులు చేసి అదుపులోకి తీసుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికల సంఘం సహకారంతో ఎన్నికల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం లేదని, ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలో నియంతృత్వ పాలన సాగుతోందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కూడా ఈ ఘటనలపై స్పందించారు. ఢిల్లీని కోటలా మార్చేశారని, శాంతియుతంగా నిరసన తెలిపే యువతను చూసి ప్రభుత్వం ఆందోళన చెందుతోందని అన్నారు. రాజ్యాంగంలోని 326వ అధికరణం కల్పించిన ఓటు హక్కును బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. దాదాపు 14 కోట్ల మంది భారతీయుల ఓటు హక్కులు ఇప్పటికే తొలగించారని ఆరోపిస్తూ, ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలగాలంటే ఈ ప్రక్రియను రద్దు చేయాలని పేర్కొన్నారు.

## విజయవాడలో టెన్షన్.. షర్మిలను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను పోలీసులు ఈరోజు గృహనిర్బంధం చేశారు. గన్నవరం సమీపంలోని కేసరపల్లిలో ఉన్న ఆమె నివాసం వద్ద ఉదయం నుంచే భారీగా పోలీసులను మోహరించారు. ఇండియా కూటమి పార్టీలు విజయవాడలో తలపెట్టిన ‘చలో రాజ్‌భవన్’ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. ఓటర్ల జాబితా నుంచి పెద్ద ఎత్తున పేర్లు తొలగించారని ఆరోపిస్తూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఈ నిరసనకు పిలుపునిచ్చింది. ఈ ఉదయం 10 గంటలకు విజయవాడలోని లెనిన్ సెంటర్ నుంచి రాజ్‌భవన్ వరకు యాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. అయితే, ఈ కార్యక్రమానికి ఎలాంటి అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే షర్మిలతో పాటు పలువురు కాంగ్రెస్, వామపక్ష పార్టీల కీలక నేతలను పోలీసులు ఎక్కడికక్కడ గృహనిర్బంధం చేస్తున్నారు. మరోవైపు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రాజ్‌భవన్ వద్ద కూడా భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలీసుల ఆంక్షల నడుమ షర్మిల ఇంటి నుంచి బయటకు వస్తారా, లేదా అనే దానిపై ఉత్కంఠ నెలకొంది. తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయోనని సర్వత్ర ఆసక్తి నెలకొంది.

## గెస్ట్‌హౌస్‌పై కర్ణాటకకు టీటీడీ వార్నింగ్.. స్వాధీనం చేసుకుంటామని హెచ్చరిక



తిరుమలలోని కర్ణాటక ప్రభుత్వ గెస్ట్‌హౌస్ వ్యవహారంపై టీటీడీ తీవ్రంగా స్పందించింది. వివాదాస్పద నిర్ణయాన్ని కర్ణాటక సర్కార్ వెనక్కి తీసుకోకపోతే, ఆ గెస్ట్‌హౌస్‌ను స్వాధీనం చేసుకుంటామని టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు. పవిత్ర పుణ్యక్షేత్రాన్ని వ్యాపార కేంద్రంగా మార్చేందుకు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, తిరుమల కొండ, సప్తగిరులు మొత్తం శ్రీ వేంకటేశ్వర స్వామికే సొంతమని, ఇతరులకు కేటాయించే హక్కు ఏ ప్రభుత్వానికీ లేదని స్పష్టం చేశారు. గతంలో మైసూరు మహారాజుకు టీటీడీ 7.5 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని, దానిపై కర్ణాటక ప్రభుత్వం గెస్ట్‌హౌస్ నిర్మించుకుందని గుర్తుచేశారు. ఇటీవల కర్ణాటక కేబినెట్ ఈ గెస్ట్‌హౌస్‌ను తమ రాష్ట్ర పర్యాటక శాఖకు అప్పగించాలని నిర్ణయించిందని, ఈ నిర్ణయం వెనుక ఓ కాంగ్రెస్ మాజీ కేంద్ర మంత్రి హస్తం ఉందని భానుప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. కర్ణాటక ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలోనే వారికి నోటీసులు పంపుతామని, స్పందించకపోతే గెస్ట్‌హౌస్‌ను టీటీడీ ఆధీనంలోకి తీసుకుంటుందని తేల్చిచెప్పారు.

# ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదు!

## ఉన్నత చదువుల కోసం విద్యార్థిని కీర్తనకు రూ.20 వేల నగదు సాయం, ల్యాప్‌టాప్ అందజేత

**డోన్ : నంది పత్రిక అక్టోబర్ 10** ఆర్థిక ఇబ్బందులతో ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతో హైదరాబాద్‌కు చెందిన స్కాలర్స్ ఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సురేష్ నాయుడు తన మిత్రుల సహకారంతో ఓ విద్యార్థినికి ఆర్థిక చేయూత అందించారు. ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించి ఇంజనీరింగ్‌లో సీటు సంపాదించిన విద్యార్థిని ఏ. కీర్తనకు రూ.20 వేల నగదుతో పాటు ల్యాప్‌టాప్‌ను అందజేసి ఆమె ఉన్నత విద్యాభ్యాసానికి అండగా నిలిచారు. డోన్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో ఏ. కీర్తన 964 మార్కులు సాధించి ప్రతిభను చాటుకుంది. తన కృషి, పట్టుదలతో అశోక ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ సీటును సైతం సాధించింది. అయితే, కుటుంబ ఆర్థిక పరిస్థితులు ఆమె ఉన్నత విద్యకు ఆటంకంగా మారాయి. కీర్తన తండ్రి అనారోగ్యంతో బాధపడుతుండటంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. దీంతో ఇంజనీరింగ్ చదువును కొనసాగించడం కష్టతరంగా మారి, ఉన్నత చదువులను మధ్యలోనే ఆపివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**విద్యార్థిని పరిస్థితి తెలుసుకుని స్పందన** ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక సమస్యల కారణంగా చదువుకు దూరమయ్యే పరిస్థితిలో ఉన్న కీర్తన గురించి తెలుసుకున్న డాక్టర్ సురేష్ నాయుడు స్పందించారు. తన మిత్రులతో మాట్లాడి అవసరమైన సహాయం సమకూర్చారు. శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కుళ్లాయి రెడ్డి ఆధ్వర్యంలో కీర్తన తల్లిదండ్రులకు రూ.20,000 నగదు సహాయాన్ని అందజేశారు. అంతేకాకుండా, ఆమె ఇంజనీరింగ్ విద్యాభ్యాసానికి ఉపయోగపడేలా ల్యాప్‌టాప్‌ను కూడా అందించారు. ల్యాప్‌టాప్ అందించేందుకు సహకరించిన కొండారెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం కీర్తన ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఎంతో ఉపయోగపడనుంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా తన భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్న విద్యార్థినికి ఈ చేయూత కొత్త ఆశను కల్పించింది. ప్రతిభను గుర్తించి, అవసరమైన సమయంలో అండగా నిలవడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దవచ్చని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించడమే లక్ష్యంఈ సందర్భంగా డాక్టర్ సురేష్ నాయుడు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ప్రతిభావంతులైన విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డంకిగా మారకూడదని అన్నారు. ఎంతో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించే విద్యార్థులకు కుటుంబ ఆర్థిక పరిస్థితులు కారణంగా ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం దూరం కాకూడదని పేర్కొన్నారు. ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థికి చదువుకునే అవకాశం కల్పించేందుకు సమాజంలోని దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, వారి చదువులకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో త్వరలో ఫౌండేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ ఫౌండేషన్ ద్వారా ప్రతిభావంతులైన పేద విద్యార్థులను గుర్తించి, వారికి స్కాలర్‌షిప్‌లు అందించేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించక చదువును కొనసాగించలేని విద్యార్థులకు సహాయం అందించడం ద్వారా వారి లక్ష్యాలను చేరుకునేందుకు తోడ్పడతామని వివరించారు.



**సహకరించిన మిత్రులకు కృతజ్ఞతలు** కీర్తన ఉన్నత విద్యాభ్యాసానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ముందుకొచ్చిన తన మిత్రులకు డాక్టర్ సురేష్ నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ల్యాప్‌టాప్ అందించేందుకు సహకరించిన కొండారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థిని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సహకరించిన ప్రతి ఒక్కరి సేవాభావాన్ని ఆయన అభినందించారు. ప్రతిభకు తోడుగా ఆర్థిక సహాయం అందితే పేద విద్యార్థులు సైతం ఉన్నత లక్ష్యాలను చేరుకోగలరని ఈ కార్యక్రమం నిరూపించింది. కీర్తన తన ఇంజనీరింగ్ విద్యను విజయవంతంగా పూర్తి చేసి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని పలువురు ఆకాంక్షించారు.

# లక్ష్మీపురం గ్రామం లో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

### ముగ్గురు వ్యక్తుల నుంచి భారీగా అక్రమ మద్యం పట్టివేత
### శాంతి శాంతి భద్రతలపై విగాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
### కర్నూల్ రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో శనివారం ఉదయం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన భారీ మద్యపాన బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కర్నూల్ ఎస్డిపిఓ మార్గదర్శకత్వంలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు నాయుడు ఈ తనిఖీలను పర్యవేక్షించారు. ఇందులో ఉలిందకొండ ఎస్సై, నాగలాపురం ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.గ్రామంలోని అనుమానితులు, రౌడీషీటర్లు, మరియు ట్రబుల్ మాంగర్స్ (అల్లరి మూకల) ఇళ్లను పోలీసులు పూర్తిగా అంగుళం అంగుళం శోధించారు. ఈ సోదాల్లో ముగ్గురు వ్యక్తుల వద్ద భారీగా అక్రమ మద్యం లభ్యమైంది: శేఖర్: ఈయన వద్ద నుండి 144 చీప్ లిక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. తిమ్మయ్య: ఈయన వద్ద నుండి 384 మద్యం బాటిల్స్ పట్టుబడ్డాయి. సురేష్: ఈయన వద్ద నుండి 144 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన ఈ ముగ్గురిపై పోలీసులు కేసులు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.



# 'స్వచ్ఛ తిరుపతి' సాధన దిశగా వడివడిగా పడుతున్న అడుగులు.





**తిరుపతి బ్యూరో చీఫ్ అక్టోబర్ 10 నంది పత్రిక**

స్వచ్ఛ తిరుపతి సాధన దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ సూచనల మేరకు అధికారులు, సిబ్బంది నగరంలోని 102 వార్డు సచివాలయాల్లో హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ పర్యవేక్షణలో శనివారం ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు. కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే నగరపాలక సంస్థ కార్యాలయం పరిసరాలతో పాటు, మిద్దపైన కూడా తనిఖీ చేసి ముందు మన కార్యాలయం నుండి పారిశుధ్య చర్యలు చేపట్టాలని, మార్పు మన నుండే ప్రారంభం కావాలని ఆదేశించి ఆచరించారు. నగరంలోని అన్ని వార్డు సచివాలయాలను శుభ్రంగా ఉంచుకోవడం వలన ప్రజలకు పారిశుధ్యం పై చక్కని అవగాహన కల్పించినట్లు అవుతుందని సిబ్బందికి పిలుపునిచ్చారు. అందులో భాగంగానే శనివారం నగరంలోని అన్ని సచివాలయాల్లో యుద్ధప్రాతిపదిక పారిశుధ్య పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ సిబ్బంది, ముఖ్యంగా శానిటేషన్ సెక్రటరీలు ప్రధాన బాధ్యత తీసుకొని పారిశుధ్య కార్మికులతో సమన్వయం చేసుకుంటూ పారిశుధ్య పనులను వేగవంతంగా నిర్వహించారు. సచివాలయాలు, పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా చూడటం, చెత్తను సక్రమంగా సేకరించి తరలించడం, మురుగు నిల్వలు లేకుండా చూడటం, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం, పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి చర్యలను ప్రాధాన్యతతో చేపట్టాలని కమిషనర్ స్పష్టం చేశారు. తిరుపతి నగరం పవిత్రతను, ప్రతిష్ఠను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని కమిషనర్ పేర్కొన్నారు. నగర పరిశుభ్రత కోసం ప్రతి అధికారి, ఉద్యోగి సమన్వయంతో, అంకితభావంతో, నిజాయితీతో పనిచేయాలని, స్వచ్ఛ తిరుపతి లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మన ఊరు స్వచ్ఛ తిరుపతి గా మారాలంటే ప్రజలందరూ మన ఇల్లు, మన పరిసరాలు, మన నగరం పరిశుభ్రంగా ఉంచుకుందాం అనే నినాదంతో పారిశుధ్య కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

పారిశుధ్య కార్యక్రమాలు కేవలం ఒకరోజుకే పరిమితం కాకుండా నిరంతరర్ కొనసాగాలని, ప్రతి వార్డు సచివాలయం, పరిసరాల పరిశుభ్రతకు సంబంధిత సిబ్బంది బాధ్యత వహించాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నగర ప్రజలకు ఆరోగ్యకరమైన మరియు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించాలని కమిషనర్ సూచించారు. స్వచ్ఛమైన తిరుపతి ఆరోగ్యకరమైన తిరుపతి లక్ష్యంగా నగరపాలక సంస్థ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.







# బద్వేలుకు గౌరవ డాక్టరేట్ - బద్వేలో సమాజ సేవకు అంతర్జాతీయ గుర్తింపు



**బద్వేల్ అక్టోబర్ 10 (నంది పత్రిక ):** బద్వేలు గడ్డపై మరో చరిత్రాత్మక ఘట్టం! సామాజిక సేవే ఊపిరిగా, నిరుపేదల కన్నీరు తుడవడమే లక్ష్యంగా సాగుతున్న బద్వేలు ప్రముఖ సామాజిక సేవకుడు పెద్దిరెడ్డి రామ్ సతీష్ రెడ్డి కి అంతర్జాతీయ వేదికపై అరుదైన గౌరవం దక్కింది. ఆయన చేసిన నిస్వార్థ సేవలకు గుర్తింపుగా ప్రఖ్యాత యునైటెడ్ అమెరికన్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది. బద్వేలు పేరును అంతర్జాతీయంగా మారుమోగించిన రామ్ సతీష్ రెడ్డి కి అభినందనల వెల్లువ! బద్వేలు మండలం తంగేడుపల్లికి చెందిన పెద్దిరెడ్డి రామ్ సతీష్ రెడ్డి... పేరులోనే కాదు సేవలోనూ రాముడంతటి వాడు. గత కొన్నేళ్లుగా బద్వేలు నియోజకవర్గ పరిధిలో పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, చదువుకు దూరమైన పేద విద్యార్థులకు చేయూతనివ్వడం, అంతేకాదు... రేపటి తరాల కోసం పచ్చదనం కోసం పలు ప్రాంతాల్లో వేలాది మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలోనూ ముందున్నారు. ఆయన చేస్తున్న ఈ నిస్వార్థ, నిరంతర సేవా యజ్ఞాన్ని గుర్తించిన యునైటెడ్ అమెరికన్ విశ్వవిద్యాలయం, గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేసి బద్వేలు ఖ్యాతిని ప్రపంచానికి చాటింది.ఈ ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్ ప్రధానోత్సవం ఏప్రిల్ 10, 2026న న్యూఢిల్లీలో జరిగిన గ్లోబల్ కాన్క్లేవ్ 2025 వేదికపై అత్యంత ఘనంగా నిర్వహించారు. దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు, మేధావులు, శాస్త్రవేత్తల సమక్షంలో ఈ పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్ ఆఫ్ హానర్ గా మాజీ ఇస్రో చైర్మన్, ప్రముఖ శాస్త్రవేత్తలు, అంతర్జాతీయ దౌత్యవేత్త డాక్టర్ హానర్ మురుగేసన్ రాజేంద్రన్, డాక్టర్ వసంత్ జయకుమార్, అంబాసిడర్ డాక్టర్ అనిల్ కుమార్ సింగ్ వంటి దిగ్గజాలు పాల్గొని రామ్ సతీష్ రెడ్డి ని అభినందించడం విశేషం.రామ్ సతీష్ రెడ్డి కి ఈ అంతర్జాతీయ గౌరవం రావడంపై బద్వేలు నియోజకవర్గ ప్రజలు, యువత, మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం జిల్లా కమిటీ తరఫున జిల్లా అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ అనుమల వెంకటేశ్వర్లు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సేవకు గుర్తింపు ఆలస్యమైనా... అంతర్జాతీయ గుర్తింపు దక్కడం నిజంగా అభినందనీయం. పెద్దిరెడ్డి రామ్ సతీష్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని మన ఛానల్ తరఫున కూడా మనస్ఫూర్తిగా కోరుకుందాం అని అన్నారు.



# ఎన్నికల ప్రధాన అధికారిజ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి.

### ఎస్ఐర్ పేరుతో కోట్లాది ఓట్ల తొలగింపు..
### బాధ్యులైన జ్ఞానేశ్ కుమార్, నరేంద్ర మోడీ, అమిత్ షా లు రాజీనామా చేయాలి..
### సీపీఐ, వైఎస్ఆర్సిపి, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఏపీ రైతు సంఘం డిమాండ్.

**బేతంచెర్ల అక్టోబర్ ( నంది పత్రిక ).** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓటర్లను తొలగించారని, బాధ్యుడైన కేంద్ర ఎన్నికల అధికారి జ్ఞానేశ్వర్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్న, వైయస్సార్సీపి పట్టణ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు షాలీబేగ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఉదయ్ కుమార్.యన్న, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్, మధు, ఏపీ రైతు సంఘం నాయకులు రమేష్ రెడ్డి, మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ నందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో రక్తపాతం లేకుండా మారణ కాండను సృష్టిస్తున్న, కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్, దొంగ ఓట్లతో అక్రమ మార్గంలో ఎన్నికైన ప్రధాని నరేంద్ర మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షాలు తక్షణమే రాజీనామా చేయాలని, వారిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.దేశంలో బిజెపి ఎన్డీఏ పక్షాల అధికారం కోసం ఎస్ ఐ ఆర్ పేరుతో దేశవ్యాప్తంగా, సుమారుగా 13 కోట్ల ఓట్లను తొలగించి, దేశంలో తమ అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలని, కుటిల రాజకీయాన్ని ప్రదర్శించి భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే స్వయం ప్రతిపత్తి గల భారత ఎన్నికల సంఘాన్ని నిర్వీర్యం చేసి, తమకు అనుకూలంగా చట్టం చేసుకుని, బిజెపి జేబు సంస్థగా ఎన్నికల సంఘాన్ని తయారుచేసి, తమ ప్రధాన ఏజెంట్ లా ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ని నియమించుకొని,దేశంలోని రాష్ట్రాలలో ముఖ్య మంత్రులుగా పనిచేసిన వారిని సైతం ఓటమి పాలు చేసి, దేశవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీలను, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పనిచేసే పార్టీలను ముక్కలు ముక్కలుగా చీల్చి, దేశ రాజకీయ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు, ఢిల్లీలో ఇండియా కూటమి, సిజెపి, లెఫ్ట్ విద్యార్థి యువజన సంఘాల యువ నాయకత్వానికి అడ్డుకట్ట వేసే విధంగా ఢిల్లీ పోలీస్, మరియు కేంద్ర పోలీస్ యంత్రాంగాన్ని దించడం, 57 మెట్రో స్టేషన్లను మూసివేయడం, దేశ రాజధాని ఢిల్లీకి చేరుకునే అన్ని రైళ్లను రద్దు చేయడం, ఇంటర్నెట్ వ్యవస్థను బంద్ చేయడం, విద్యార్థి, యువజన, రాజకీయ, సిజెపి, పార్టీల నాయకులను ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు, దిగ్బంధించడం చూస్తుంటే... ఇది ప్రధాని నరేంద్ర మోడీ చేతకాని తనానికి నిదర్శనమని, ప్రజాస్వామ్యాన్ని ఖుని చేయడమేనని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ లో సైతం, సుమారు లక్ష మంది ఓటర్ల పేర్లను ఏకపక్షంగా తొలగించారని,ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కును తొలగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఎస్ఐఆర్ పేరుతో భారీ సంఖ్యలో ఓట్లను తొలగించి,అర్హులైన పౌరులకు ఓటు హక్కు కల్పించకుండా, ఎన్నికలు నిర్వహించి విజయం సాధించామని చెప్పుకోవడం ప్రజలను వంచించడమేనని, ఓటు హక్కుపై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడమేనని, తక్షణమే జరిగిన సంఘటనలకు బాధ్యత వహిస్తూ, కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, దొంగ ఓట్లతో అక్రమ మార్గంలో ఎన్నికైన ప్రధాని నరేంద్ర మోడీ, హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి సీపీఐ, వైఎస్ఆర్సిపి, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎల్ల కృష్ణ, గోపి, మహబూబ్, గౌరీ ఉదయ్, కొట్ల రాముడు, నిరంజన్, సయ్యద్ నూర్ అహ్మద్,గోరుమానుకొండ సుబ్బరాయుడు, హిజాజ్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.






# నాటి దౌర్జన్యకర సంఘటనలు గుర్తుకు రాలేదా?

**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 10:** అన్ని గ్రామ పంచాయతీలలో రాబోవు ఎన్నికలలో కచ్చితంగా పోటీ చేస్తాం! ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ధైర్యంగా నామినేషన్ వేయండి! నేను చూసుకుంటా! ఈ విషయంలో పోలీసులు దౌర్జన్యాలు, అభ్యర్థులను ఎత్తుకెళ్లడాలు లాంటి చర్యలకు పాల్పడితే వారిపై ప్రైవేటు కేసులు వేసేందుకు వెనుకాడే ప్రసక్తే లేదు, అంటూ శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు శిల్పా చక్రపాణి రెడ్డి గత కొద్ది కాలం నుండి నియోజకవర్గంలో కార్యకర్తలను సమీకరించే ప్రయత్నాలు చేసుకుంటున్నారు. అయితే గతంలో వైఎస్ఆర్ పార్టీ అధికారంలో ఉన్న పరిస్థితులలో పంచాయతీ ఎన్నికలు జరిగినప్పుడు మీరు చేసిన దౌర్జన్యకర సంఘటనలు ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలని టిడిపి వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. బండి ఆత్మకూరు మండలంలో 20 పంచాయతీలు ఉండగా, 16 గ్రామపంచాయతీలను ఏకగ్రీవంగా మీరు ఎన్నిక చేసుకోలేదా అంటూ టిడిపి వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. ఎంపీటీసీ ఎన్నికలలో కూడా ఇదే పంథా ను అనుసరించారని, నాడు పోలీసులను అడ్డం పెట్టుకొని ఏకగ్రీవాల ఎన్నికలు నిర్వహించుకొని, ప్రస్తుతం ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో పోలీసులను బాధ్యులను చేయడం ఎంతవరకు సబబని కూడా ప్రశ్నలు సంధిస్తున్నారు. గాలి చెన్నయ్యపాలెం గ్రామంలో పంచాయతీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి గెలిచినప్పటికీ, మీ పార్టీ నాయకులు అక్కడ దౌర్జన్యం చేసిన సంఘటనలు గుర్తుకు రాలేదా అంటూ విమర్శిస్తున్నారు. ఇదే గ్రామంలో ఈ విషయంపై ఓ మహిళా కానిస్టేబుల్ అడ్డుకోకపోతే ఆమెపై మీ పార్టీ వాళ్లు దాడి చేసిన సంఘటనలు మరిచిపోయారా? ఈ విషయాన్ని గుర్తుకు తెచ్చుకోండి అంటూ కూడా ప్రశ్నిస్తున్నాయి. జడ్పీటీసీ ఎన్నికల సమయంలో కూడా బండి ఆత్మకూరులో కొందరు టిడిపి కార్యకర్తలు నామినేషన్ వేస్తే, వారిని బెదిరించి నామినేషన్లను విత్డ్రా చేయించి జెడ్పీటీసీ ఎన్నిక ఏకగ్రీవం చేసుకున్న సంగతి మరిచిపోయారా అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. త్వరలో జరగబోవు పంచాయతీ ఎన్నికలలో ఏ ఒక్క పంచాయతీ ఏకగ్రీవం జరిగినా, ఆ ప్రాంత మాజీ ఎమ్మెల్యేలు భవిష్యత్తులో అసెంబ్లీ టికెట్ కోల్పోతారని మీ పార్టీ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి హెచ్చరించడంతో, ఎక్కడ టికెట్ రాదన్న భయంతో మీరు ప్రస్తుతం గ్రామాలు పట్టుకొని తిరగడం లేదా అంటూ టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు. ఐదేళ్లు మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసింది ఏమీ లేదని, ఏ ఒక్క గ్రామంలోనూ సిమెంట్ రోడ్లు వేసిన పాపాన పోలేదని అంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గ్రామ గ్రామానికి సిమెంట్ రోడ్లు వేసేందుకు కోట్ల రూపాయలు కేటాయించారని, పార్టీలకతీతంగా గ్రామాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించారన్న విషయాన్ని గమనించాలని అంటున్నారు. గ్రామాలలో మా ప్రభుత్వ హయాంలోనే అన్ని రకాలుగా అభివృద్ధి చెందాయని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పంచాయతీ ఎన్నికలలో తమ తమ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరుతామని పేర్కొంటున్నారు. ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, లేనప్పుడు ఇంకో మాట మాట్లాడటం మీకే చెల్లుతుందని పేర్కొంటున్నారు. నాడు ఏకగ్రీవాలు చేసుకుని, నేడు పోటీ చేస్తామని చెప్పడాన్ని బట్టి చూస్తే, ఏరు దాటాక తెప్ప తగలేసినట్లుగా మీ వైఖరి ఉందని టిడిపి వర్గీయులు విమర్శిస్తున్నారు.



## సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి



### ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలి..
### తొలగించిన ఓటర్లకు ఓటు హక్కు పునరుద్ధరించాలి

**డోన్ నంది పత్రిక, అక్టోబర్ 10:** కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని సీఐటీయూ, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ ఎన్నికల సంఘం అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తూ శనివారం డోన్ పట్టణంలోని బేతంచెర్ల సర్కిల్ రోడ్డులో సీఐటీయూ, రైతు సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా, రాజ్యాంగబద్ధంగా పనిచేయాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిలిపివేయాలని, ఓటర్ల జాబితా నుంచి అన్యాయంగా తొలగించిన వారందరికీ ఓటు హక్కును పునరుద్ధరించాలని కోరారు. ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి చోటు కల్పించాలని పేర్కొన్నారు. ఇటీవల ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రచురితమైన కథనం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసిందని నాయకులు తెలిపారు. దేశవ్యాప్తంగా 13.25 కోట్లకు పైగా ఓటర్లను తొలగించారన్న అంశంపై ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను, ముఖ్యంగా ముస్లింలు, క్రైస్తవులు, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కార్యకర్తల ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం నిర్ణయాలు అధికార పార్టీకి అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని నాయకులు స్పష్టం చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించి, ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన అర్హులైన వారందరికీ ఓటు హక్కును పునరుద్ధరించాలని కోరారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు బి. మాణిక్యం శెట్టి, కార్యదర్శి టి. శివరాం, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లంకా సుబ్బరాయుడు, సీఐటీయూ మండల నాయకుడు పి. రామాంజనేయులు, పట్టణ ఉపాధ్యక్షుడు నక్కీ శ్రీకాంత్‌తో పాటు మహేష్, వెంకటేశ్వర్లు, రమేష్, నాగేశ్వరరావు, స్వామి, సీతారాముడు తదితరులు పాల్గొన్నారు.కొద్దిగా పొడిగింపు

## ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి.

**ఎన్నికల విశ్వత నీయతను కాపాడు కుందాం.**
**తొలగించిన ఓట్లను తిరిగి చేర్చాలి.**
**ఫారం- 6 లో చేసిన సంస్కరణలను రద్దు చేయాలి.**
**ప్రజా స్వామ్యాన్ని ఖునీ చేస్తున్న కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను పదవి నుండి వెంటనే తొలగించాలి.**
**13.8 కోట్ల ఓట్ చోర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి.**
**ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం డిమాండ్.**



**బేతంచెర్ల అక్టోబర్ 10 ( నంది పత్రిక ).** ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘం బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామ కమిటి ఆధ్వర్యంలో శనివారం రైతు సంఘం సీనియర్ నాయకులు నీలి వెంకట కృష్ణా రెడ్డి ఆధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు ఈ సందర్బంగా మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ను వెంటనే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. మోడీ అమిత్ షాలకు తొత్తుగా మారి, దేశంలో సర్ పేరుతో 13.8 కోట్ల మంది ప్రజల ఓట్లను నిర్దాక్షిణంగా తొలగించారని అన్నారు.మన రాష్ట్రంలో సుమారు 46 లక్షలకు పైగా ఓట్లను తొలగించారని అన్నారు.ఈ విధంగా ప్రజా స్వామ్యాన్ని ఖునీ చేస్తున్న కేంద్ర ఎన్నికల కమిషనర్ ను వెంటనే తొలగించి, ప్రజా స్వామ్యాన్ని మన మందరమూ కలిసి కాపాడు కుందామని, ఎన్నికల విశ్వస నీయతను కాపాడు కుందామని, తొలగించిన ఓట్లను తిరిగి చేర్చాలని రైతులకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి, కృష్ణా రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, నబిరసుల్, పాపయ్య, పుల్లయ్య, శివ నారాయణ, తిరుమలయ్య, మద్దయ్య, రాముడు, నడిపి ఖాసీం, బండి దేవుడు, మౌలాలి, బాల గయ్యన్న తదితర రైతులు పాల్గొన్నారు.

## సీపీఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ ఎం.ఎ. గఫూర్, కామ్రేడ్ పి. నిర్మల గ కుమారుడు కిరణ్ అకాల మరణం పట్ల సీపీఎం తీవ్ర సంతాపం.



**కర్నూలు సిటీ నంది పత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) కేంద్ర కమిటీ సభ్యులు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ ఎం.ఎ. గఫూర్, మరియు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ పి. నిర్మల పెద్ద కుమారుడు కిరణ్ (41) అమెరికాలో గుండెపోటుతో అకాల మరణం చెందడం పట్ల సీపీఎం రాష్ట్ర కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని, అపరిమితమైన దుఃఖాన్ని వ్యక్తం చేస్తోంది. కాలిఫోర్నియా రాష్ట్రం శాన్ హోసే (సన్ జోస్ ) లోని తన నివాసంలో అక్టోబర్ 1వ తేదీన కిరణ్ గుండెపోటుతో కన్నుమూశారు. కిరణ్ 1984 మార్చి 17న జన్మించాడు మొదటి నుండి కూడా చదువులో మంచిగా రాణించేవాడు. విద్యావంతుడు, నిగర్వి అయిన కిరణ్ అకాల మరణం గఫూర్, నిర్మల కుటుంబానికే కాకుండా యావత్ పార్టీ శ్రేణులకు కోలుకోలేని తీవ్రమైన ఆవేదనను మిగిల్చింది. ఉన్నత విద్యావంతుడు నిగర్వి: కామ్రేడ్స్ గఫూర్, నిర్మల ఆశయాలకు అనుగుణంగా కిరణ్ అత్యంత ఉన్నతమైన విలువలతో పెరిగారు. మద్రాస్ ఐఐటీ (ఐఐటీ మద్రాస్ ) లో ఎమ్.టెక్ (ఎం .టెక్ ) పూర్తి చేసిన అనంతరం, న్యూయార్క్ యూనివర్సిటీ (ఎన్ వై యు ) లో డేటా సైన్స్ విభాగంలో ఉన్నత విద్యను అభ్యసించారు. ప్రస్తుతం కాలిఫోర్నియాలోని ప్రముఖ అంతర్జాతీయ సంస్థ 'పేపాల్' (పెపాల్ ) లో సీనియర్ డేటా సైంటిస్టుగా బాధ్యతలు నిర్వహిస్తూ, ఉన్నతమైన స్థానంలో రాణిస్తున్న తరుణంలో ఈ అకాల మరణం సంభవించడం అత్యంత విచారకరం. 'అమనా', 'తానా' సంస్థల సహకారం: గత పది రోజులుగా కిరణ్ నుంచి ఎలాంటి సమాచారం లేకపోవడంతో అమెరికాలోని తెలుగు స్వచ్ఛంద సంస్థలైన అమనా (ఆమన ), తానా (తానా ) ప్రతినిధులను సంప్రదించారు. వారు వెంటనే స్పందించి స్థానికంగా విచారణ జరిపి, అక్టోబర్ 1నే కిరణ్ మరణించినట్లు నిర్ధారించారు. భౌతికకాయాన్ని తిరిగి సొంత ఊరైన కర్నూలుకు తీసుకురావడానికి అవసరమైన దౌత్యపరమైన ప్రక్రియలు, రవాణా ఏర్పాట్లలో అమనా, తానా ప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారు. అమెరికాలో మూడు రోజుల వరుస సెలవుల కారణంగా భౌతికకాయం కర్నూలుకు చేరడానికి సుమారు వారం రోజుల సమయం పట్టవచ్చని తెలుస్తోంది. ప్రగాఢ సానుభూతి విప్లవాత్మక నివాళులు: జీవితాంతం ప్రజా సేవకే అంకితమై, నిరంతరం ప్రజా పోరాటాల్లో ఉండే కామ్రేడ్స్ ఎం.ఎ. గఫూర్, పి. నిర్మల కు ఈ కష్టసమయంలో సీపీఎం రాష్ట్ర కమిటీ, మరియు ఉమ్మడి కర్నూలు జిల్లా కమిటీలు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాయి. కామ్రేడ్ కిరణ్ అకాల మరణానికి సీపీఎం జిల్లా కమిటీ విప్లవాత్మక జోహార్లు అర్పిస్తోంది.

## బి.ఎస్.ఎన్.ఎల్ ఉద్యోగుల క్రికెట్ పోటీలను ప్రారంభించిన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** నిత్యం ఉద్యోగ బాధ్యతలతో ఒత్తిడి కి గురయ్యే ఉద్యోగులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.నగర శివారులోని గార్గేయపురం రోడ్డులో గల రయాలా స్పోర్ట్స్ క్రికెట్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న బి.ఎస్.ఎన్.ఎల్ ఉద్యోగుల అంతర్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఆయన, అనంతరం మైదానంలో క్రికెట్ ఆడారు.. ఈ సందర్బంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ఎలాంటి లాభపేక్ష లేకుండా ప్రజలకు సేవలు అందించే ఏకైక ప్రభుత్వ సంస్థ బి.ఎస్.ఎన్.ఎల్ అని తెలిపారు.. ఉద్యోగులు సొంత నిధులతో క్రీడా పోటీలను నిర్వహించుకోవడం హర్షించదగ్గ విషయమన్న ఆయన, గెలుపు ఓటమలను సమానంగా స్వీకరించాలని సూచించరు.ఈ కార్యక్రమంలో బి.ఎస్.ఎన్.ఎల్ పి.జీ.ఎం రమేష్, ఉద్యోగులు పాల్గొన్నారు.




# నంద్యాల మున్సిపల్ ఎన్నికల్లో మహిళలకే అవకాశం దక్కనుందా?.

**కూటమి...వైసిపి లో ఆ ఇద్దరు మహిళల మధ్యే పోటీ జరిగేనా.**
**రెండు పార్టీల్లో బలమైన నాయకులు లేక మహిళలకే ప్రాధాన్యత ఇస్తున్నారా.**
**బడా రాజకీయ నాయకుల రాజకీయ ఉనికి ప్రశ్నార్థకమేనా.**
**బిజెపి తరుపున అభిరుచి మధు సతీమణి మాధవీలత?**
**వైసిపి తరుపున మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి సతీమణి నాగిని రెడ్డి పోటీలో ఉంటారా.**

**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 10 ( నంది పత్రిక )** నంద్యాల మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ ప్రకటన వెలువడక ముందే వేడి,వేడి పులిహోరా తిన్నట్టు కనిపిస్తుంది.రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు అన్ని పార్టీల్లో వేడి పుట్టిస్తున్నాయి.నిన్న ,మొన్నటి వరకు పలు అంశాలు తెరమీదకు రావడంతో సుప్రీం కోర్టు తీర్పుతో ఎన్నికలకు ఒక అడుగు ముందుకు పడింది.ఈ నేపథ్యంలోనే రిజర్వేషన్ల ప్రకటన సోమవారం ప్రకటించే అవకాశం కనిపిస్తుంది.రిజర్వేషన్ వచ్చిన తర్వాత ఏ సామాజిక వర్గానికి వచ్చినా చైర్మెన్ గా పోటీ చేసే వారి పేర్లు భూతద్దం పెట్టీ వెతికినా కనిపించడం లేదు.ఒక వేళ ఓసీ రిజర్వేషన్ వచ్చినా,బీసీ రిజర్వేషన్ వచ్చినా,ఎస్సీ రిజర్వేషన్ వచ్చినా ప్రజలతో సంబంధాలు,డబ్బు పెట్టే వారు రెండు పార్టీల్లో కనిపించడం లేదని అందరికీ తెలిసిన విషయం తెలిసిందే.టీడీపీ లో సత్తా కల్గిన నాయకులు ఉన్నా గ్రూప్ రాజకీయాలతో ప్రజల మద్దతు ఉన్న నాయకులకు అవకాశం



ఇవ్వరు అనేది వాస్తవంగా కనిపిస్తుంది.మరో వైపు రెండు పార్టీల్లో ద్వితీయ స్థాయి నాయకులు కనిపించడం లేదు.ఎందుకంటే ఏ నాయకుడు వారి స్వార్థంతో ఇతరులను పైకి ఎదగనియారు అనేది వాస్తవం.టీడీపీ లో గ్రూపు రాజకీయాలు ఉన్నా మూడు సామాజిక వర్గాల నుంచి కొందరి పేర్లు అయినా బయట పడుతున్నారు.వైసిపి పార్టీ లో చూద్దాం అన్నా ఒక్క నాయకుడు పేరు వినిపించడం లేదు.గతంలో ఇద్దరు ప్రధాన నాయకులకు పదవు ఇస్తే ఏకు మేకు అవుతారని దూరం పెట్టడంతో ఒకరు పార్టీ మారిపోయారు,మరొకరు పార్టీలో ఉన్నా దూరంగా ఆయన పని ఆయన చేసుకుంటున్నారు.వైసిపి లో శిల్పా కుటుంబం తప్పా మరెవరు కనిపించడం లేదు.టీడీపీ,వైసీపీ రెండు పార్టీల్లో నేతల కొరత స్పష్టంగా కనిపిస్తుంది.రెండు పార్టీల్లో సైతం మున్సిపల్ పీఠం దక్కించుకోవడానికి శాయశక్తులు ప్రయత్నాలు సాగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.2024 ఎన్నికల్లో టీడీపీ కి సహకరించిన నేతలను దూరం పెట్టడం ఒక వైపు ,మున్సిపల్ చైర్మెన్ ఎన్నికల్లో ఒకవేళ ఎవరైనా పోటీకి సిద్ధమైన సేతు ఇస్తారో లేదో అని కొందరు అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి సైలెంట్ గా ఉన్నారు.రెండు పార్టీల్లో ఉన్న నాయకుల రాజకీయ జీవితానికి ఈ ఎన్నికలు అమృతం లా భావిస్తున్నారు.మున్సిపల్ ఎన్నికల్లో ఇరు పార్టీల్లోని ఆశావహులకు టికెట్లు దక్కక పోతేరాజకీయ భవిష్యత్తుకు ఫుల్ స్టాప్ పెట్టినట్టే అని భావిస్తున్నారు.ఇవన్నీ ఒక ఎత్తు అయితే ప్రభుత్వం ఈ ఎన్నికల్లో చైర్మెన్ ను ప్రజలు ఎన్నుకునే విధానం పెట్టడంతో ఖర్చు చూస్తే బైర్లు కమ్ముతాయి.ఓటర్లకు పంపిణీ ,ఖర్చు దాదాపు 20 కోట్ల పై మాటే అని కొందరు అన్ని కోట్లు పెట్టీ పోటీలో నిలబడటం అవసరమా అంటున్నారు.మరో వైపు కౌన్సిలర్ అభ్యర్థులు సైతం 30 నుంచి 40 లక్షలు ఖర్చుపెట్టిన కౌన్సిల్ లో పార్టీ నాయకులు చెప్పిందే మాట్లాడాలి కానీ స్వతంత్రం ఉండదు,పెట్టిన పెట్టుబడి రాదు అనే ఆలోచనలో పడ్డారు.రెండు పార్టీల్లో అసలైన నాయకు కనిపించకపోవడంతో ముచ్చటగా మూడో సారి మహిళలకు అవకాశం ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా 123 ప్రాంతాల్లో మేయర్,చైర్మెన్ ఎన్నికలు జరుగుతాయి.కూటమి నియమావళి ప్రకారం అన్ని ప్రాంతాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కూటమిలో ఉన్నవారు లో టీడీపీ ఎమ్మెల్యే ఉన్న ప్రాంతాల్లో బీజేపీ కానీ జన సేన అభ్యర్థి కి చైర్మెన్ సీటు ఇవ్వాలని అప్పట్లో కూటమి నాయకుల మధ్య అంగీకారం ఉన్నట్టు సమాచారం.ప్రస్తుతం నంద్యాలలో బడా నాయకులు లేకపోవడం,ఉన్న వారు మౌనంగా ఉండడం,అంత ఖర్చు పెట్టలేక ఎవరు ముందుకు రాని పరిస్థితి మహిళలకు అవకాశం లభిస్తున్నట్టు తెలుస్తోంది.చైర్మెన్ గా పోటీ లో కూటమిలో బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు సతీమణి మాధవీలత చైర్మెన్ రేసులో ఉన్నట్టు ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే.కూటమి నియమావళి ప్రకారం బిజెపి కి అవకాశం ఇస్తే దేనికైనా వెనకాడని బిజెపి పెద్దలకు బిరుచి మధు చెప్పినట్టు తోస్తోంది.బిజెపి కి అవకాశం ఇస్తే గెలిచి చూపిస్తామని చెప్పినట్టు తెలుస్తోంది.ఇక వైసిపి లో బడా మేకులు లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి సతీమణి నాగిని రెడ్డి బరిలో ఉండవచ్చని తెలుస్తోంది.అధిష్టానం కూడా శిల్పా నాగిని రెడ్డి కి ఇస్తాం అయితే పూర్తి మద్దతు ఇస్తామని అధిష్టానం చెప్పినట్టు సమాచారం.బీజేపీ,వైసిపి లో ఆ ఇద్దరు మహిళలు పోటీ చేస్తే రాజకీయం సైత రసవత్తరంగా ఉంటుందని రాజకీయ మేధావులు పేర్కొంటున్నారు.వీరిద్దరూ కాకుండా రెండు పార్టీల్లో ఎవరు నిలబడినా పోటీలో అంత కిక్కు ఉండదని భావిస్తున్నారు.రెండు పార్టీల్లో బలమైన నాయకులు లేకపోవడం మహిళలకు ప్రాధాన్యత కల్పించే దిశగా మహిళలకే కేటాయించే ఆలోచనలు నేతల మదిలో ఉన్నట్టు సమాచారం.ప్రజల మనసులో మాత్రం వీరిద్దరే ప్రస్తుత ఎన్నికల్లో సమ ఉజ్జిలు అని చర్చించుకుంటున్నారు.బడా,బడా రాజకీయ నాయకులకు ఈ ఎన్నికలు రాజకీయ జీవితానికి ఫుల్ స్టాప్ పద్దతి అని చర్చించుకోవడం విశేషం.రిజర్వేషన్ల ప్రకటన వచ్చేవరకు ఎన్ని మలుపులు తిరుగుతాయి అని ఎదురుచూడడం మన వంతు.





నంది పత్రిక
11 ఆదివారం అక్టోబర్ 2026

# సీఈసి జ్ఞానేశ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

## వామపక్షాల డిమాండ్

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 10 . (నంది పత్రిక ):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరించి ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధికారం వచ్చేలాగున ఈసీ ని అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడిన సిఇసి జ్ఞానేశ్ కుమార్ ని వెంటనే తొలగించాలని సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో సిఇసి జ్ఞానేశ్ కుమార్ శవయాత్ర సిఐటియు జిల్లా కార్యాలయం నుండి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి మీదుగా సాయిబాబా నగర్ వరకు పూలు బొరుగులు, చల్లుతూ ప్రదర్శన చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్షులు కే మహమ్మద్ గౌస్ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్రుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్,సీనియర్ నాయకులు తోట మద్దులు, సీఐటీయూ పట్టణ కార్యదర్శి వెంకట లింగం,జిల్లా కార్యదర్శి వెన్న బాలవెంకట్, లక్ష్మణ్,ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఎమ్మార్ నాయక్, సురేష్, శ్రీనివాస రెడ్డి,రత్నమయ్య, చెరుకు కృష్ణ, వీరసేన, బాలహుస్సేని వీరితోపాటు మరికొంతమంది కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్రుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్ లు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమీషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని,ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని,ఓటర్ల జాబితా నుండి అన్యాయంగా తొలగించిన వారందరికీ ఓటు హక్కును పునరుద్ధరించాలని,ఈసీఐ నియామకంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉండాలని,ప్రజాతంత్ర పద్ధతిలో స్వతంత్రంగా పనిచేయాలని డిమాండ్ చేస్తూ




దేశవ్యాప్తంగా ఉద్యమం తీవ్ర రూపం దాలుస్తుందని ముఖ్యంగా ఇటీవల ఇండియన్ ఎక్స్ప్రెస్ లో వచ్చిన కథనం యావత్ భారతదేశాన్ని కుదిపేసిందని ముఖ్యంగా దేశవ్యాప్తంగా 13 కోట్ల 80 లక్షలకు పైగా ఓటర్లను తొలగించడం అంటే సామాన్య విషయం కాదని దీంట్లో బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తూ బిజెపికి వ్యతిరేకమైన ఓట్లను ముఖ్యంగా ముస్లిం, క్రిస్టియన్,అదేవిధంగా ఇతర ప్రతిపక్ష పార్టీల కు చెందిన కార్యకర్తల ఓట్లను తొలగించడంలో ప్రధాన పాత్ర సిఇసి జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వివరించడం వలన జరిగిందని, పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలలో బిజెపికి సహకరించి అధికారంలోకి వచ్చేందుకు అనేక కుట్రలను సిఇసి జ్ఞానేశ్ కుమార్ పడి ఏకపక్ష నిర్ణయాలతో బిజెపికి అధికారం రావడం కోసం కృషి చేయడం జరిగిందని, వెంటనే సిఇసి జ్ఞానేశ్ కుమార్ ను తొలగించి ప్రజాస్వామ్య బద్ధంగా తొలగించిన ఓటర్లందరినీ యధావిధిగా కొనసాగించాలని ఇప్పటికైనా రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్య పద్ధతిలో పనిచేసేందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈసీ లో ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ను తొలగించి, కఠిన చర్యలు తీసుకునేంత వరకు దేశవ్యాప్త ఉద్యమానికి ప్రతిపక్ష, వామపక్ష పార్టీలు, జెన్ జి లు శ్రీకారం చుట్టాయని అన్నారు. ఈరోజు విద్యార్థి యువజన సంఘాల కామా కాక్రోచ్ జనతా పార్టీల ఆధ్వర్యంలో చేపట్టే శాంతితా ప్రదర్శనకు బిజెపి ప్రభుత్వం వణికి పోయి ఎక్కడికి ఎక్కడ దేశవ్యాప్తంగా ఉన్న జెన్ జి లను అరెస్టు చేయడం చాలా దుర్మార్గమని, రాబోయే కాలంలో ఈ ఉద్యమం మరింత తీవ్ర రూపం దాల్చనిందని బిజెపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# సాగునీటి కోసం రైతుల ఆవేదన..

## కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు సిద్ధం!

### మినుము,జొన్న పంటలకు నీరందించాలని రైతుల డిమాండ్

### సోమవారం స్పందన కార్యక్రమంలో వినతి



**సిరివెళ్ల (నంది పత్రిక)** సాగునీటి కొరతతో పంటలు దెబ్బతింటాయేమోనన్న ఆందోళనలో ఉన్న రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శనివారం సాయంత్రం రైతు సంఘం నాయకుడు గురజాల గణపతి రెడ్డి ఆధ్వర్యంలో రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వరి, జొన్న పంటలకు అవసరమైన సాగునీటి సరఫరాపై రైతులు చర్చించారు. పంటల సాగుకు నీరు ఎంతో కీలకమని, సరైన సమయంలో సాగునీరు అందకపోతే పంటల దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తమ సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాలని కోరాలని సమావేశంలో నిర్ణయించారు.

**సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం** సాగునీటి సమస్య పరిష్కారం కోసం సిరివెళ్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులందరూ సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్ నిర్వహించే స్పందన కార్యక్రమంలో పాల్గొని, సాగునీటి సమస్యపై వినతిపత్రం సమర్పించాలని సమావేశంలో నిర్ణయించారు. రైతుల సమస్యలను అధికారులు పరిశీలించి, పంటలకు అవసరమైన నీటి సరఫరాపై తగిన చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులు కోరారు. ఈ సందర్భంగా సిరివెళ్ల మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఐక్యంగా ముందుకు వచ్చి తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. **సమావేశంలో పాల్గొన్నవారు.** గురజాల శ్రీనివాస్ రెడ్డి,మనోజ్ కుమార్ రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి,వెంకట నాయుడు మోహన్,జిల్లెల్ల జయసింహారెడ్డి,సూర్య నారాయణరెడ్డి,రాముడు, కిషోర్,నడిపి తిరుపాలు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు రెండు సెంట్ల స్థలం






## పేదలకు పట్టాలు వచ్చే దానికోసం పోరాటం ఈనెల 26న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కే రామాంజనేయులు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో ఆరు రోజులుగా చేస్తున్న నిరాహార దీక్షల కు సిపిఐ నగర సహాయ కార్యదర్శి సి మహేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రామాంజనేయులు ఈ శిబిరానికి మద్దతు మరియు యస్ యు సి ఐ జిల్లా నాయకులు కామ్రేడ్ నాగన్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు వెంకటేశ్వర్లు మద్దతు తెలియజేశారు కె .రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరం ఐతున్నప్పటికీ ఇప్పటిదాకా అర్హత ఉన్న ఏ ఒక్క పేదవాడికి రెండు సెంట్ల స్థలం ఇచ్చిన దాఖలాలు కూటమి ప్రభుత్వానికి లేదని పత్రిక ప్రకటనల్లో మాత్రం పేదలకు పట్టాభిషేకం అని గొప్పలు చెప్పుకుంటూ విజయవాడ విశాఖపట్నంలో పేదలకు పట్టాలు ఇచ్చినట్టు పేపర్ ప్రకటనలు మరియు సభలు పెట్టుకొని మురిసిపోతున్న చంద్రబాబునాయుడు మరి కర్నూలు నగరంలో దాదాపు 5,6 సంవత్సరాలుగా ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న పేదలకు ఎందుకు పట్టాలు ఇవ్వడం లేదని విశాఖ విజయవాడ ప్రాంతాలలో ఉన్న వారే ఓట్లు వేసి గెలిపించారా కర్నూలు ప్రజలు ఓట్లు వేయలేదా స్థానిక సంస్థలు ఎన్నికలు వస్తున్నాయని పేపర్ ప్రకటనలు చేయడం ద్వారా మరోసారి ప్రజల్ని మోసం చేయడానికి కూటమి ప్రభుత్వానికి ప్రయత్నిస్తుంది చంద్రబాబు నాయుడు కి పేదల పట్ల చిత్తశుద్ధి ఉంటే నీవు ఇచ్చినటువంటి హామీ రెండు సెంట్ల స్థలాన్ని పేదలకు తక్షణమే ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పటికే ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి అయ్యే ఆరు లక్షల రూపాయలు ప్రభుత్వ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ ఈ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26న జరిగే చలో విజయవాడ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు

ఆరు రోజులుగా సిపిఐ కర్నూల్ నగర సమితి చేస్తున్న ఈ దీక్షలు విజయవంతం కావాలని అధికారులు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో

సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు బిసన్న భద్రకుమార్ చింతల కుమార్ నల్లన్న గిడ్డమ్మ

అశోకు కళాకారులు మాణిక్యం సుంకన్న మధు మరియు మహిళలు పురుషులు అధిక సంఖ్యలో దీక్షలలో పాల్గొన్నారు.

# దసరా సెలవులలో ప్రభుత్వా నియామ నిబంధనలు పాటించని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి

### క్లాస్ పేరుతో తరగతులు నిర్వహిస్తే ఏఐఎస్ఎఫ్ ప్రత్యక్ష ఆందోళనలు నిర్వహిస్తాము ఏఐఎస్ఎఫ్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలో ఉన్న సిఆర్ భవన్ లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు క్లాస్ ల పేరుతో స్కూల్ కాలేజ్ లు లను నడపకూడదని, వారు పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎస్.ఈరేష్ బి.రంగస్వామి మాట్లాడుతూ దసరా సెలవులలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఇఓ, ఆర్ఐఓ చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్నటువంటి పోటీ చదువుల వలన విద్యార్థులు చాలా మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. ఇలాంటి సమయంలో విద్యార్థులకు మానసిక ఒత్తిడి నుంచి దసరా సెలవులలో ఉపశమనం కలిగించేందుకు, ఈ సెలవులు ఉపయోగ పడతాయన్నారు. కానీ ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమా నిబంధనలను తుంగలోదొక్కి సెలవుల్లో కూడా తరగతులు నిర్వహిస్తే, విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత మండల విద్యాశాఖ అధికారులకు ఎంతైనా ఉందన్నారు. కేవలం పేపర్ల ప్రకటనలకు పరిమితం కాకుండా ఈ విషయంలో అధికారులు తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఆయన కోరారు. సెలవుల్లో ప్రైవేట్ విద్యా సంస్థలు తరగతులు నిర్వహించిన విద్యాసంస్థలపై అధికారులు చర్యలు తీసుకోకపోయినా యెడల అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) గా విద్యార్థిని, విద్యార్థులకు అండగా ప్రత్యక్షంగా పాఠశాలలు కళాశాలల ముందు ఆందోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు ఎస్. మునిస్వామి నగర అధ్యక్ష, కార్యదర్శి ఎస్. అభిషేక్, సి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ నారాయణి ప్రత్యంగిరా హోమంలో పాల్గొన్న ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ప్రకాశం జిల్లా పెదారికట్లలోని శ్రీ శ్రీ శ్రీ నారాయణి ప్రత్యంగిర మహాదేవి దేవాలయం నందు, శ్రీ శాంకరీ సేవా ట్రస్ట్ పీఠాధిపతి శ్రీ సద్గురు శాంకరీ అఘోరి మాతాజీ అమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యంగిరా ఎండుమిర పకాయలతో విశ్వశాంతి హోమం కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ , కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.ఈ పవిత్ర హోమం ద్వారా అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

# మాజీ సర్పంచ్ వెంకట సుబ్బమ్మ కుటుంబానికి బుగ్గన పరామర్శ

### కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ ఆర్థిక మంత్రి



**డోన్ - నంది పత్రిక, అక్టోబర్ 10** డోన్ మండలం చిన్న మల్కాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకట సుబ్బమ్మ ఇటీవల మరణించడంతో, ఆమె కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పరామర్శించారు. శనివారం గ్రామానికి వెళ్లిన ఆయన, వెంకట సుబ్బమ్మ కుటుంబ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, ఆయన కుమారులను కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా వెంకట సుబ్బమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఈ కష్ట సమయంలో మనోధైర్యంతో ఉండాలని సూచించారు. కుటుంబానికి జరిగిన నష్టంపై విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రాజకుమార్, డోన్ మాజీ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, సీనియర్ న్యాయవాది నాగభూషణం రెడ్డి, మండల అధ్యక్షుడు సోమేశ్ యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లంపల్లి రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై వెంకట సుబ్బమ్మ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# వివాహ రిసెప్షన్ కు హాజరైన :మాజీమంత్రి బుగ్గన.

**బేతంచెర్లఅక్టోబర్10 ( నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణంలోని అల్లా బకాష్ దర్గా కాలనీకి చెందిన వైసిపి నాయకులు షేక్ హసేన్ వలి ( ఫైల్ మాన్ ) కుమారుడు షేక్ ఇమామ్ హుస్సేన్ వివాహ రిసెప్షన్ (వలిమా)కార్యక్రమం బేతంచెర్ల పట్టణంలోని అల్లా బకాష్ దర్గా కాలనీలో ఉన్న ఇంటి దగ్గర జరిగింది.ఈ వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. మాజీమంత్రి బుగ్గన వెంట నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తుజావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీడైరెక్టర్ ఖాజా హుస్సేన్,శ్రీ మద్దులేటి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ ధర్మ కర్తల మండలి మాజీ చైర్మన్ సిహెచ్. లక్ష్మిరెడ్డి,మండల కన్వీనర్ కుంచ తిరుమలేశ్వరరెడ్డి ,టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్,వైసిపి నాయకులు బ్రహ్మానాయుడు, ఫక్రుద్దీన్, మా భాష, అలీ, మన్సూర్, ఏడుకొండలు తదితరులు హాజరై శనివారం నాడు నూతన వధు వరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.



# సీఐ గారికి అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించిన కాసారపు రవి



**శిరివెళ్ల : (నంది పత్రిక)** నంద్యాల జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షులు కాసారపు రవి శిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి గారికి అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఇటీవల శిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కారణంగా మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు సీఐ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పరిచయ కార్యక్రమం చేసుకున్నారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటం అందించి భారతదేశ అత్యున్నత శక్తివంతమైన ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలన్నారు .పౌరుల ప్రాథమిక హక్కుల పరిరక్షణకు శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. మాల మహానాడు నాయకులు కార్యకర్తలు శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖకు నిత్యం సహకరిస్తామని కాసారపు రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగున ఉన్న పేద ప్రజల అభివృద్ధి సంక్షేమానికై ఎల్లవేళలా కృషి చేస్తామని బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ సామాజిక ఆర్థిక రాజకీయ చైతన్యానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని కాసారపు రవి పిలుపునిచ్చారు.

# చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను విధుల నుంచి వెంటనే తొలగించాలి.

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై. ఎల్లయ్య, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామ్మోహన్ డిమాండ్

**బేతంచెర్ల అక్టోబర్ 10 ( నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణం భారత్ బేకరీ సెంటర్ లో లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు బి. రామాంజనేయులు అధ్యక్షతన సర్ కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వై. ఎల్లయ్య, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.రామ మోహన్, రైతు సంఘం బేతంచెర్ల మండల అధ్యక్షులు సి.మద్దిలేటి స్వామిలు మాట్లాడుతూ ఢిల్లీలో కూర్చున్న జ్ఞానేశ్ కుమార్ సర్ పేరుతో ఓట్లను తొలగించడానికి కుట్ర చేస్తున్నారని అన్నారు. బీహార్ లో 65 లక్షల ఓట్లు తొలగించారని, ఇప్పుడు దేశవ్యాప్తంగా 13.8 కోట్ల ఓట్లు తొలగించే విధంగా ఇదే పద్ధతి కొనసాగిస్తున్నారని విమర్శించారు.మన దగ్గర ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, రేషన్ కార్డు ఉన్నా, మళ్లీ ఫారం-6 లో తాత పుట్టిన సర్టిఫికెట్ తెమ్మంటున్నారని, మన తాత 1940లో పుడితే ఆ సర్టిఫికెట్ ను బ్రిటిషోడు కూడా ఇవ్వలేదని, ఇది పేదోడి ఓటును అడ్డుకోవడానికి పెట్టిన కుట్ర అని అన్నారు.ఇది ఒక్క జ్ఞానేశ్ కుమార్ చేస్తున్నది కాదని, మోడీ, అమిత్ షా, బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు కలిసి చేస్తున్న కుట్ర అని అన్నారు.ఎన్నికల కమిషన్ నియామకంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ను తొలగించి,తమ చెప్పుచేతల్లో ఉండే వారిని తెచ్చుకున్నారని ఆరోపించారు.ఓటు లేకపోతే ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికుడు కనీస వేతనం, రైతుకు గిట్టుబాటు ధర, ఇళ్ల పట్టాలు అడగలేమని, అందుకే మన ఓటును లాక్కుంటున్నారని అన్నారు.జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే తొలగించాలనీ, సర్ పేరుతో తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని ఫారం-6 లో తెచ్చిన దొంగ నిబంధనలు రద్దు చేయాలని,ఎన్నికల కమిషన్ నియామకంలో చీఫ్ జస్టిస్ ను తిరిగి చేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు, రైతుసంఘం నాయకులు,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు , హమాలీ సంఘం నాయకులు కె.రామకృష్ణ, జాకీర్,ఎస్. రామాంజనేయులు,జె. శ్రీనివాసులు, బి.నాగేశ్వరరావు, బాలకృష్ణ, ఎస్.షాల్మియా, రైతులు,కార్మికులు పాల్గొన్నారు.



## చలో లోక్ సభ భవన్ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసుల అరెస్టు.

### కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్.






**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని, ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన చలో లక్నో భవన్ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు సహా విద్యార్థి, యువజన సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని, ఓటర్ల హక్కులను పరిరక్షించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే చర్యలను ఆపాలని, ఓటర్ల హక్కులను పరిరక్షించాలని, అరెస్టులతో ఉద్యమాలను అడ్డుకోలేరని నాయకులు స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై నిరసన తెలిపే హక్కును గౌరవించాలని, అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## హెల్మెట్ ధారణపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్.

### రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించిన ట్రాఫిక్ సీఐ మహమ్మద్ గౌస్.





**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోని పట్టణంలో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ మహమ్మద్ గౌస్ సూచించారు. పట్టణంలో హెల్మెట్ వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు రహదారి ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల సమయంలో తలకు తీవ్రమైన గాయాలు కలిగే ముప్పును తగ్గించవచ్చని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, తమ ప్రాణాలతో పాటు ఇతరుల భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

## కావలిని 'హరిత వనం'గా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

### కావలిలో 30 వేల మొక్కలు నాటే బృహత్తర యజ్ఞం: ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

### స్వచ్ఛమైన ఆహారం.. పచ్చని పర్యావరణమే ఆరోగ్యం: ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి






**కావలి ప్రతినిధి అక్టోబర్ 10 నంది పత్రిక** ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు స్వచ్ఛమైన పర్యావరణం ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరమని కావలి శాసన సభ్యులు కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కావలిని సుందరమైన హరిత పట్టణంగా మార్చేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా 30 వేలకు పైగా మొక్కలు నాటేందుకు బృహత్తర ప్రణాళిక సిద్ధం చేశామని ఆమె ప్రకటించారు. శనివారం పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి కల్యాణ మండపంలో "కాంత్ ఫౌండేషన్ చైర్మన్ కుందా చంద్రకాంత్ రెడ్డి" ఆధ్వర్యంలో హెల్త్ & హాండ్స్ వ్యవస్థాపకులు ఎం సి వి ప్రసాద్‌తో నిర్వహించిన ఈట్ రైట్ లైవ్ వెల్ " అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రస్తుత యాంత్రిక జీవనంలో సరైన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య స్పృహ పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం నింపేందుకు ఇలాంటి సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. మానసిక, శారీరక ఆరోగ్యం మనం తినే ఆహారంతో పాటు పీల్చే స్వచ్ఛమైన గాలిపైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. అందువల్ల పట్టణంలో పచ్చదనం పెంచేందుకు 30 వేల మొక్కల నాటే కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభిస్తున్నామని, ఈ మహత్కార్యంలో యువత, స్వచ్ఛంద సంస్థలు, పట్టణ ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంత్ ఫౌండేషన్ ప్రతినిధులు, రోటరీ క్లబ్ సభ్యులు, స్థానిక ప్రముఖులు మరియు ప్రజలు పాల్గొన్నారు.




## డాక్టర్ కాటసాని రామలింగారెడ్డి స్పోర్ట్స్ క్లబ్స్ ఏర్పాటు

### కాటసాని కుమ్ముదారెడ్డి ...



**ఆళ్లగడ్డ ప్రతినిధి,**,ఆళ్లగడ్డ పట్టణం లో వైద్యునిగా అంకల్ రెడ్డి బీఈడీ, డిగ్రీ, హై స్కూలు, టిటిసి విద్యాసంస్థల నిర్మాత , రాజకీయ నాయకునిగా ఆళ్లగడ్డ మున్సిపాలిటీ అభివృద్ధికి విశేష కృషి చేసి ఎంతోమందికి మార్గదర్శక నిలబడిన కీర్తిశేషులు స్వర్గీయ డాక్టర్ కాటసాని రామలింగారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమార్తె కాటసాని కుముదారెడ్డి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణంలోని అంకాల రెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల ఆవరణంలో స్పోర్ట్స్ క్లబ్స్ ను ఏర్పాటు చేయనున్నారని కుముదారెడ్డి తెలియజేశారు. క్లబ్స్ లో అథ్లెటిక్స్ క్లోబ్స్ ఫుట్బాల్ క్లోబ్స్ క్రికెట్ క్లోబ్స్ ను ఏర్పాటు చేసి 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు విశేష అనుభవం గల కోచ్ సమక్షంలో సెలక్షన్స్ నిర్వహించి వారికి క్రీడలలో ఉచితంగాశిక్షణఇప్పించడం జరుగుతుందని ఆమెతెలిపారు. ప్రస్తుతంఉద్యోగ అవకాశాలలో విద్య తో పాటు క్రీడలలో కూడా రిజర్వేషన్లు ఉన్నాయని కావున క్రీడలలో ఆసక్తి కలిగిన విద్యార్థులు ఉచితంగా శిక్షణ తీసుకొని ఉన్నత శిఖరాలకుఎదగాలని కాటసాని కుముదా రెడ్డి పిలుపునిచ్చారు. క్లబ్స్ యొక్క ఆర్గనైజేషన్ , మరియు అడ్మినిస్ట్రేషన్ కోచ్ డిపి సుబ్బారాయుడు ఎం. గురుస్వామి సమక్షంలో జరుగుతుందని డాక్టర్ , కాటసాని రామలింగారెడ్డి కుమార్తె కాటసాని కుముదా రెడ్డి తెలిపారు .కోచ్ డిపి సుబ్బారాయుడు మాట్లాడుతూ,. అక్టోబర్ 25 నుంచి 30వ తేదీ మధ్యల అథ్లెటిక్స్, ఫుట్బాల్, క్రికెట్ సంబంధిత డిప్లమా చీxూ కోచ్ ల సమక్షంలో సెలక్షన్స్ నిర్వహిస్తామన్నారు.

## ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలి.

### ఢిల్లీలో పోరాటానికి సంఘీభావంగా పాండవగల్‌లో ప్రజా సంఘాల నిరసన.




**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఢిల్లీలో జరిగిన పోరాటానికి సంఘీభావంగా ఆదోని మండలం పాండవగల్ గ్రామంలో ప్రజా సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్‌ను ఎన్నికల విధుల నుంచి తొలగించాలని, తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఆదోని మండల అధ్యక్షుడు జె. రామాంజనేయులు, నాయకులు కే. పాండురంగ, ఎస్. అనీఫ్ మాట్లాడుతూ ఎన్నికల అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసనలో సీపీఎం అనుబంధ సంఘాలైన సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, డీవైఎఫ్ఐ నాయకులు పాల్గొని తమ డిమాండ్లను వినిపించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కే. పాండురంగ, ఎస్. అనీఫ్, కే. ఈరన్న, కే. నర్సిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే. కృష్ణ, వై. తాయన్న, రైతు సంఘం నాయకులు ఎన్. హనుమంతు, కే. భీమా, కే. హనుమంతరెడ్డి, డీవైఎఫ్ఐ నాయకులు ఎల్. ఓంకార, కే. నాగరాజు, కే. రమేష్, ఎస్. మాభాష తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధి మా ధ్యేయం

### ఆళ్లగడ్డలో అభివృద్ధి పనులకు శ్రీకారం

### ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 10, నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలో 3 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి, 70 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శనివారం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు బృందావన్ కాలనీలో తొమ్మిది రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో ఆళ్లగడ్డ మున్సిపాలిటీకి హ్యామ్ పథకం కింద రూ.21 కోట్ల నిధులు లభించాయన్నారు. వీటితో రోడ్లు, కాలువలతో పాటు మున్సిపల్ భవనానికి రూ.3 కోట్లు, పార్కు అభివృద్ధికి రూ.2.5 కోట్లు, టిడ్కో ప్రాంత అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు. ఎంవీ నగర్, వీవర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో కూడా అభివృద్ధి పనులు పూర్తవుతున్నాయని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చేసిన అభివృద్ధినే ప్రజల ముందుంచి ఓట్లు కోరుతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పిచ్చుల మల్లేశ్వర్ రెడ్డి, ఏపీపీ శివప్రసాద్, దస్తగిరి ,బ్యాంకు బాలిరెడ్డి మాజీ కౌన్సిలర్ హుస్సేన్ భాష కాలనీవాసులు టిడిపి నాయకులు కార్యకర్తలు భూమా అభిమానులు పాల్గొన్నారు.





## యువతకు నైపుణ్య శిక్షణ.. ప్రజలకు తాగునీటి సదుపాయం





### కొండపల్లిలో రూ.90 లక్షలతో రెండు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ఆర్‌సీఎం కాలనీలో రూ.50 లక్షలతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్.. 1 నుంచి 4వ వార్డుల్లో రూ.40 లక్షలతో తాగునీటి పైపులైన్లు

### -మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు

**ఎన్టీఆర్ జిల్లా, కొండపల్లి, బ్యూరో చీఫ్ అక్టోబర్ 10: నంది పత్రిక** యువత నైపుణ్యాభివృద్ధికి తోడ్పాటునందించడంతోపాటు, ప్రజలకు మెరుగైన తాగునీటి సదుపాయాలు కల్పించే లక్ష్యంతో కొండపల్లి మున్సిపాలిటీలో రెండు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం సాయంత్రం ఆర్‌సీఎం కాలనీలో డి.ఎం.ఎఫ్ నిధులు రూ.50 లక్షలతో నిర్మించనున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవనానికి, మున్సిపాలిటీలోని 1 నుంచి 4వ వార్డుల్లో డి.ఎం.ఎఫ్.టి నిధులు రూ.40 లక్షలతో చేపట్టనున్న తాగునీటి పైపులైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

**యువత భవిష్యత్తుకు నైపుణ్య శిక్షణ** ఆర్‌సీఎం కాలనీలో డి.ఎం.ఎఫ్ నిధులు రూ.50 లక్షలతో నిర్మించనున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ఉపయోగపడనుంది. మారుతున్న ఉపాధి రంగాలకు అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఇటువంటి కేంద్రాలు దోహదపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువత సామర్థ్యాలను అభివృద్ధి చేసి, వారి భవిష్యత్తుకు తోడ్పడే కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు.

**నాలుగు వార్డుల్లో తాగునీటి పైపులైన్ల నిర్మాణం** కొండపల్లి మున్సిపాలిటీలోని 1, 2, 3, 4వ వార్డుల్లో డి.ఎం.ఎఫ్.టి నిధులు రూ.40 లక్షలతో తాగునీటి పైపులైన్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఈ పనుల ద్వారా ఆయా వార్డుల్లో తాగునీటి సరఫరా సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

**నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి** రెండు అభివృద్ధి పనులను నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, నాణ్యతలో రాజీ పడకుండా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టే పనులు దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించేలా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) గారు, తదితరులు పాల్గొన్నారు.





# బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలు సామాజిక న్యాయానికి నిదర్శనం





## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపిన పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న

**విజయవాడ బ్యూరో చీఫ్ అక్టోబర్ 10 నంది పత్రిక** విజయవాడ గాంధీ నగర్ శ్రీ రామ ఫంక్షన హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అభినందనలు తెలియజేస్తూ, పాలాభిషేకం నిర్వహించి అనంతరం విస్తృత స్థాయి సమావేశంలో జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుద్ధా వెంకన్న పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న మాట్లాడుతూ...** "స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే నిర్ణయం బీసీల రాజకీయ ప్రాతినిధ్యానికి ఎంతో కీలకమైన అంశం. సమాజంలో వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని మేము స్వాగతిస్తున్నాం.బీసీల అభ్యున్నతి, ఆత్మగౌరవం, రాజకీయ సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రాధాన్యతనిస్తూ వచ్చింది. బీసీలకు సముచితమైన అవకాశాలు కల్పించడం ద్వారా వారు స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా ఎదిగి, తమ ప్రాంతాల అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి మార్గం సుగమం అవుతుంది.బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాం. బీసీల సంక్షేమం, అభివృద్ధి కి రాజకీయం గా తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బీసీలకు న్యాయం జరిగేలా, అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయ అవకాశాల గురించి అవగాహన కల్పించేలా కృషి చేయాలి" అని బుద్ధా వెంకన్న సూచించారు. ఈ సమావేశంలో నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ కే నాగుల్ మీరా, గ్రంథాలయ చైర్మన్ ఎమ్మెస్ బేగ్, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర రావు, ఎస్.కె ఆశ, సుఖాసి కిరణ్, మాజీ కార్పొరేటర్లు హబీబుల్లా, ఉమ్మడి చంటి, కొట్టేటి హనుమంతరావు, గుర్రంకొండ మరియు వివిధ డివిజన్ల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రాజకీయ సాధికారతే టీడీపీ లక్ష్యం.. 34 శాతం ప్రాతినిధ్యం కల్పించి తీరుతాం

### స్థానిక ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేస్తాం : గద్దె అనురాధ



**విజయవాడ బ్యూరో చీఫ్ అక్టోబర్ 10 నంది పత్రిక** బీసీలకు రాజకీయ సాధికారత కల్పించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ నేడొక ప్రకటనలో స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న కూటమి ప్రభుత్వ ప్రయత్నానికి సుప్రీంకోర్టు తీర్పుతో ఆటంకం ఏర్పడినప్పటికీ, పార్టీ పరంగా బీసీలకు 34 శాతం ప్రాతినిధ్యం కల్పించి తీరుతామని చంద్రబాబు ప్రకటించడం బీసీల పట్ల టీడీపీకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉండగా, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అవి సుమారు 24 శాతానికి తగ్గాయని, దీంతో బీసీలు రాజకీయంగా తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. బీసీలకు గతంలో జరిగిన నష్టాన్ని సరిదిద్ది, వారికి రాజకీయంగా మరిన్ని అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్ల పునరుద్ధరణకు చర్యలు చేపట్టిందని వివరించారు. సుప్రీం కోర్టు తీర్పు పరిణామాల నేపథ్యంలో బీసీలకు రాజకీయంగా న్యాయం చేయాలన్న లక్ష్యంతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ తరఫున 34 శాతం సీట్లు కేటాయిస్తామని ప్రకటించడం హర్షణీయమని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే బీసీల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని, దివంగత ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు నాయుడు వరకు బీసీలకు రాజకీయ, సామాజిక గుర్తింపు కల్పించేందుకు పార్టీ నిరంతరం కృషి చేస్తోందని గద్దె అనురాధ అన్నారు. బీసీలకు పదవులు, అవకాశాలు కల్పించడంతో పాటు వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉందని తెలిపారు. బీసీలు కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా, పాలనలో భాగస్వాములుగా ఎదగాలన్నదే టీడీపీ ఆకాంక్ష అని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత ప్రాధాన్యత కల్పించి, వారి రాజకీయ ఎదుగుదలకు అండగా నిలుస్తామని ఆమె స్పష్టం చేశారు.

## గఫూర్ కుటుంబాన్ని పరామర్శించిన కాటసాని



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలు మాజీ ఎమ్మెల్యే యంఏ. గఫూర్ పి నిర్మల కుమారుడు పీవీ కిరణ్ అమెరికాలో గుండెపోటుతో మృతి చెందారన్న విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి కర్నూలులోని గఫూర్ నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పీవీ కిరణ్ అకాల మరణం పట్ల కాటసాని రామభూపాల్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో గఫూర్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## కనుల పండుగగా ఆంజనేయస్వామి పూజ ఉత్సవాలు.



**నంది పత్రిక ఆత్మకూరు..** ఈ నాటి మహాలయపక్ష అమావాస్య సందర్భంగా ఆత్మకూరు శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయమునందు ప్రత్యేక పూజా ఉచిత భోజన కార్యక్రమంలో జరిగినవి .ఈ కార్యక్రమములో పాల్గొనుట వలన పితృదేవతల అనుగ్రహము మరియు స్వామివారి కృపాకటాక్ష వీక్షణములు మీపై ఉండును. కార్యక్రమం లో మొదలై సామూహికంగా మహిళలచే కుంకుమార్చన, 13 రకాల నక్షత్ర హారతులు మరియు మంగళ హారతి కార్యక్రమంనిర్వహించబడింది . మరియు భక్తులందరికీ అల్పాహార విందు రాత్రి 12 గంటలకిమహామంగళహారతి నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమంలో హిందువులు ఆంజనేయస్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జైశ్రీరామ్ జై హనుమాన్

## దసరా ఉత్సవాల సందర్భంగా ఆనవాయితీ ప్రకారం అమ్మవారికి మొట్టమొదటి పట్టు వస్త్రాలు సమర్పించిన నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు దంపతులు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో చీఫ్ అక్టోబర్ 10 నంది పత్రిక** విజయవాడ నగరంలో ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో .11.వ తేదీ నుండి ది.20.వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేడుకలను పురస్కరించుకుని పోలీస్ వారి ఆడపడుచు అయిన అమ్మవారికి అనాదిగా వస్తున్న అనవాయితీ ప్రకారం సాంప్రదాయ నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు కుటుంబ సమేతంగా 10.వ తేదీ శనివారం సాయంత్ర సమయంలో శ్రీ కనకదుర్గ అమ్మవారికి చీరా, సారెను సమర్పించడం జరిగింది. ఈ నేపథ్యంలో ముందుగా పోలీస్ కమీషనర్ దంపతులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలోని రావి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మేళతాళాలతో అంగరంగ వైభవముగా ఊరేగింపుతో అమ్మవారికి చీర, సారెను తీసుకుని శ్రీ కనకదుర్గ గుడికి వెళ్ళగా, ఈ.ఓ. శీనానాయక్ మరియు ఆలయ వైదిక కమిటీ వారు నగర పోలీస్ కమీషనర్ దంపతులను సాదరంగా ఆహ్వానం పలికి పరివేట్టంతో వేద పండితుల మంత్రొచ్చారణల నడుమ నగర పోలీస్ కమిషనర్ కుటుంబ సమేతంగా అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తో పాటు, పశ్చిమ డి.సి.పి. జి.రామ కృష్ణ , ఏ.డి.సి.పి.లు, ఎ.సి.పి. ఎన్.వి.దుర్గా రావు ఏ.సి.పి.లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ గుణరాం ఇనస్పెక్టర్లు, ఎస్.ఐలు మరియు పోలీస్ అధికారులు, వారి కుటుంబ సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## రూ.1.29 కోట్లతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ప్రారంభం ప్రజలకు విద్యుత్ తిప్పలు లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: చీఫ్ విప్ జీవీ

**గుంటూరు బ్యూరో చీఫ్ అక్టోబర్ 10 నంది పత్రిక** వినుకొండ పట్టణంలో రూ.1.29 కోట్ల వ్యయంతో అందుబాటులోకి తెచ్చిన నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రారంభించారు.తిమ్మాయపాలెం రోడ్డులో రూ.1.10 కోట్లతో నిర్మించిన విద్యుత్ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు, 23వ వార్డులో రూ.10 లక్షలు, 31వ వార్డు రెడ్డినగర్‌లో రూ.9.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఆయన ప్రారంభించారు. జీవీ మాట్లాడుతూ... ప్రజలకు ఎటువంటి విద్యుత్ సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పలుమార్లు కరెంట్ బిల్లులు పెంచి ప్రజలపై తీవ్ర భారం మోపారని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్ , నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బుడమేరు కాలువలో విస్తృతంగా పరిశుభ్రత కార్యక్రమాలు





**విజయవాడ బ్యూరో చీఫ్ ఫ్ అక్టోబర్ 10 నంది పత్రిక** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల గ్లోరీ సూచనలతో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం బయాలజిస్ట్ సూర్యకుమార్ నాయక్ ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి పేట, అమరావతి కాలనీ ప్రాంతాల్లోని బుడమేరు కాలువలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బయాలజిస్ట్ సూర్యకుమార్ నాయక్ మాట్లాడుతూ, స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా నగరంలోని బందర్, రైవస్, ఏలూరు, బుడమేరు కాలువల్లో క్లీనింగ్ వాటర్ బాడీస్ కార్యక్రమం కింద విస్తృతంగా పరిశుభ్రత పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కాలువల్లో పేరుకుపోయిన తేలియాడే వ్యర్థాలు, గుర్రపుడెక్క మొక్కలను తొలగిస్తూ నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కాలువలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా పరిసరాల పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు దోమల వ్యాప్తిని నియంత్రించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నగర ప్రజలు కూడా కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా సహకరించాలని కోరారు.



## సరస్ మేళాలో వాడుక నీరు ప్రవహించేందుకు ప్రత్యేక డ్రైనేజ్ వ్యవస్

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ బ్యూరో చీఫ్ అక్టోబర్ 10 నంది పత్రిక** అక్టోబర్ 13, 2026 నుండి జరిగే జాతీయ స్థాయి సరస్ మేళాలో వివిధ రాష్ట్రాల నుండి ప్రజలు భారీ ఎత్తున పాల్గొనే అవకాశాలు ఉన్నందున వారు వాడుకునే నీరు ఆ ప్రాంగణంలోని స్తంభించిపోయి, ఎటువంటి అనారోగ్యమైన వాతావరణం కలగకుండా ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థను స్థాపించి వాడుకనీరు సజావుగా ఎప్పటికప్పుడు తొలగించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. శనివారం ఉదయం భవానిపురంలో జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసే సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, సందర్శకులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా వినియోగించిన నీరు సక్రమంగా ప్రవహించేలా ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, మరోవైపు పేరుకుపోయిన వ్యర్థాలను నిరంతరం తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్పష్టం చేశారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సి.హెచ్. నిర్మల గ్లోరీ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి. అన్నపూర్ణ, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన తదితరులు పాల్గొన్నారు.



## జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించే వరకు రోజూ నిరసనలు.. సీజేపీ సంచలన ప్రకటన!

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించే వరకు రోజూ ఢిల్లీలోని జంతర్‌మంతర్‌కు ర్యాలీగా వెళ్తామని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ), పలు విద్యార్థి సంఘాలు ప్రకటించాయి. శనివారం ఢిల్లీలో 1,500 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశాయి. ఓట్ల చోరీ, అధికార బీజేపీతో కుమ్మక్కయ్యారన్న ఆరోపణలపై జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని లేదా ఆయనను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాయి.

# దసరా బందోబస్తు సందర్భంగా వివిధ జిల్లాల నుండి విధులు నిర్వహించడానికి వచ్చిన సిబ్బంది మరియు అధికారులకు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు దిశానిర్దేశం






## ప్రశాంత వాతావరణంలో సామాన్య భక్తులు అమ్మవారి దర్శనం చేసుకోవడమే లక్ష్యంగా పటిష్టమైన బందోబస్తు.

**విజయవాడ బ్యూరో చీఫ్ అక్టోబర్ 10 నంది పత్రిక**

ఆదివారం .11వ తేదీ నుండి ది.20.వ తేదీ వరకు విజయవాడ నగరంలో అత్యంత వైభవంగా జరిగే దసరా శరన్నవరాత్రులు మరియు విజయవాడ ఉత్సవ్ 2.0, పున్నమి ఘాట్‌లో జరుగు జాతీయ సరస్ మేళా కార్యక్రమాలకు రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా తెలంగాణా,కర్నాటక ప్రాంతాల నుండి అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తారు. ఈ నేపథ్యంలో నగరానికి విచ్చేసే భక్తులు మరియు యాత్రికుల భద్రత దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆధ్వర్యంలో అత్యాధునిక టెక్నాలజీని ఆధారంగా చేసుకుని ప్రణాళికాబద్ధంగా సుమారు 3130 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది.ఈ క్రమంలో నగర పోలీస్ కమీషనర్ టెక్నాలజీకి అత్యంత ప్రాధాన్యమిస్తూ వినూత్న ప్రణాళికలతో బూమ్ బ్యారియర్లు, యాక్సెస్ కంట్రోలర్స్ ఏర్పాటు క్షేత్రస్థాయి పరిశీలన కోసం దాదాపు 30 డ్యాష్‌బోర్డులతో అధునాతన కంట్రోల్ రూమ్, క్యూలైన్లలో భక్తుల కదలికలు, పార్కింగ్ స్థలాలు, ఏపీఎస్ఆర్టీసీ మరియు రైల్వే ప్రయాణికుల రద్దీని ఏఐ కెమెరాలు, డ్రోన్లు, ఏఎన్‌పిఆర్ ( ఏ ఎన్ పి ఆర్) సిస్టమ్ మరియు డిజిటల్ ట్విన్స్ పరిజ్ఞానంతో నిరంతరం పర్యవేక్షిస్తారు. మొత్తం టెంపుల్ పరిసర ప్రాంతాలలో 40 పార్కింగ్ పాయింట్లను ఏర్పాట్లు చేయడం జరిగింది. గతంలో రెండు హోల్డింగ్ ఏరియాలు మాత్రమే ఉండేవి ఈ సారి అదనంగా మూడో హోల్డింగ్ ఏరియాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ హోల్డింగ్ ఏరియాలలో ఎల్.ఈ.డి.స్క్రీన్స్ ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు, దర్శనానికి ఎంత సమయం పడుతుంది తెలుసుకునే విధంగా ఈసారి క్రౌడ్ అనలిటిక్స్‌కు ప్రాధాన్యమిస్తూ భక్తుల రద్దీని, సంఖ్యను గణించడానికి 70కి పైగా అనలైటికల్ కెమెరాలను అమర్చి నిరంతర సమగ్ర ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవడం జరిగింది. సామాన్య భక్తుల సౌకర్యార్ధం ఓం టర్నింగ్ సమీపంలో ఎటువంటి వాహనాల పార్కింగ్ కు అనుమతి లేదు. కేవలం పాస్ ఉన్న వాహనాలు ఓం టర్నింగ్ వరకు వెళ్ళి అక్కడ డ్రాప్ చేసిన అనంతరం క్రిందకు వచ్చేయాలి. డ్రాప్ మరియు పికప్ పాస్ లు ఉన్న వాహనాలు మాత్రం ఓం టర్నింగ్ వరకు వెళ్ళి అక్కడ డ్రాప్ చేసిన అనంతరం క్రిందకు వచ్చేయాలి తరువాత రెండో సారి పైకి వెళ్ళి పిక్ అప్ చేసుకోవాలి. అంతేగాని ఓం టర్నింగ్ సమీపంలో ఎక్కడా పార్కింగ్ చేయరాదు.పోలీస్, దేవాదాయ, మున్సిపల్, రెవెన్యూ మరియు ఇతర శాఖల సిబ్బంది అత్యంత సమన్వయంతో, జై భవాని స్ఫూర్తితో పనిచేసి ఉత్సవాలను దిగ్విజయం చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది.

**సామాన్య భక్తుల దర్శన మార్గం:** రైల్వే స్టేషన్‌లో రైలు దిగిన తర్వాత భక్తులు నడుచుకుంటూ లేదా ఆటోలో గద్దబొమ్మ సెంటర్ వరకు వస్తారు. అక్కడ నుండి అమ్మవారి దర్శనం నిమిత్తం ఫ్లైఓవర్ పక్కనున్న సర్వీస్ రోడ్డు ద్వారా నడుచుకుంటూ వచ్చి, వినాయక టెంపుల్ వద్ద ఉన్న క్యూ లైన్‌లో ప్రవేశిస్తారు. క్యూ లైన్ గుండా ఓం టర్నింగ్ మీదుగా ఆలయం లోపలికి వెళ్లి ఉచిత దర్శనం చేసుకుంటారు. అదేవిధంగా కుమ్మరిపాలెం వైపు నుండి వచ్చేవారు: కుమ్మరిపాలెం టోల్‌గేట్, దుర్గాఘాట్ అండర్ పాస్ మీదుగా పైకి వచ్చి టోల్‌గేట్ ఓం టర్నింగ్ మీదుగా ఆలయం లోపలికి వెళ్లి ఉచిత దర్శనం చేసుకుంటారు.

**అమ్మవారి దర్శనం ముగిశాక** రావిచెట్టు, శారీ కౌంటర్ మీదుగా శివాలయం వైపు - శివాలయం మెట్ల ద్వారా కిందకు దిగి రాయబార మంటపం, అన్నదానం వైపు వెళ్తారు. అన్నప్రసాదం స్వీకరించిన తర్వాత ప్రసాదం కౌంటర్ వద్ద లడ్డూలు తీసుకుని, కనకదుర్గా నగర్- రథం సెంటర్ - వినాయక టెంపుల్ రోడ్డు మీదుగా బయటకు వెళ్తారు.

వృద్ధులు మరియు వికలాంగుల మార్గం: వృద్ధులు మరియు వికలాంగులు కుమ్మరిపాలెంలోని టీటీడీ ఖాళీ ప్రదేశం వద్దకు చేరుకుంటారు. అక్కడ నుండి ప్రత్యేక బస్సుల ద్వారా టెంపుల్ పైకి తీసుకు వెళతారు అక్కడ నుండి దర్సనం అనంతరం వారిని అదే వాహనాలలో టీటీడీ ఖాళీ ప్రదేశం వద్ద దించుతారు

**బందోబస్త్ సిబ్బందికి దిశానిర్దేశం:** దసరా బందోబస్తు సందర్భంగా వివిధ జిల్లాల నుండి విధులు నిర్వహించడానికి వచ్చిన సిబ్బంది మరియు అధికారులకు గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ పరిదిలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు నిర్వహించిన సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు దసరా బందోబస్త్ విధులపై పలు మార్గదర్శకాలు, సూచనలు మరియు సలహాలను అందించి దిశానిర్ధేశం చేయడం జరిగింది.

పోలీసులు ప్రశాంతంగా, చిరునవ్వుతో సేవా భావంతో ప్రవర్తించాలి. ఆగ్రహం, చిరాకులకు తావివ్వకూడదని, అందరి వద్ద విధిగా విజిలింగ్ పద్ధతులు అందుబాటులో ఉండాలి. రికార్డెడ్ వాయిస్ ఉన్న మెగాఫోన్ల ద్వారా భక్తులకు మార్గదర్శనం చేయాలని, దేవస్థాన సిబ్బంది, పూజారులు, ఇతర శాఖల అధికారులతో ఎటువంటి ఘర్షణలకు తావివ్వకుండా సమన్వయంతో పనిచేయాలని, విధుల అనంతరం వీలైతే సాధారణ భక్తులతో పాటు క్యూ లైన్లలో వెళ్లి దర్శనం చేసుకోవాలని, ప్రజలతో మమేకమై వారి ఫీడ్‌బ్యాక్ తెలుసుకోవాలని సూచించారు. మూడు షిఫ్టుల వారీగా నిర్వహించే విధుల్లో ఖచ్చితమైన సమయపాలన పాటించాలని తెలిపారు. బందోబస్తులో ప్రధానపాత్ర వహించే సెకార్డ్ ఇన్ ఛార్జ్ లు అప్పటికప్పుడు జరిగే సంఘటనలను అంచనా వేసి చురుగ్గా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా కమాండ్ కంట్రోల్ నుండి సి.సి.కెమెరాల ద్వారా పర్యవేకించడం జరుగుతుంది. కావున అప్రమత్తంగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలని తెలియజేసారు. ఈ సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తో పాటు డి.సి.పి.లుకృష్ణ కాంత్ పటేల్ షిరిన్ బేగం ఐ.పి.ఎస్.గారు, తిరుమలేశ్వర రెడ్డి కె.జి.వి.సరిత, లక్ష్మి నారాయణ, కృష్ణ ప్రసన్న రామకృష్ణ ఆనందరెడ్డి , ఏ.డి.సి.పి.లు, అడిషనల్ ఎస్.పి.లు, ఏ.సి.పి.లు, ఇనస్పెక్టర్లు, ఎస్.ఐలు మరియు బందోబస్తు విధులకు హాజరైన పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు



# యాస్. యానాం , ఆంధ్ర గోవా కోకో బీచ్‌లో శ్రమదానం చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు , చైతన్య గ్రూప్ చైర్మన్ చైతన్య రాజు గారు





**అమలాపురం బ్యూరో చీఫ్ అక్టోబర్ 10 నంది పత్రిక** ఆంధ్ర గోవా కోకో బీచ్‌లో 'స్వచ్ఛ బీచ్' కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న కిమ్స్ హాస్పిటల్ కి చెందిన 3,600 మంది విద్యార్థులు, సిబ్బంది

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవను అభినందించిన ఎమ్మెల్యే.. బీచ్‌లో త్వరలో కార్ ఇన్, క్రికెట్ స్టేడియం, వాచ్ టవర్ ఏర్పాటుకు చర్యలు

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, ఎస్. యానాంలోని ప్రసిద్ధ లి ఆంధ్రా గోవా కోకో బీచ్' వేదికగా శనివారం ప్రతిష్టాత్మకమైన 'స్వచ్ఛ బీచ్' కార్యక్రమం అత్యంత ఘనంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది చైతన్య గ్రూప్ చైర్మన్ చైతన్య రాజు మరియు కిమ్స్ ఎండీ రవి వర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహా ప్రచార కార్యక్రమంలో సుమారు 3,600 మంది విద్యార్థులు, సిబ్బంది పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాలుపంచుకున్నారులి . ఈ కార్యక్రమంలో అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు స్వయంగా శ్రమదానంలో పాల్గొని, బీచ్‌ను పరిశుభ్రం చేశారులి . విద్యార్థులు మరియు సిబ్బందితో కలిసి బీచ్‌లోని తడి చెత్త మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందజేశారు.ఈ శ్రమదాన కార్యక్రమానికి ముందు, నిత్య విద్య, ఒత్తిడితో సతమతమయ్యే కిమ్స్ విద్యార్థులు మరియు సిబ్బందికి కాస్త మానసిక ప్రశాంతతను అందించేలా ప్రత్యేక ఏర్పాటు చేశారు. సినీ మ్యూజికల్ బ్యాండ్ ఆర్కెస్ట్రాలో సినీ పాటలతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ వినోద కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ.** విద్యార్థుల కోసం ఇలాంటి వినోద కార్యక్రమాలను ప్రతి మూడు నెలలకొకసారి ఈ బీచ్‌లో నిర్వహించాలని, బీచ్‌ను పరిశు భ్రంగా ఉంచుతూ విద్యార్థులకు నిరంతరం ఉత్సాహాన్ని అందించాలని చైతన్య రాజు ని కోరారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఉత్సాహాన్ని, క్రమశిక్షణను ఎమ్మెల్యే ఆనందరావు మనసారా ప్రశంసించారు. రాష్ట్రంలో ప్రజానీకం శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా కొనియాడారులి .అమలాపురం ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేసే దిశగా త్వరలోనే ఈ ఆంధ్రా గోవా కోకో బీచ్‌లో కార్ ఇన్, క్రికెట్ స్టేడియం, మరియు వాచ్ టవర్ లను నిర్మించనున్నట్లు గౌరవ ఎమ్మెల్యే గారు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా స్థానిక యువతకు, పర్యాటకులకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ప్రముఖులు, ఉపాధ్యాయులు, పారిశుధ్య సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం!





## నందిగామలో ఆరు జి +1 కమ్యూనిటీ హాళ్ల మంజూరు.. సామాజిక వర్గాల అభ్యున్నతికి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మరో ముందడుగు! ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, ప్రధాని మోదీ, ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, ఎమ్మెల్యే సౌమ్య కు కృతజ్ఞతలు ప్రజలు.

**నందిగామ బ్యూరో చీఫ్ అక్టోబర్ 10 నంది పత్రిక** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అందుకు నందిగామలో ఆరు జి +1 కమ్యూనిటీ హాళ్ల మంజూరే నిదర్శనమని ఆయా సామాజిక వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నందిగామ పట్టణంలోని వివిధ వార్డుల్లో ఆరు కమ్యూనిటీ హాళ్లు మంజూరు కావడంతో ఆయా సామాజిక వర్గాల ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆరు కమ్యూనిటీ హాళ్లు.. ఆరు సామాజిక వర్గాలకు ప్రయోజనం నందిగామ పట్టణంలోని అనాసాగరండీవీఆర్ కాలనీ పాత 19వ వార్డులో కాపు సామాజిక వర్గానికి ఒకటి, కరెంటు పనివారికి మరొకటి; డీవీఆర్ కాలనీ 17వ వార్డులో మత్స్యకారులు (యానాది వర్గం వారికి), రజక సామాజిక వర్గాలకు ఒక్కొక్కటి; 18వ వార్డులో వడ్డెర, నాయి బ్రాహ్మణ సామాజిక వర్గాలకు ఒక్కొక్కటి చొప్పున మొత్తం ఆరు ++1 కమ్యూనిటీ హాళ్లు మంజూరయ్యాయి.ఈ భవనాలు ఆయా సామాజిక వర్గాల సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు, ఇతర అవసరాలకు ఉపయోగపడనున్నాయి. తమకు ప్రత్యేకంగా కమ్యూనిటీ హాళ్లు మంజూరు కావడంపై ఆయా వర్గాల ప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు.

**హామీ నుంచి అభివృద్ధి వరకు..**

**సౌమ్య చొరవకు ప్రశంసలు** ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని గుర్తుంచుకుని, దానిని కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని , ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆయా సామాజిక వర్గాల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, అన్ని సామాజిక వర్గాలకు సముచిత ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చూపుతున్న చొరవను వారు ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాకుండా, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజల నమ్మకమే మా బాధ్యత.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే లక్ష్యం! అనే నినాదంతో నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులు

## తమకు న్యాయం చేయాలి అని కాటసాని రామభూపాల్ రెడ్డిని కలిసిన పాలకొలను రైతులు



**కర్నూలు సిటీ నంది పత్రిక** ఓర్వకల్లు మండలం పాలకొలను గ్రామంలో నకిలీ కుసుమ విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తూ పాలకొలను గ్రామానికి చెందిన రైతులు వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డిని కలిశారు. నందికొట్కూరుకు చెందిన ఓ విత్తనాల వ్యాపారి పాలకొలను గ్రామానికి వచ్చి, రైతులను నమ్మించి కుసుమ విత్తనాలను విక్రయించారని రైతులు తెలిపారు. అయితే విత్తనాలు విత్తిన తర్వాత మొలకెత్తకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబంధిత వ్యాపారిని సంప్రదించినప్పటికీ స్పందన లేకపోవడంతో, తమకు న్యాయం జరిగేలా చూడాలని కాటసాని రామభూపాల్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయాన్ని నమ్ముకుని పెట్టుబడులు పెట్టిన రైతులు నకిలీ విత్తనాల కారణంగా నష్టపోతే వారి పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై స్పందించి, తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా వైఎస్సార్‌సీపీ యాక్టివిటీ సెక్రటరీ పాలకొలను రమేష్, రైతులు నర్రా లాజర్, షేక్ ఇష్మాల్, కురువ నాగేశ్వరరావు, కురువ జయరాముడు, ఆవుల మద్దయ్య, మహబూబ్ భాష, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని బి.సి.ల పాలిటి శని గ్రహం జగన్మోహన్రెడ్డి కుడా చైర్మన్ సోమిశెట్టి

**కర్నూల్ సిటీ నంది పత్రిక** వై.యస్. జగన్మోహన్రెడ్డి రాష్ట్రంలోని బి.సి.ల పాలిటి శనిగ్రహంలా దాపురించారనీ కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆరోపించారు. పత్రికల వారితో మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు తెలుగుదేశంపార్టీని స్థాపించినది మొదలుకొని నేటి చంద్రబాబునాయుడు వరకు కూడా రాష్ట్రంలోని బి.సిలంతా తెలుగుదేశంపార్టీకి అండగా ఉన్నారనీ. "బి.సి.లంటే తెలుగుదేశం- తెలుగుదేశం అంటే బి.సి.లు " అన్నట్లుగా రాష్ట్రంలో బి.సి.ల కోసం తెలుగుదేశంపార్టీ పాటుపడుతుందనీ, అందువల్లనే ఎంతో మంది బి.సి. నాయకులు రాజకీయంగా, ఆర్థికంగా ఎంతో ఉన్నత శిఖరాలు అధిరోహించారనీ తెలియజేస్తూ, రాష్ట్రంలోని బి.సి.లను ఓటుబ్యాంకుగా ఉపయోగించుకొని వారిని అణగద్రొక్కడమే పనిగా పెట్టుకున్న జగన్మోహన్రెడ్డి ఇటీవల రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బి. జెపి కూటమి ప్రభుత్వం బి.సి.లకు 34% రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయంపై వై. యస్. జగన్మోహన్రెడ్డి తన పారస్టీ వారితో కోర్టులో కేసులు వేయించి, బి.సి.లకు ద్రోహం చేశారనీ, అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి చట్టపరంగా అవకాశం రాకపోయినా తెలుగుదేశంపార్టీ బి.సి.లకు 34% కంటే ఎక్కువగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించి వారి ఉ న్నతికి కృషిచేస్తానని చెప్పడం జరిగింది. అది తెలుగుదేశంపార్టీకి బి.సి, ల పట్ల ఉన్న చిత్తశుద్దికి నిదర్శనమనీ తెలియజేశారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ప్రధాని మోది సహకారంతో రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషిచేస్తూ, కేంద్రం నుండి నిధు లను రాబట్టి ప్రజాసంక్షేమానికి కృషిచేస్తుంటే, కూటమి పార్టీల మధ్య చిచ్చుపెట్టాలనీ జగన్ కుట్రలు చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మద్దతు పొందాలనీ చూస్తున్న జగన్కు ఈ ఎన్నికల్లో రాష్ట్రంలోని బి.సి, లంతా తిరుగబడి గత సార్వత్రిక ఎన్నికలకంటే ఘోరంగా ఓడించి అనుక్షణం బి.సి.ల ఉన్నతికై పాటుపడుతున్న చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి పార్టీలను గెలిపించి బి.సి.లకు జగన్ చేస్తున్న అన్యాయానికి తగిన గుణపాఠం చెప్పాలనీ పిలుపునిచ్చారు. న్యాయస్థానల పట్టల గౌరవమున్న చంద్రబాబునాయుడు తెలుగుదేశంపార్టీ తరుపుననే బి.సి.లకు అధిక ప్రాధాన్యమిస్తానన్నందులకు వారికి బి.సి.ల తరుపున కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.



# మాజీ ఎమ్మెల్యే గఫూర్, పి నిర్మల కుమారుడు పివి కిరణ్ ఆకస్మిక మృతి వారిని ఓదార్చిన గౌరు వెంకటరెడ్డి దంపతులు



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలు మాజీ ఎమ్మెల్యే సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు యంఏ.గఫూర్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పీ నిర్మల కుమారుడు పీవీ కిరణ్ అమెరికాలో గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత వెంకట రెడ్డి దంపతులు కర్నూలులోని వారి స్వగృహంలో గఫూర్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ

**కడప అక్టోబర్ 10 (నంది పత్రిక రిపోర్టర్)**భక్తులకు కొంగుబంగారం!కృష్ణాతీరాన అమ్మవారి దివ్యధామం.. అడుగడుగునా పురాణ వైభవం.. ధర్మం, భక్తికి ప్రతీకగా విజయవాడ క్షేత్రం

**విజయవాడ:** కృష్ణానది తీరాన ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయం ఆధ్యాత్మిక వైభవానికి, పురాణ ప్రాశస్త్యానికి ప్రతీకగా విరాజిల్లుతోంది. భక్తుల పాలిట కల్పవల్లిగా, కొలిచినవారికి కొంగుబంగారంగా పేరొందిన అమ్మవారి క్షేత్రం ఎన్నో పురాణగాథలకు నిలయం. కీలుని తపస్సు నుంచి అర్జునుడి ఆరాధన వరకు, మాధవవర్మ ధర్మనిష్ఠ నుంచి శరన్నవరాత్రుల వైభవం వరకు ఈ క్షేత్రంలోని ప్రతి విశేషం భక్తిభావాన్ని చాటుతోంది.

**కీలుని తపస్సుకు ప్రతిఫలంగా అమ్మవారి ఆవిర్భావం**

స్థలపురాణం ప్రకారం, కీలుడు అనే పర్వతరూపుడు దుర్గాదేవిని తన హృదయగుహలో కొలువుదీరాలని కోరుతూ ఘోర తపస్సు చేశాడు. అతని అచంచల భక్తికి కరుణించిన జగన్మాత స్వర్ణకాంతులతో ప్రకాశించే కనకదుర్గగా వెలసింది. ఇంద్రాది దేవతలు అమ్మవారిని పూజించడంతో ఈ పర్వతం ఇంద్రకీలాద్రిగా ప్రసిద్ధి చెందినట్లు పురాణగాథలు వివరిస్తున్నాయి.'భక్తి ఉంటే భగవంతుడు కరుణిస్తాడు' అన్న నానుడికి ఈ గాథ నిదర్శనంగా నిలుస్తోంది. అమ్మవారితోపాటు ఇంద్రకీలాద్రిపై స్వయంభువుగా వెలసిన శ్రీ మల్లేశ్వరస్వామి సన్నిధి ఈ క్షేత్రానికి మరింత విశిష్టతను చేకూరుస్తోంది.

**అర్జునుడికి పాశుపతాస్త్ర ప్రదానం** మహాభారత గాథతోనూ ఇంద్రకీలాద్రికి అనుబంధం ఉంది. అర్జునుడు ఈ పర్వతంపై తపస్సు చేసి పరమశివుని మెప్పించి పాశుపతాస్త్రాన్ని పొందినట్లు పురాణప్రతీతి. అర్జునుడి విజయంతో



ఈ ప్రాంతానికి విజయపురి, ఫల్గున క్షేత్రం అనే పేర్లు ప్రసిద్ధి చెందినట్లు స్థలపురాణం పేర్కొంటోంది. దుర్గాదేవి రాక్షస సంహారం ద్వారా విజయం సాధించినందున జయవాడ అనే పేరు వచ్చిందని మరో గాథ ప్రచారంలో ఉంది.'పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు' అన్న సామెతను గుర్తుచేసే ఈ పురాణగాథ భక్తితోపాటు ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం ప్రాధాన్యాన్ని చాటుతోంది.

**ధర్మనిష్ఠకు ప్రతీక మాధవవర్మ** కనకదుర్గామల్లేశ్వరుల మహిమను చాటే స్థలపురాణ గాథల్లో మాధవవర్మ కథ ప్రత్యేక స్థానం పొందింది. రథం కిందపడి పేద మహిళ కుమారుడు మరణించడంతో, ధర్మపాలనకు కట్టుబడిన రాజు తన కుమారుడికీ శిక్ష విధించడానికి సిద్ధపడ్డాడని కథనం. రాజు న్యాయనిష్ఠకు సంతోషించిన దుర్గామల్లేశ్వరులు మరణించిన బాలురిద్దరికీ తిరిగి ప్రాణం ప్రసాదించినట్లు పురాణగాథ చెబుతోంది.'ధర్మో రక్షతి రక్షితః' అనే సూక్తికి ఈ కథనం అద్దం పడుతోంది. న్యాయం ముందు పేద, ధనిక అనే తేడా ఉండకూడదనే సందేశాన్ని ఈ గాథ సమాజానికి అందిస్తోంది.

**శక్తిస్వరూపిణిగా జగన్మాత**మహిషాసురమర్దినిగా దుష్టశక్తులను సంహరించే అమ్మవారు, రాజరాజేశ్వరిగా శాంతిని ప్రసాదించే తల్లిగా భక్తులచే ఆరాధించబడుతోంది. బాలాత్రిపురసుందరి, అన్నపూర్ణ, సరస్వతి తదితర రూపాల్లో జగన్మాతను కొలవడం శక్తి ఆరాధనలోని వైవిధ్యానికి నిదర్శనం.ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి నిర్వహించే శరన్నవరాత్రులు ఈ క్షేత్రంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. వివిధ అలంకారాల్లో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. భక్తుల రద్దీతో ఇంద్రకీలాద్రి ఆధ్యాత్మిక సందడిని సంతరించుకుంటుంది.

**భక్తి, ధర్మం.. సమాజానికి సందేశం** కృష్ణానది పవిత్రత, ఇంద్రకీలాద్రి మహాత్మ్యం, దుర్గామల్లేశ్వరుల దివ్యసన్నిధి విజయవాడ క్షేత్రానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చాయి. ఆలయ పవిత్రతను కాపాడటంతోపాటు కృష్ణానదిని కాలుష్యరహితంగా ఉంచడం, చారిత్రక వారసత్వాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత.'మంచి మనసే మహాభాగ్యం.. ధర్మబద్ధమైన జీవనమే నిజమైన దైవసేవ' అన్న సందేశాన్ని కనకదుర్గమ్మ క్షేత్ర మహాత్మ్యం చాటుతోంది. భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న జగన్మాత సకల జనులకూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు ప్రసాదించాలని భక్తులు ప్రార్థిస్తున్నారు .

**'సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే**
**శరణ్యే త్ర్యంబకే దేవీ నారాయణి నమోస్తుతే!'**

# విస్తృతంగా వాహన తనిఖీలు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు శనివారం కర్నూలు టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుంకేసుల రోడ్డు, సిరి నోబెల్ ఆసుపత్రి సమీపంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కర్నూలు టు టౌన్ ఎస్సై శివాంజల్, సిబ్బంది , ట్రైనీ కానిస్టేబుళ్లు కలిసి వాహనదారుల లైసెన్సులు, రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించారు. డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు.




# దసరా సెలవుల్లో విద్యాసంస్థలు నిర్వహిస్తే అడ్డుకుంటాం

### ఆర్ ఎస్ యు కడప జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర




**కడప అక్టోబర్ 10 (నంది పత్రిక రిపోర్టర్)**దసరా పండుగ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన సెలవులను పాఠశాలలు, కళాశాలలయాజమాన్యాలు తప్పనిసరిగా అమలు చేయాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ కడప జిల్లా కమిటీ డిమాండ్ ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర మాట్లాడుతూవిద్యార్థులకు పండుగ సెలవులు ఇవ్వకుండా పాఠశాలలు, కళాశాలలు నిర్వహించడం, ప్రత్యేక తరగతుల పేరుతో విద్యార్థులను విద్యాసంస్థలకు రప్పించడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునేలా పోరాటం చేస్తామని ఆర్.ఎస్.యు. కడప జిల్లా కమిటీ హెచ్చరిస్తోంది.విద్యార్థులకు విద్యతో పాటు విశ్రాంతి, కుటుంబ సభ్యులతో పండుగను జరుపుకునే అవకాశం కూడా ఎంతో అవసరం. సెలవుల సమయంలో విద్యార్థులపై చదువుల ఒత్తిడి పెంచడం, తరగతులకు హాజరుకావాలని ఒత్తిడి చేయడం సమంజసం కాదు. ప్రభుత్వం ప్రకటించిన సెలవులను గౌరవిస్తూ విద్యాసంస్థలు నడుచుకోవాలి.కావున జిల్లా విద్యాశాఖ అధికా రులు ఈ విషయంపై తక్షణమే స్పందించి, దసరా సెలవుల్లో విద్యాసంస్థలు నిర్వహించకుండా పర్యవేక్షించాలని ఆర్.ఎస్.యు. కడప జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది. నిబంధనలను ఉల్లంఘించే విద్యాసంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతోంది.విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఆర్.ఎస్.యు. నిరంతరం పోరాడుతుంది. విద్యార్థుల హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోం! అన్నారుఈ కార్యక్రమంలో ఆర్ఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు జశ్వంత్ కుమార్. జిల్లా సహాయ కార్యదర్శి వంశీ తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ దూరదృష్టితోనే భూపాలపల్లి జిల్లా ఏర్పాటు జరిగింది

### - మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి..

భూపాలపల్లి జిల్లా ఏర్పాటులో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ దూరదృష్టి, ప్రత్యేక చొరవ ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా గా ఏర్పడి పది సంవత్సరాలు కానున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా నేడు భూపాలపల్లి హనుమాన్ టెంపుల్ నుండి మెడికల్ కాలేజీ మీదుగా సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకొని కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ బాపు కెసిఆర్ గారి చిత్రపట్టానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ క్రమంలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి, ప్రో. జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...** మారుమూల ప్రాంతంగా ఉన్న భూపాలపల్లిని జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేసి, ప్రజలకు పరిపాలనను చేరువ చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.జిల్లా ఏర్పాటు అనేది అప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయం కాదని, ఈ ప్రాంత అభివృద్ధిపై కేసీఆర్ ఎంతో ముందుచూపుతో ఆలోచించి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను జనగామ,మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాలుగా విభజించాలనే ఆలోచన కేసీఆర్‌కు ముందుగానే ఉందని అప్పట్లో డెక్కన్ క్రానికల్‌లో పనిచేసిన సీనియర్ పాత్రికేయుడు కృష్ణారావు తనతో చెప్పినట్లు గుర్తుచేశారు.2016 అక్టోబరు 11న కొత్త జిల్లాల ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేయడం ద్వారా మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కేసీఆర్ బాటలు వేశారని అన్నారు.ప్రో.జయశంకర్ పేరు మీద జిల్లా ఏర్పాటు చేయడం తెలంగాణ సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి సలహాలు, సూచనలు అందించిన ప్రొఫెసర్ జయశంకర్ పేరును జిల్లాకు పెట్టడం ద్వారా కేసీఆర్ ఆయనకు సముచిత గౌరవం కల్పించారన్నారు.భూపాలపల్లి ప్రజలు కేసీఆర్‌ను ఎప్పటికీ మరచిపోరని,ఆయనను తమ గుండెల్లో నిలుపుకుంటారని అన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భూపాలపల్లిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. జిల్లా కలెక్టరేట్, పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయం, ఆసుపత్రి, వైద్య కళాశాల, సింగరేణి కార్మికుల కోసం వెయ్యి నూతన క్వార్టర్లు, పేదల కోసం రెండు పడక గదుల ఇళ్లు, డిగ్రీ కళాశాల వంటి నిర్మాణాలు ప్రణాళికాబద్ధంగా చేపట్టినట్లు తెలిపారు.జిల్లా కేంద్రంలో అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన పరిపాలనా సౌకర్యాలు కల్పించారని చెప్పారు.గతంలో కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులను కలవాలంటే వరంగల్ వెళ్లాల్సి వచ్చేదని, ఒక్కోసారి రెండు రోజుల సమయం పట్టేదని గుర్తుచేశారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలోనే కలెక్టర్‌ను, ఇతర అధికారులను సులభంగా కలిసే అవకాశం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణలో గతంలో పది జిల్లాలు ఉండగా, కేసీఆర్ ప్రభుత్వం వాటిని 33 జిల్లాలకు విస్తరించి పాలనను ప్రజలకు చేరువ చేసిందని పేర్కొన్నారు.మార్పు వస్తే ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తాయని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. పాలన కంటే రాజకీయ విమర్శలు, ఎదురుదాడులకే ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి పెరిగిందని, కమీషన్లకు ప్రాధాన్యం ఇచ్చే పాలన సాగుతోందని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పోలిస్తే ప్రస్తుత పాలనలో ఆశించిన పురోగతి కనిపించడం లేదని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీటి సరఫరా వంటి కార్యక్రమాలు తెలంగాణ అభివృద్ధిలో కీలకమని పేర్కొన్నారు. భూపాలపల్లి గ్రామపంచాయతీ స్థాయి నుంచి జిల్లా కేంద్రంగా ఎదగడానికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే పునాదిగా నిలిచాయని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని గండ్ర అన్నారు.మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యం సాధించడం లో కీలక పాత్ర పోషించినట్లుగానే, సమైక్య పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంలో కేసీఆర్ ప్రధాన పాత్ర పోషించారని పేర్కొన్నారు.అందుకే తెలంగాణ ప్రజలు ఆయనను తెలంగాణ బాపుగా భావిస్తున్నారని అన్నారు. విమర్శలు చేయడం కంటే గత పదేళ్లలో జరిగిన అభివృద్ధిని పరిశీలించాలని ప్రతిపక్షాలకు సూచించారు.జిల్లా ఏర్పాటుకు పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రజలు గతాన్ని స్మరించుకోవాలని,అభివృద్ధి ప్రస్థానాన్ని గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ప్రజలు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు భాగస్వాములు కావాలని కోరారు.జిల్లా ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా రేపు ఉసాయంత్రం:04:00 జూఎ కి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అనంతరం 12వ తేదీన జిల్లా కలెక్టరేట్‌లో అధికారులు, ప్రజలను కలుసుకునే కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. జిల్లా కోర్టులో న్యాయవాదులతోనూ సమావేశమై జిల్లా ఏర్పాటుతో వచ్చిన మార్పులు,అభివృద్ధి అంశాలపై చర్చించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమానికి హాజరైన పార్టీ కుటుంబ సభ్యులు, మహిళలు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# పాకిస్థాన్‌లో మరో దారుణం.. క్రైస్తవుడి ఇల్లు, షాప్‌కు నిప్పు.. 35 కుటుంబాల వలస

పాకిస్థాన్‌లో మతపరమైన మైనారిటీలపై దాడులు కొనసాగుతున్నాయి. పంజాబ్ ప్రావిన్స్‌లో దైవదూషణ ఆరోపణలతో ఓ క్రైస్తవుడి ఇల్లు, దుకాణానికి ముస్లిం మూక నిప్పుపెట్టింది. ఈ ఘటనతో భయాందోళనకు గురైన 35కు పైగా క్రైస్తవ కుటుంబాలు ప్రాణభయంతో తమ ఇళ్లను విడిచి సురక్షిత ప్రాంతాలకు పారిపోయాయి. క్రిస్టియన్ డైలీ ఇంటర్నేషనల్-మార్నింగ్ స్టార్ న్యూస్ కథనం ప్రకారం పంజాబ్ ప్రావిన్స్‌లోని షేఖుపురా జిల్లా, ఘరియల్ కలాన్ గ్రామంలో ఈ దారుణం జరిగింది. గ్రామంలో ఫార్మసీ నడుపుతున్న కమ్రాన్ మసీహ్ (40) అనే వ్యక్తి వాట్సాప్ గ్రూపుల్లో దైవదూషణకు సంబంధించిన వీడియోను షేర్ చేశాడని స్థానిక ముస్లింలు ఆరోపించారు. ఈ ఆరోపణలతో గురువారం రాత్రి పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. ఈ విషయం తెలియగానే శుక్రవారం రోజున వందలాది మంది ముస్లింలు కమ్రాన్ దుకాణం, ఇంటి వద్ద గుమిగూడారు. కొద్దిసేపటికే ఆగ్రహంతో ఊగిపోయిన కొందరు వ్యక్తులు ఆ రెండు భవనాలకు నిప్పుపెట్టారు. కమ్రాన్ అరెస్టు, ఆస్తుల ధ్వంసం వార్త తెలియగానే, గ్రామంలోని ఇతర క్రైస్తవ కుటుంబాలు మూకదాడులు జరగవచ్చనే భయంతో ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిపోయినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కమ్రాన్‌పై దైవదూషణ చట్టంలోని ఏ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారనే దానిపై స్పష్టత లేదని ఆయన బంధువులు పేర్కొన్నారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. క్రైస్తవుల ఆస్తులు, నివాసాలకు రక్షణ కల్పించేందుకు భారీ సంఖ్యలో పోలీసులను మోహరించినట్లు షేఖుపురా జిల్లా పోలీస్ కార్యాలయం తెలిపింది. ప్రస్తుతం పరిస్థితి సున్నితంగా ఉన్నందున, దర్యాప్తు వివరాలు వెల్లడించలేమని ఓ అధికారి తెలిపారు.

దుర్వినియోగమవుతున్న దైవదూషణ చట్టాలు

పాకిస్థాన్‌లో దైవదూషణ చట్టాలు తరచూ దుర్వినియోగం అవుతున్నాయని, వ్యక్తిగత కక్షలు, తగాదాల కోసం వీటిని వాడుకుంటున్నారని మానవ హక్కుల సంఘాలు ఎప్పటినుంచో ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా మతపరమైన మైనారిటీలే లక్ష్యంగా ఈ చట్టాలను ప్రయోగిస్తున్నారని ఆరోపిస్తున్నాయి.

గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా నమోదైన 333 దైవదూషణ కేసుల్లో చాలా వరకు తప్పుడువని ఇటీవల ఓ పార్లమెంటరీ కమిటీకి అధికారులు నివేదించారు. అత్యధికంగా పంజాబ్ ప్రావిన్స్‌లోనే 116 కేసులు నమోదైనట్లు అధికారిక డేటా వెల్లడించింది. చాలా కేసుల్లో ఆరోపణలకు సరైన ఆధారాలు లేకపోవడంతో కొట్టివేసినట్లు అధికారులు కమిటీకి తెలిపారు. దైవదూషణ చట్టాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో, మైనారిటీలను రక్షించడంలో పాక్ ప్రభుత్వం విఫలమవుతోందని 'వాయిస్ ఆఫ్ పాకిస్థాన్ మైనారిటీ' వంటి సంస్థలు ఆరోపిస్తున్నాయి.



# క్రీడలతో యువతలో నూతనోత్సాహం

### కె పి ఎల్ సీజన్1 ను ప్రారంభించిన కాటసాని రామభూపాల్ రెడ్డి






**కర్నూలు సిటి నంది పత్రిక** యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి తన ప్రోత్సాహాన్ని అందించారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని కల్లూరు 33వ వార్డు ఆధ్వర్యంలో పాలకొలను రమేష్ రెడ్డిపోగు అంజి నేతృత్వంలో కర్నూలు జోహరాపురం రోడ్డులో ఉన్న మైపర్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించిన లైట్ టెన్నిస్ క్రికెట్ లీగ్ కేపీఎల్ సీజన్1ను కాటసాని రామభూపాల్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని, టోర్నమెంట్‌లో పాల్గొంటున్న జట్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలు, పట్టుదలతోపాటు గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఇలాంటి టోర్నమెంట్లు యువ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు, వారికి తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు చక్కటి వేదికగా నిలుస్తాయని అన్నారు. క్రీడల ద్వారా స్నేహభావం, సామాజిక ఐకమత్యం పెరుగుతాయని, యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. యువతలో క్రీడా చైతన్యాన్ని పెంపొందిస్తూ, స్థానిక క్రీడాకారులకు ప్రోత్సాహం అందించే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్, కల్లూరు అర్బన్ మాజీ కార్పొరేటర్ లు మైతపు నరసింహులు, సాన శ్రీనివాసులు, నాయకులు తిరుపాలు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో లక్ష్మీపురం గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్.

### రాబోయే స్థానిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యం.
### అక్రమంగా నిల్వ ఉంచిన 672 మద్యం బాటిళ్లు స్వాధీనం
### ముగ్గురు అరెస్ట్.



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాలతో కర్నూలు డీఎస్పీ కె. రాఘవేంద్ర పర్యవేక్షణలో కర్నూలు రూరల్ సర్కిల్ సీఐ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో శనివారం ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఉలిందకొండ ఎస్సై నిరంజన్ రెడ్డి, కె. నాగలాపురం ఎస్ఐ అఖిల్ , సర్కిల్ సిబ్బంది, శిక్షణలో ఉన్న పోలీస్ కానిస్టేబుళ్లతో కలిసి అనుమానితులు, రౌడీషీటర్లు, ఇతర సమస్యాత్మక వ్యక్తుల ఇళ్లలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో ఏరుకలి శేఖర్ వద్ద 144 మద్యం బాటిళ్లు, ఏరుకలి తిమ్మయ్య వద్ద 384 మద్యం బాటిళ్లు మరియు ఏరుకలి సురేష్ వద్ద 144 మద్యం బాటిళ్లు కలిపి మొత్తం 672 మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది. రాబోయే స్థానిక ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరిగే లక్ష్యంగా గ్రామాల్లో అక్రమ కార్యకలాపాలను అరికట్టడం, శాంతిభద్రతలను పరిరక్షించడం, ప్రజలకు భద్రత కల్పించడం లో భాగంగా మరియు పోలీసుల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# సంపాదకీయం

## డిఎస్సిలో అక్రమాలంటూ వ్యవస్థలపై దాడి



రాజకీయ స్వప్రయోజనాల కోసం డిఎస్సిలో అక్రమాల పేరిట గౌరవనీయ వృత్తిలో వున్న ఉపాధ్యాయులపైనా, విద్య, శాప్, పోలీసు వంటి వ్యవస్థలపైనా కూడా దాడి చేస్తున్నారు. స్వార్థ రాజకీయాలకు వ్యవస్థలను బలిచేయడం సమాజానికి మంచిది కాదు. ఎంతో కష్టపడి డిఎస్సి పరీక్ష ద్వారా ఉత్తీర్ణులై తాము ఉద్యోగం సంపాదిస్తే, ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగం సంపాదించినట్టు ఆరోపణలు చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు ప్రదర్శనగా ఇటీవల విజయ వాడ శాప్ కార్యాలయానికి వస్తుండగా, వారిపై రౌడీమూకలు కోడిగుడ్లు, కర్రలతో దాడి చేసి, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించాయి. ఒకవేళ అక్రమాలు జరిగినా ప్రభుత్వానికి నిరసన తెలియజేయాలే కానీ, వ్యక్తులపై దాడి చేయకూడదు. న్యూఢిల్లీలో జరిగిన జెన్‌జీ ఉద్యమంలో కూడా నిజమైన విద్యార్థులపై కేసులు నమోదు చేయకుండా విద్యార్థుల ముసుగులో వున్న రౌడీలపై కేసులు కొనసాగించాలన్న సుప్రీంకోర్టు తీర్పును అనుసరించాలి. ఈ నేపథ్యంలో డిఎస్సిలో అక్రమాలు జరిగాయంటూ చట్టవ్యతిరేకంగా వ్యవహరించే వారిపై కేసులు నమోదు చేయడం సమంజసమే. అసలు డిఎస్సితో సంబంధం లేని కొంతమంది నాయకులు అక్రమాలు జరిగాయంటూ హైకోర్టుకు వెళ్లగా, మీకేమి సంబంధం అంటూ న్యాయమూర్తులు ప్రశ్నించడంతో పాటు, నష్టపోయినవారు మాత్రమే ఆధారాలతో కోర్టుకు రావాలని పేర్కొన్నారు. అయితే అక్రమాలు జరిగాయంటూ ఆరోపించే నాయకులే కాదు.. డిఎస్సి పరీక్షలకు హాజరైన ఏ అభ్యర్థీ కోర్టుకు వెళ్లలేదు. కేవలం జిల్లా స్థాయిలో జరిగిన నియామకాలకు సంబంధించి దేశంలోనే అత్యున్నతమైన దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని కోరడాన్ని బట్టి, డిఎస్సిని అడ్డుపెట్టుకొని రాజకీయ లబ్ధి పొందాలనే ఎత్తుగడ మాత్రమే కనిపిస్తోంది. తొలుత మొత్తంగా డిఎస్సి నిర్వహణలో అక్రమాలు జరిగాయని ఆరోపించిన నేతలు, అధికారులు ఆధారాలతో సహా వివరణ ఇచ్చేసరికి, తాజాగా స్పోర్ట్సు కోటాలో అక్రమాలు జరిగాయంటూ గందరగోళం సృష్టిస్తున్నారు.డిఎస్సి నిర్వహణలో అన్యాయం జరిగిందని నోటి మాటగా చెప్పేవారు ఎందుకు ఆధారాలతో కేసులు దాఖలు చేయడం లేదు? ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందారని ఆరోపణలకు గురైన ప్రతి ఉపాధ్యాయుడు తమ వద్ద ఉన్నవి నిజమైన సర్టిఫికెట్లు అంటూ వాటిని ప్రదర్శిస్తున్నారు. ఉదాహరణకి విశాఖ పట్నానికి చెందిన యోగేశ్వరరావు అనే అభ్యర్థి అతని సోదరితో పాటుగా ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందారని, కనీసం టెట్ కూడా పాస్ కాలేదని వైసీపీ నేత జగన్మోహనరెడ్డి విలేకరుల సమావేశంలో ప్రస్తావిం చారు. దాంతో ఆ అన్నాచెల్లెళ్లు తమ సర్టిఫికెట్లు నకిలీవి కావని, రుజువు చేయడానికి ఎక్కడికైనా వస్తామని బహిరంగంగా ప్రకటించారు. డిఎస్సిలో అక్రమాలు అంటూ నోటికి వచ్చిన ఆరోపణలు చేయడమే కాకుండా బ్రిడ్జి ఆట (వీరి దృష్టిలో పల్లెల్లో చెట్ల కింద కూర్చొని ఆడే పేకాట) ఆడినవారికి కూడా ఉద్యోగాలు ఇచ్చారంటూ ఒక ప్రబుద్ధుడు వ్యాఖ్యానించారు. బ్రిడ్జి ఆట కింద ఉద్యోగం పొందడం నిజమైతే రుజువు చేయాలి కదా? డిఎస్సి ఫలితాలను, ఏ కేటగిరీలో ఎవరు ఉద్యోగాలు పొందారు, వారికి వచ్చిన మార్కుల వివరాలను నెట్‌లో అందుబాటులో ఉంచారు. ఇదే సమయంలో డిఎస్సి నిర్వహణపై అసెంబ్లీలో చర్చించడానికి రావాల్సిందిగా సంబంధిత మంత్రి నారా లోకేష్ బహిరంగంగా ప్రకటించారు. నిజంగా డిఎస్సిలో అక్రమాలు జరిగివుంటే ఆ అన్నాచెల్లెళ్ల సర్టిఫికెట్లు నకిలీవని రుజువు చేస్తే చాలు.. అధికార పార్టీ పరువు పోతుంది. కానీ జగన్మోహన్‌రెడ్డి ఆ ప్రయత్నం చేయకుండా కేవలం సోషల్ మీడియాలో గందరగోళం సృష్టించడం ద్వారా ప్రభుత్వ వ్యవస్థలను అవహేళన చేస్తున్నారు. వైసీపీ తరపున 11 మంది శాసనసభ్యులు విజయం సాధించినప్పటికీ ఏ ఒక్కరూ చట్టసభకు హాజరుకాకుండా ఆయా నియోజకవర్గాల ప్రజలను, సభను అగౌరపరుస్తున్నారు. డిఎస్సి వ్యవహారంలో చట్టసభనే గౌరవించనివారు చట్టబద్ధంగా వ్యవహరిస్తారని, ప్రభుత్వ వ్యవస్థలను గౌరవిస్తారని భావించడం అత్యాశ అవుతుందేమో!

# రైతులకు కరెంటు ఇవ్వరు నీళ్లు ఇవ్వరా



బిఆర్ఎస్ పార్టీ రైతును రాజును చేస్తే, కాంగ్రెస్ పార్టీ రైతులను అరగోసపెట్టుకుంటూ బిచ్చగాళ్లను చేస్తుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎలిగేడు మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ స్థానిక నాయకులతో కలిసి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపెల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్, పెద్దపెల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ దాసరి మమతా రెడ్డి, స్థానిక మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి నాయకులతో కలిసి సబ్‌స్టేషన్ ముట్టడించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ మన బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల కాలంలో రెప్పపాటు సమయంలో కూడా కరెంటు కోతలు లేకుండా ఉండేది అని 24 గంటల నాణ్యమైన కరెంటును రైతులకు అందించిన ఘనత కెసిఆర్ గుర్తు చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రైతులను అరగోసపెట్టుకుంటూ కరెంటు ఉత్పత్తిని పెంచకుండా పొలాలకు సరిపోయే విద్యుత్ అందించకుండా విద్యుత్ కోతలు పెట్టడం, ఎస్సారెస్పీ కాలువల ద్వారా ఇప్పటివరకు రైతులకు చుక్క నీరు కూడా అందిం చలేదని ఒక వైపేమో రైతుల పొలాలు ఎండిపో తున్నాయి, మరోవైపు కాంగ్రెస్ మంత్రుల, ఎమ్మెల్యేలు ఎలాంటి కరెంటు కోతలు విధించడం లేదని డబ్బా మాటలు చెప్పుకుంటున్నారు. ఇకనైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు నాణ్యమైన కరెంటును అలాగే పొలాలకు అవసరమైన యూరియా ఎరువులను నీరును ఎస్సారెస్పీ కాలువల ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, పెద్దపెల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ దాసరి మమతారెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు, మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, సుల్తాన్పూర్ సర్పంచ్ బాబయ్య, ఉప సర్పంచ్ రమేష్ రావు, నాయకులు బద్దం తిరుప తిరెడ్డి, పోషాలు, రాజేశం, వినోద్, సంపత్, నారా యణ, సాయినాథ్, సది, కార్తీక్, టీత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# గొర్ల ఇంద్రారెడ్డి ఆశయ స్ఫూర్తితో, పేద ప్రజల హక్కుల కొరకు కృషి చేయాలి



సిపిఎం సీనియర్ నాయకులు, తెలంగాణ రైతు సంఘం నాయకులు, నల్లగొండ జిల్లా రైతాంగ పోరాటాల వారసత్వం తో ఈ ప్రాంతం లో సిపిఎం నిర్మాణం కోసం చివరి వరకు కృషి చేసిన కామ్రేడ్ గొర్ల ఇంద్రారెడ్డి 5వ వర్ధంతి సభ మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామం లో వారి స్థూపం వద్ద వారికీ నివాళులు అర్పించి వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ గొర్ల ఇంద్రారెడ్డి తన జీవితాంతం పేద ప్రజల, రైతాంగ, వ్యవసాయ కార్మికుల కోసం, భూమి కోసం, రైతు హక్కులు రక్షించబడాలంటే ఎర్రజెండా ఒక్కటే మార్గమని నమ్మి ఆ జెండా నీడ కింద పోరాడాడని కొనియాడారు. రైతు సంఘం నిర్మాణంలో, పార్టీ నిర్మాణంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని, ఆయన నిబద్ధత, నిరాడంబరత, క్రమశిక్షణ నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల రైతాంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, ఈ నేపథ్యంలో గొర్ల ఇంద్రారెడ్డి చూపిన పోరాట స్ఫూర్తితో రైతు సంఘాన్ని, సిపిఎం పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్ జిల్లా కమిటీ సభ్యులు సీతారాములు, మాజీ సర్పంచ్ సైదమ్మ, వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు జిల్లా నగేష్, శాఖ కార్యదర్శిలు పంగా అశోక్, పుల్లయ్య, సోమయ్య, కుమ్మరి సైదులు, జానమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ బి. యాదవేంద్ర రెడ్డి హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారిపై కోర్టు జరిమానాతో పాటు జైలు శిక్ష విధించినట్లు ఆయన తెలిపారు. సూర్యాపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారిని అక్టోబర్ 9, 2026న కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్ఐ వెల్లడించారు. ఈ కేసుల్లో ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి గోపు రజిత తీర్పు వెల్లడిస్తూ, ఒకరికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా, మరో ఆరుగురికి కలిపి రూ.4,000 జరిమానా విధించినట్లు తెలిపారు.

**మద్యం సేవించి వాహనాలు నడపొద్దు**




జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు పట్టణంలో నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ట్రాఫిక్ ఎస్ఐ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. పోలీసులు నిర్వహించే వాహన తనిఖీలు ప్రజల ప్రాణాలను రక్షించేందుకేనని పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రోడ్డు భద్రత కోసం పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

# కోదాడ ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో ఈయూ--టీఎంయూ--ఎన్ఎంయూ కూటమి ఘన విజయం!

**-క్లాస్--3లో బస్సు గుర్తుకు 165 ఓట్లు.. 71 ఓట్ల మెజార్టీ**

**-క్లాస్--6లో నిచ్చెన గుర్తుకు 159 ఓట్లు.. 62 ఓట్ల ఆధిక్యం**

**-261 ఓట్లకు 259 ఓట్లు పోలింగ్.. ఉత్సాహంగా పాల్గొన్న ఆర్టీసీ ఉద్యోగులు**

కోదాడ ఆర్టీసీ డిపోలో నిర్వహించిన ఉద్యోగుల యూనియన్ ఎన్నికల్లో ఈయూ (ఎంప్లాయీస్ యూని యన్), టీఎంయూ, ఎన్ఎంయూ కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. క్లాస్--3, క్లాస్--6 విభాగాల్లో ప్రత్యర్థులపై స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించి ఉద్యోగుల మద్దతును చూరగొన్నారు. ఎన్నికల్లో ఆర్టీసీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**-క్లాస్--3లో బస్సు గుర్తుకు భారీ మెజార్టీ**

క్లాస్--3 విభాగంలో బస్సు గుర్తుపై పోటీ చేసిన అభ్యర్థులకు 165 ఓట్లు లభించాయి. ప్రత్యర్థి టిడబ్ల్యూ యూనియన్‌కు చెందిన బాణం గుర్తు అభ్యర్థులకు 94 ఓట్లు పోలయ్యాయి. దీంతో బస్సు గుర్తు అభ్యర్థులు 71 ఓట్ల మెజార్టీతో ఘన విజ యం సాధించారు.

**-క్లాస్--6లో నిచ్చెన గుర్తు అభ్యర్థుల విజయం**

క్లాస్--6 విభాగంలో నిచ్చెన గుర్తుపై పోటీ చేసిన అభ్యర్థులకు 159 ఓట్లు వచ్చాయి. ఎస్‌డబ్ల్యూఎఫ్ యూనియన్‌కు చెందిన ధర్మచక్రం గుర్తు అభ్యర్థులకు 97 ఓట్లు లభించాయి. దీంతో నిచ్చెన గుర్తు అభ్య ర్థులు 62 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రెండు విభాగాల్లోనూ కూటమి అభ్యర్థులు గెలుపొం దడంతో యూనియన్ ప్రతిని ధులు, మద్దతుదారులు హర్షం వ్యక్తం చేశారు.

**-261 ఓట్లకు 259 ఓట్లు పోలింగ్**

కోదాడ ఆర్టీసీ డిపోలో మొత్తం 261 ఓట్లకు గాను 259 ఓట్లు పోలయ్యాయి. దాదాపు 99.2 శాతం పోలింగ్ నమోదైంది. అధిక సంఖ్యలో ఉద్యోగులు ఓటింగ్‌లో పాల్గొనడం ఎన్నికలపై వారి కున్న ఆసక్తిని, యూనియన్ ప్రతినిధుల ఎంపికలో వారి చొరవను తెలియజేసింది. ఎన్నికల్లో విజయం సాధించిన ఈయూ, టీఎంయూ, ఎన్ఎంయూ కూటమి ప్రతినిధులు ఉద్యోగుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ ఎన్నికల సందర్భంగా గురు లక్ష్మి, తోళ్ల భవాని, చుక్కమ్మ, రాణి, రేవతి, రేణుక, వాణి, రాజ్యలక్ష్మి, ఎం. రేణుక, విజయలక్ష్మి, ఝాన్సీ, ఎస్.కె. అబ్దుల్లా, ఎస్. జానయ్య, ఎస్.ఎస్. గౌడ్, ఎస్. వెంకన్న, జమా ల్ గౌడ్, ఆయు, ఏ. శ్రీను, కె. ఉప్పలయ్య, బి. పాండు, ఎస్.ఎస్. రావు, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.



# బిజినెస్

## జియో నుంచి ఏఐ స్మార్ట్ గ్లాసెస్.. కళ్లతోనే యూపీఐ పేమెంట్లు!

టెక్నాలజీ ప్రపంచంలో సరికొత్త సంచలనానికి రిలయన్స్ జియో తెరతీసింది. కృత్రిమ మేధ (AI)ను స్మార్ట్‌ఫోన్లకు మాత్రమే పరిమితం చేయకుండా, రోజువారీ వినియోగించే వస్తువుల్లోకి తీసుకువచ్చే ప్రయత్నంలో భాగంగా ఏఐ ఆధారిత స్మార్ట్ గ్లాసెస్, ఆడియో వేరబుల్స్‌ను ఆవిష్కరించింది. ఢిల్లీలో జరుగుతున్న ఇండియా మొబైల్ కాంగ్రెస్ (IMC) 2026 వేదికగా ఈ ఉత్పత్తులను ప్రదర్శించింది. వీటిలో అత్యంత ప్రధాన ఆకర్షణగా వాయిస్ కమాండ్‌తో యూపీఐ చెల్లింపులు చేసే ఫీచర్ నిలిచింది.జియో పెవిలియన్‌లో ఏర్పాటు చేసిన డెమోలో, ఈ టెక్నాలజీ ఎలా పనిచేస్తుందో చూపించారు. వినియోగదారులు తమ జియో స్మార్ట్ గ్లాసెస్‌తో వ్యాపారి వద్ద ఉన్న క్యూఆర్ కోడ్ వైపు చూసి, వాయిస్ కమాండ్ ద్వారా దాన్ని స్కాన్ చేయమని ఏఐ అసిస్టెంట్‌ను ఆదేశించాలి. వెంటనే ఏఐ ఆ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, లావాదేవీని ప్రారంభిస్తుంది. డబ్బు పంపే ముందు, యూజర్ నుంచి వాయిస్ కన్ఫర్మేషన్ తీసుకున్న తర్వాతే యూపీఐ ఆధారంగా చెల్లింపు పూర్తిచే స్తుంది. అయితే, ఇది ప్రస్తుతం ప్రయోగాత్మక దశలోనే ఉందని, పూర్తిస్థాయిలో ఎప్పుడు అందుబాటులోకి వస్తుందనే వివరాలను జియో వెల్లడించలేదు. భద్రతా ప్రమాణాలు, లావాదేవీల పరిమితి వంటి సాంకేతిక అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.మరెన్నో అద్భుత ఫీచర్లు..ఈ ఏఐ గ్లాసెస్ (జియోఫ్రేమ్స్) కేవలం చెల్లింపులకే పరిమితం కాదు. వీటితో చేతుల ప్రమేయం లేకుండానే హెచ్‌డీ క్వాలిటీతో ఫొటోలు తీయవచ్చు, వీడియోలు రికార్డ్ చేయవచ్చు. అంతేకాదు, సోషల్ మీడియాలో లైవ్ స్ట్రీమింగ్ కూడా చేయవచ్చు. ప్రయాణాల్లో, షాపింగ్ సమయంలో భాషాపరమైన అడ్డంకులను తొలగించేందుకు ఈ గ్లాసెస్‌లో ప్రత్యేక ఫీచర్ ఉంది. ఇది ఏకంగా 12 భారతీయ భాషలను రియల్ టైంలో అనువదించగలదు.ఓపెన్-ఇయర్ ఆడియో టెక్నాలజీతో



కాల్స్ మాట్లాడటం, సంగీతం వినడం వంటివి చేయవచ్చు. ఈ టెక్నాలజీ వల్ల బయటి పరిసరాల్లోని శబ్దాలు కూడా స్పష్టంగా వినిపిస్తాయి. "హాలో జియో" అని చెప్పి వాయిస్ అసిస్టెంట్‌ను యాక్టివేట్ చేయడం ద్వారా మీటింగ్స్ షెడ్యూల్ చేయడం, టాస్క్‌లు సెట్ చేయడం, రిమైండర్లు పెట్టుకోవడం వంటి పనులు సులభంగా చేసుకోవచ్చు. విద్యార్థులకు చదువులో, పరిశోధనలో కూడా ఈ గ్లాసెస్ అసిస్టెంట్‌గా పనిచ ేస్తాయి. ఈ కొత్త వేరబుల్స్ అన్నీ "జియోరియాలిటీఓఎస్" అనే ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌పై పనిచేస్తాయి. జియోఫ్రేమ్స్, ఆడియో ఫ్రేమ్స్, టీడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్స్ అనే మూడు కేటగిరీలలో ఈ ఉత్పత్తులను తీసుకురానున్నట్లు జియో తెలిపింది. స్మార్ట్‌ఫోన్ ఆవల కృత్రిమ మేధను ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని కంపెనీ స్పష్టం చేసింది.

## రూపాయి పతనానికి చెక్ పెట్టేందుకు ఆర్‌బీఐ కీలక చర్యలు.. డాలర్ల సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు!



రూపాయి విలువ పడిపోకుండా చూసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక చర్యలు చేపట్టింది. ప్రభుత్వ రంగానికి చెందిన మూడు చమురు కంపెనీలకు అవసరమైన డాలర్లను అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ నెల 12 నుంచి తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది.ఇండియన్ ఆయిల్, హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కంపెనీలకు రోజూ డాలర్లు అవసరమవుతాయి. విదేశాల నుంచి ముడి చమురు కొనాలంటే డాలర్లలోనే చెల్లింపులు చేయాలి. అందుకే ఈ మూడు కంపెనీలకు అవసరమైన డాలర్లను ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా అందించాలని ఆర్‌బీఐ నిర్ణయించింది.మరోవైపు, డాలర్ల కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన లావాదేవీలపైనా ఆర్‌బీఐ కొన్ని ఆంక్షలు విధించింది. డాలర్ విలువలో వచ్చే మార్పుల వల్ల నష్టాలు రాకుండా చేసుకునేందుకు చేసే ఒప్పందాల విషయంలో ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఒకే లావాదేవీకి సంబంధించి వేర్వేరు బ్యాంకుల ద్వారా రక్షణ పొందే ప్రయత్నాలను నియంత్రించనుంది. అలాగే, అసలు వ్యాపార అవసరం లేకుండా చేసే కొన్ని లావాదేవీల పరిమితిని కూడా తగ్గించింది.

## జియో ఐపీఓ ధరల శ్రేణి రూ.1,065-1,119?

రిలయన్స్ ఇండస్ట్రీస్ కు చెందిన టెలికాం, డిజిటల్ సేవల విభాగమైన జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ (జేఎఫ్ఎల్).. ఈ నెలలో ప్రారంభించనున్న తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ)లో షేర్లను రూ.1,065 -1,119 ధరల శ్రేణిలో ఆఫర్ చేయవచ్చని సమాచారం. ఈ ధరల శ్రేణిలో గరిష్ఠ స్థాయి ప్రకారంగా కంపెనీ రూ.30,213 కోట్లు సమీకరించనుందని.. తద్వారా దేశంలో అతిపెద్ద ఐపీఓగా అవతరించనుందని బ్లూంబర్గ్ కథనం పేర్కొంది. అంతేకాదు, ఐపీఓ ద్వారా జియో ప్లాట్‌ఫామ్స్ మార్కెట్ విలువ రూ.10.3 లక్షల కోట్ల స్థాయికి చేరనుందని తెలిపింది. అంటే, తన మాతృసంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్, టెలికాం సేవల్లో తన ప్రధాన ప్రత్యర్థి భారతీ ఎయిర్‌టెల్ తర్వాత మూడో అత్యంత విలువైన లిస్టెడ్ కంపెనీగా జియో అవతరించనుంది. బీఎ?సఈలో శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.15.84 లక్షల కోట్లుగా, ఎయిర్‌టెల్ మార్కెట్ విలువ రూ.11.27 లక్షల కోట్లుగా నమోదైంది. కాగా, జియో ఐపీఓ ఈ నెల 21న ప్రారంభమై 23న ముగియనుందని సమాచారం. 28న కంపెనీ షేర్లను స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో లిస్ట్ చేయవచ్చు. ఐపీఓలో భాగంగా కంపెనీ పూర్తిగా తాజా ఈక్విటీ షేర్లనే జారీ




చేయనుందని.. ప్రస్తుత వాటాదారులెవ్వరూ తమ వాటా షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా విక్రయించే ఆలోచనలో లేరని తెలిసింది.

## కోచ్‌తో గొడవ.. జాతీయ జట్టుకు ఫుట్‌బాల్ దిగ్గజం రొనాల్డో దూరం!

పోర్చుగల్ ఫుట్‌బాల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డోకు ఎదురుదెబ్బ తగిలింది. జాతీయ జట్టు శిబిరం నుంచి ముందుగానే వెళ్లిపోవడంతో పోర్చుగీస్ ఫుట్‌బాల్ సమాఖ్య (ఎఫ్‌పీఎఫ్) అతడిపై క్రమశిక్షణ చర్యలు ప్రారంభించింది. ఈ కేసును అత్యవసరంగా విచారించాలని నిర్ణయించింది. అయితే, రొనాల్డోకు ఎలాంటి శిక్ష విధించాలనే దానిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు.41 ఏళ్ల రొనాల్డో.. డెన్మార్క్‌తో నేషన్స్ లీగ్ మ్యాచ్‌కు ముందు జట్టు శిబిరాన్ని వీడాడు. జట్టులో తనకు ఎంతసేపు ఆడే అవకాశం ఇవ్వాలనే విషయంలో కోచ్ జార్జ్ జీసస్‌తో విభేదాలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.ఈ వ్యవహారంపై అక్టోబర్ 9న క్రమశిక్షణ విచారణ ప్రారంభించినట్లు ఎఫ్‌పీఎఫ్ తెలిపింది. తొలుత రొనాల్డోపై తాత్కాలిక సస్పెన్షన్ విధించగా, ఆ తర్వాత మరో చర్య తీసుకున్నట్లు వెల్లడించింది. విచారణ పూర్తయ్యే వరకు వివరాలను బయటపెట్టబోమని స్పష్టం చేసింది.తాను జట్టు శిబిరం నుంచి వెళ్లిపోవడంపై రొనాల్డో ఇప్పటికే సహచర ఆటగాళ్లకు, పోర్చుగల్ అభిమానులకు క్షమాపణలు చెప్పాడు. తన తప్పునకు తగిన శిక్ష విధించాలని ఫుట్‌బాల్ సమాఖ్యను కోరాడు. జట్టు కెప్టెన్ అయినంత మాత్రాన చర్యల నుంచి మినహాయింపు ఉండకూడదని స్పష్టం చేశాడు.నార్వేతో జరిగిన నేషన్స్ లీగ్ మ్యాచ్‌లో పోర్చుగల్ 2-1తో గెలిచింది. అయితే, ఆ మ్యాచ్‌లో రొనాల్డోకు ఆడే అవకాశం రాలేదు. తనకు 30 నిమిషాలు ఆడే అవకాశం ఇస్తానని కోచ్ చెప్పి, ఆ తర్వాత మాట మార్చారని రొనాల్డో ఆరోపించాడు.



అలాంటి ఒప్పందం ఏదీ లేదని కోచ్ ఖండించాడు.దమరోవైపు, క్లబ్ ఫుట్‌బాల్‌లో రొనాల్డో మళ్లీ సత్తా చాటాడు. అల్ నస్ర్ తరఫున దిరియా జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గోల్ చేసి, తన కెరీర్ గోల్స్ సంఖ్యను 980కి చేర్చాడు. ఈ మ్యాచ్‌లో అల్ నస్ర్ 3-0తో విజయం సాధించింది. ఇప్పుడు పోర్చుగల్ సమాఖ్య విచారణలో ఎలాంటి నిర్ణయం వస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

# స్పోర్ట్స్

## 249 పరుగులూ సరిపోలేదా? భారత బౌలర్లకు గవాస్కర్ కీలక ప్రశ్నలు!



వెస్టిండీస్‌తో రెండో టీ20లో భారత్ భారీ స్కోరు చేసినా ఓటమి తప్పలేదు. 250 పరుగుల లక్ష్యాన్ని కరీబియన్ జట్టు మరో 9 బంతులు మిగిలుండగానే ఛేదించింది. దీంతో భారత బౌలర్ల ప్రదర్శనపై విమర్శలు మొదలయ్యాయి. దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కూడా బౌలర్ల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఇంత భారీ స్కోరును కాపాడుకోలేక పోవడానికి కారణమేంటని ప్రశ్నించాడు.భారత్ బ్యాట ర్లు తమ పని సమర్థంగా చేశారని గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. ఈ మ్యాచ్‌లో భారత జట్టు 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసింది. తొలుత సంజు శాంసన్ కీలక ఇన్నింగ్స్‌తో జట్టుకు భారీ స్కోరు అందించాడు. అయితే బౌలర్లు మాత్రం ఆ ప్రదర్శనకు తగిన న్యాయం చేయలేకపోయాడు."రెండు ఓవర్లు నెమ్మదిగా సాగిన తర్వాత భారత్ 235-240 పరుగులు చేస్తుందని అనుకున్నా. కానీ మరో 9 పరుగులు ఎక్కువే చేసింది. కాబట్టి బ్యాటర్లను తప్పుపట్టలేం. బౌలర్లు మాత్రం తమ స్థాయికి తగ్గట్లు బౌలింగ్ చేయలేదు. బౌలింగ్ కోచ్ ఏం ఆశించాడు? బౌలర్లు దానికి తగ్గట్లు బౌలింగ్ చేశారా? అన్నది ఆసక్తికరంగా ఉంటుంది" అని గవాస్కర్ వ్యాఖ్యానించారు. మరోవైపు మాజీ పేసర్ వరుణ్ ఆరోన్ కూడా భారత బౌలర్ల వ్యూహాన్ని తప్పుబట్టాడు. తొలి ఓవర్లోనే వెస్టిండీస్ రెండు వికెట్లు కోల్పోయిన తర్వాత కూడా పేసర్లతోనే ఒత్తిడి కొనసాగించాల్సిందని అన్నాడు. పవర్‌ప్లేలో నాలుగో ఓవర్‌ను అక్షర్ పటేల్‌తో వేయించడం అనవసరమని అభిప్రాయపడ్డాడు. ఆ ఓవర్లో అక్షర్ 16 పరుగులు ఇచ్చాడు. షాయ్ హోప్, రోవ్‌మన్ పావెల్ కొత్త బంతిని ఎదుర్కోవడంలో ఇబ్బంది పడుతున్నప్పుడు పేసర్లతోనే నాలుగు ఓవర్లు వేయిం చాల్సిందని పేర్కొన్నారు.మ్యాచ్ ఓటమిపై భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ స్పందిస్తూ.. మంచు ప్రభావం కారణంగా ఎంత స్కోరు చేస్తే సరిపోతుందో అంచనా వేయడం కష్టమని చెప్పాడు. 249 పరుగుల లక్ష్యాన్నే వెస్టిండీస్ సులువుగా ఛేదించిందని గుర్తు చేశాడు. ఆ జట్టు కెప్టెన్ షాయ్ హోప్ 45 బంతుల్లోనే శతకం బాదగా, షెర్ఫేన్ రూథర్‌ఫర్డ్ 37 బంతుల్లో 84 పరుగులతో చెలరేగాడు.

## విండీస్ చేతిలో రికార్డు ఓటమి.. అతడి బౌలింగే మ్యాచ్‌ను మార్చిందంటూ ప్రత్యర్థి బౌలర్‌పై గంభీర్ ప్రశంసలు



రాంచీ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో టీమిండియా అనూహ్య ఓటమిని చవిచూసింది. మొదట బ్యాటింగ్ చేసి 249 పరుగుల భారీ స్కోరు సాధించినప్పటికీ, దానిని కాపాడుకోవడంలో భారత బౌలర్లు విఫలమయ్యారు. మ్యాచ్ అనంతరం టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్ మీడియాతో మాట్లాడుతూ, జట్టు ఓటమిపై బాధ్యత తీసుకున్నాడు. ఈ సందర్భంగా ప్రత్యర్థి జట్టు బౌలర్ రోస్టన్ చేజ్‌పై ప్రశంసల వర్షం కురిపించడం అందరినీ ఆశ్చర్యపరిచింది."మ్యాచ్ సందర్భాన్ని బట్టి చూస్తే, రోస్టన్ చేజ్ వేసిన స్పెల్ ఒక గేమ్ ఛేంజింగ్, మ్యాచ్ విన్నింగ్ స్పెల్. ఈ వికెట్‌పై అతను తన లైన్‌ను మార్చిన విధానం అద్భుతం. ఒకే లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేస్తే బ్యాటర్లు కుదురుకుంటారు. కానీ, చేజ్ అలా చేయలేదు. బ్యాటర్ల కాళ్లపైకి, వైడ్‌గా, ఫుల్ లెంగ్త్‌లో బంతులు వేస్తూ తన వ్యూహాన్ని మార్చాడు. ఇలాంటి వికెట్లపై ఆ వైవిధ్యమే చాలా ముఖ్యం" అని గంభీర్ విశ్లేషించాడు. ఈ మ్యాచ్‌లో చేజ్ 3/24 గణాంకాలతో అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శివమ్ దూబేవంటి కీలక వికెట్లను పడగొట్టి భారత స్కోరు వేగానికి కళ్లెం వేశాడు. భారత ఇన్నింగ్స్‌లో సంజూ శాంసన్ (82), శ్రేయస్ అయ్యర్, తిలక్ వర్మ మెరుపులతో జట్టు 5 వికెట్లకు 249 పరుగులు చేసింది. అయితే, వెస్టిండీస్ బ్యాటర్లు షాయ్ హోప్ (102 నాటౌట్), షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ (84) ఆకాశమే హద్దుగా చెలరేగడంతో కేవలం 18.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించారు. ఈ క్రమంలో మయాంక్ యాదవ్ ఒక కీలక క్యాచ్ జారవిడవడంపై గంభీర్ స్పందిస్తూ.. "టాస్ మన చేతుల్లో ఉండదు. క్యాచ్‌లు డ్రాప్ అవుతుంటాయి. గతంలో జరిగాయి, భవిష్యత్తులోనూ జరుగుతాయి. ఎవరూ కావాలని క్యాచ్ వదిలేయరు.

# సెట్స్‌పైకి ‘శ్రీమతి’.. షూటింగ్‌కు ముందు ఎమోషనల్ అయిన నివేదా థామస్

నటి నివేదా థామస్ తన కొత్త సినిమా చిత్రీకరణను ప్రారంభించారు. ‘శ్రీమతి’ పేరుతో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్‌లో పాల్గొనబోయే ముందు, తన అనుభూతులను ఆమె సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. కొత్త సెట్‌లో అడుగుపెట్టే ముందు ఉత్సాహంతో పాటు కాస్త నెర్వస్‌గా ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా నివేదా తన పోస్ట్‌లో, “కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధంగా ఉన్నాను. ఇది తెలిసిన ప్రపంచమే అయినా, తనదైన శైలిలో చాలా కొత్తగా, బలంగా అనిపిస్తోంది. కొత్త సెట్‌లో మొదటి రోజు షూటింగ్‌కు వెళ్లే ముందు నాలో ఒకరకమైన నెర్వస్ ఎనర్జీ ఉంటుంది. అది ఆందోళన కాదు, సినిమా మొదలుపెడుతున్నాననే ఉత్సాహం. ఒకమ్మాయి సినిమా షూటింగ్‌కు బయల్దేరింది“ అని రాసుకొచ్చారు. ‘శ్రీమతి’ చిత్రాన్ని జీ5 తెలుగు ఒరిజినల్‌గా, ఒక ఫ్యామిలీ డ్రామాగా రూపొందిస్తున్నారు. విశ్వక్ ఖండేరావు దర్శకత్వం వహిస్తుండగా, ‘హనుమాన్’ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని నిర్మించిన ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు.

## సినిమా చూపిస్త మావ

# చనిపోయినా వదలట్లేదు.. అసలు నానా పటేకర్‌తో తనూశ్రీ దత్తా వివాదం ఏంటి?





బాలీవుడ్ సీనియర్ నటుడు నానా పటేకర్ మరణం తర్వాత నటి తనూశ్రీ దత్తా చేసిన వ్యాఖ్యలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. నానా పటేకర్‌ను ఉద్దేశించి ఆమె ‘ఈవిల్ డెడ్’ అంటూ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. దీనిపై తీవ్ర విమర్శలు వచ్చినా తనూశ్రీ వెనక్కి తగ్గలేదు. తన వ్యాఖ్యలను సమర్థించుకుంది. ఇంతకీ వీరిద్దరి మధ్య వివాదం ఎక్కడ మొదలైంది? 2008లో జరిగిన ఓ సినిమా షూటింగ్ సమయంలో అసలేం జరిగింది?2004లో ఫెమినా మిస్ ఇండియా యూనివర్స్ కిరీటాన్ని గెలుచుకున్న తనూశ్రీ దత్తా.. అదే ఏడాది మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించింది. ఆ తర్వాత 2005లో ‘ఆషిక్ బనాయా ఆప్నే’ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. చాక్లెట్, భాగమ్ భాగ్, ఢోల్, గుడ్ బాయ్ బ్యాడ్ బాయ్ వంటి సినిమాల్లో నటించింది. నానా పటేకర్, తనూశ్రీ దత్తా 2008లో వచ్చిన ‘హార్న్ ఓకే ప్లీజ్’ సినిమాలో కలిసి పనిచేశారు. ఆ సినిమా షూటింగ్ సమయంలోనే వీరిద్దరి మధ్య వివాదం మొదలైంది. ఆ సినిమాలో ఓ ప్రత్యేక పాట చిత్రీకరణ సందర్భంగా నానా పటేకర్ తనతో అనుచితంగా ప్రవర్తించారని తనూశ్రీ ఆరోపించింది. ఆ సమయంలో ఆయన ప్రవర్తన తనను ఇబ్బందికి గురిచేసిందని తెలిపింది. ఆ ఘటన గురించి 2018లో మరోసారి బహిరంగంగా మాట్లాడటంతో ఈ వివాదం దేశవ్యాప్తంగా చర్చకు వచ్చింది. 2018 సెప్టెంబరులో తనూశ్రీ చేసిన ఆరోపణలు అప్పట్లో ‘మీటూ’ ఉద్యమంలో కీలకంగా మారాయి. పాట చిత్రీకరణలో తనతో పాటు మరో నటుడు మాత్రమే ఉండాల్సి ఉండగా.. నానా పటేకర్ కూడా సన్నిహితంగా ఉండే నృత్య కదలికల్లో పాల్గొనాలని కోరుకున్నారని ఆమె ఆరోపించింది. దీనిపై తాను అభ్యంతరం తెలిపినట్లు చెప్పింది. అయితే తనూశ్రీ ఆరోపణలను నానా పటేకర్ ఖండించారు. అవి అసత్యమని పేర్కొన్నారు. ఈ వివాదం తర్వాత సినీ, టీవీ ఆర్టిస్టుల సంఘం (సింటా) స్పందించింది. మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) సహా పలువురు ఈ వివాదంలోకి వచ్చారు. తనూశ్రీ ఫిర్యాదు తర్వాత ముంబయి పోలీసులు నానా పటేకర్‌పై కేసు నమోదు చేశారు. అయితే ఆయన తనపై వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చారు. మరోవైపు ఫిర్యాదులోని అంశాలపై చట్టపరమైన గడువు ముగిసిందని, ఆధారాల కొరత కారణంగా కేసును ముందుకు తీసుకెళ్లేందుకు అవకాశం లేదని కోర్టు నిర్ణయించింది.

# హీరోయిన్ల దుస్తులు, శరీరంపై కామెంట్స్ తీవ్రంగా స్పందించిన మృణాల్

బాలీవుడ్ నటీనటులపై, ముఖ్యంగా హీరోయిన్ల వ్యక్తిగత జీవితాలు, దుస్తులు, శరీరాకృతిని లక్ష్యంగా చేసుకుని పెరుగుతున్న ఆన్‌లైన్ ట్రోలింగ్‌పై నటి మృణాల్ ఠాకూర్ తీవ్రంగా స్పందించారు. తోటి నటీమణులు కత్రినా కైఫ్, కృతి సనన్‌లకు ఆమె బాసటగా నిలిచారు. ప్రతి ఒక్కరికీ తమ జీవితాన్ని ఇష్టానుసారం జీవించే హక్కు ఉంటుందని, ఇతరుల వ్యక్తిగత ఎంపికలను విమర్శించే అధికారం ఎవరికీ లేదని ఆమె స్పష్టం చేశారు.ఇటీవల తన ‘పూజా మేరీ జాన్’ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మృణాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రసవానంతర శారీరక మార్పుల కారణంగా కత్రినా కైఫ్ బాడీ షేమింగ్‌కు గురికావడం, ఒక జువెలరీ యాడ్ లో ధరించిన దుస్తుల కారణంగా కృతి సనన్ విమర్శలు ఎదుర్కోవడం వంటి సంఘటనల నేపథ్యంలో ఆమె స్పందించారు. కత్రినా, కృతి ఇద్దరూ సినిమా రంగానికి ఎంతో సేవ చేశారని, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని గుర్తుచేశారు. “ప్రతి విషయ ంలోనూ తప్పులు వెతకడం మానుకోవాలి. సోషల్ మీడియాలో కొందరి ప్రవర్తన చూస్తు ంటే పిచ్చి పట్టినట్లుంది” అని ఆమె ఘాటుగా వ్యాఖ్యాని ంచారు. వారి కృషిని, విజయాన్ని మరిచి పోయి చిన్న విషయాలపై దృష్టి పెట్టడం సరికాదన్నారు. ఒకప్పుడు మహిళలను మాత్ర మే ఎక్కువగా విమర్శిం చేవారని, కానీ ఇప్పుడు పురుషులు కూడా ఇలాంటివి ఎదుర్కొం టున్నారని మృణాల్ పేర్కొన్నారు. కాగా, విమర్శల నేపథ్యంలో కృతి సనన్ నటిం చిన జువెలరీ ప్రకటనను సంబంధిత సంస్థ ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే.



## అందుకే ‘బాషా 2’కి నో చెప్పా ‘జైలర్ 2’కు ఓకే చెప్పా: రజనీకాంత్

సూపర్‌స్టార్ రజనీకాంత్ సాధారణంగా సీక్వెల్ సినిమాలకు దూరంగా ఉంటారు. గతంలో ‘బాషా 2’, ‘పేట 2’ చిత్రాల ఆఫర్లను కూడా తిరస్కరిం చారు. కానీ ‘జైలర్ 2’ విషయంలో మాత్రం వెంటనే అంగీకరించారు. ఎందుకలా? కేవలం సినిమా విజయాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకోలేదని రజనీకాంత్ చెప్పారు. కథలోనే రెండో భాగానికి బలమైన పునాది ఉండటంతో ఓకే చెప్పానని వెల్లడించారు. ‘జైలర్ 2’ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఆయన ఈ విషయాలను పంచుకున్నారు. సాధాం ణంగా మొదటి భాగంలోని కథకు కొన్ని కొత్త అంశాలు జోడించి రెండో భాగాన్ని తెరకెక్కిస్తారని తాను భావిస్తానని రజనీ తెలిపారు. అందుకే సీక్వెల్స్‌పై పెద్దగా ఆసక్తి చూపనని చెప్పారు. గతంలో ‘బాషా 2’కి అంగీకరిం ఽచలేదని, విజయ్ సేతుపతి పాత్రను కొనసాగిస్తూ ‘పేట 2’ తీయాలన్న దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు ప్రతిపాదనను కూడా తిరస్కరించానని గుర్తు చేసుకున్నారు.‘జైలర్’ క్లైమాక్సే కారణం! ‘జైలర్’ సినిమా ఓటీటీలో విడుదలైన తర్వాత మరోసారి చూశానని రజనీకాంత్ చెప్పారు. అప్పుడు సీక్వెల్ ఆలోచనపై తన అభిప్రాయం మారిందన్నారు. క్లైమాక్స్‌లో విగ్రహాల స్మగ్లర్ వర్మ చనిపోయే ముందు జైలర్ ముత్తువేల్ పాండియన్‌ను ఓ పెద్ద నెట్‌వర్క్ గురించి హెచ్చరిస్తాడు. ఆ నెట్‌వర్క్ గురించి సినిమా అంతటా దర్శకుడు నెల్సన్ చిన్నచిన్న సంకేతాలు ఇచ్చాడని రజనీ వివరించారు. అంతేకాదు.. రూ.వేల కోట్ల విలువైన మూడు కంటైనర్లు జైలర్ దగ్గర ఉండటం, నాగ్‌పూర్ జైలులో పనిచేసిన సమయంలోనే కరుడుగట్టిన రౌడీలు, దాదాల్లో ముత్తువేల్ పాండియన్‌పై భయం, గౌరవం ఉండటం వంటి అంశాలు రెండో భాగానికి సహజమైన పునాదిగా అనిపించాయని చెప్పారు. ఈ అంశాలన్నీ గుర్తించిన తర్వాత తానే దర్శకుడు నెల్సన్‌కు ఫోన్ చేసి ‘జైలర్ 2’కి అంగీకరించినట్లు రజనీకాంత్ వెల్లడించారు. కేవలం కమర్షియల్ విజయాన్ని ఆశించి కాకుండా, కథకు కొనసాగింపు ఉండటమే తన నిర్ణయానికి కారణమని స్పష్టం చేశారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com